ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రెడిటేషన్ కు కలదు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

మంగళవారం 10 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 280
Tuesday 10 February 2026 | Vol.No 27 Issue No .280
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు
- మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి9 : మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళు_న్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు

మిగతా 2లో..

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

- 116 మున్సిపాలిటీలు ,7 మున్సిపల్ కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం
- 11న పోలింగ్‌కు ఎన్నికల సంఘం సర్వం ఏర్పాట్లు




హైదరాబాద్,ఫిబ్రవరి9 : తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార , ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లు మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది

మిగతా 2లో..

## పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

- మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా మద్దతు మాకే
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధీమా



ఖమ్మం,ఫిబ్రవరి9 :రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేనోళ్లు.. ఇప్పుడెట్ల అభివృద్ధి చేస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, అధికారంలో ఉన్నప్పుడు దొర పోకడ తప్ప పేదోల కష్టాలు

మిగతా 2లో..

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

- రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం
- ఎన్నికల ప్రచార సభలో డిప్యూటీ సిఎం భట్టి



ఖమ్మం,ఫిబ్రవరి9 : మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు

మిగతా 2లో..

## రేవంత్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం

- అందుకే ఓటుకు నోటు ఫైళ్లు దగ్ధం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపణ



మెదక్,ఫిబ్రవరి9 : ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం మెదక్‌లో హరీశ్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు

మిగతా 2లో..

## రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే

- పాలన చేతకాక...హామీలను అటకెక్కించారు
- హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటాం
- భూపాలపల్లి ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



జయశంకర్ భూపాలపల్లి,ఫిబ్రవరి9 : రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.రెండేళ్ల తర్వాత ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను తిట్టినోళ్లు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని హెచ్చరించారు. మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు భూపాలపల్లిలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. హామీలు అమలు చేయాలని బరాబర్ అడుగుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ వెంటపడుతూనే ఉంటామని తెలిపారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల్లో గెలిస్తే కల్యాణలక్ష్మీ డబ్బులతో పాటు తులం

మిగతా 2లో..

## మున్సిపల్ ప్రచారంలో చెమటోడ్చిన నేతలు

- సిఎం సహా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేల ప్రచారం
- బిజెపి నుంచి రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్రమంత్రులు
- బిఆర్ఎస్‌లో అంతా తామే అయిన కెటిఆర్, హరీష్ రావు




హైదరాబాద్, ఫిబ్రవరి,ఫిబ్రవరి9 : మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వంలో అన్ని పార్టీల నేతలు చెమటోర్చారు. చివరి రోజుల ఆయా ప్రాంతాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, విపక్ష నేతలు సుడిగాలి పర్యటనలు చేపట్టి ప్రచారంలో పైచేయి సాధించాలని చూశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ప్రజాప్రతినిధులు సైతం ప్రచారంలో

మిగతా 2లో..

## క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు

- ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలి
- అప్పడే ఆశించిన ఫలితాలను సాధిస్తాం
- అధికారులకు డిప్యూటి సిఎం పవన్ కీలక సూచనలు



అమరావతి,ఫిబ్రవరి,ఫిబ్రవరి9 : క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని చెప్పారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన వివిధ శాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పవన్ పాల్గొని మాట్లాడారు. తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని పవన్ అన్నారు. అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా..

మిగతా 2లో..

## స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు సాధించాలి

- అట్టడుగు వర్గాలకు ప్రభుత్వ పథకాలు
- క్వాంటమ్ కంప్యూటర్లు ఎగుమతి చేసే స్థాయికి ఏపి
- జిల్లాస్థాయిలో కలెక్టర్లు, మంత్రులు సమన్వయంతో సాగాలి
- అధికారులు, కార్యదర్శులు, మంత్రులతో సిఎం చంద్రబాబు




అమరావతి,ఫిబ్రవరి,ఫిబ్రవరి9 : ప్రభుత్వ పథకాలను అట్టడుగు వర్గాలకు కూడా చేరవేయాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలో మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా పాల్గొన్నారు. జీఎస్‌డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం సమీక్షించారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా సాంకేతికతతో పాటు అవేర్, డేటా లేక్, పాలనలో ఏఐ టూల్స్ వినియోగం, కేంద్ర ప్రాయోజిత పథకాల యాక్షన్ ప్లాన్, యువతకు నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం అమలుపై చర్చించారు. విశాఖలో గూగుల్ తో పాటు ఇతర సంస్థలు కూడా డేటా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాయి.. మొత్తం 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లు రాబోతున్నాయి.. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా తయారీకి కూడా కార్యాచరణ మొదలైందిఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వివిధ అంశాలపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ల సదస్సులు నిర్వహించేవారు కాదు.. ఇప్పుడు మూడునెలలకోసారి నిర్వహిస్తున్నాం. ప్రతినెలా రెండుసార్లు మంత్రివర్గ భేటీ జరుగుతోంది. నెలవారీగా అధికారులు సమీక్ష చేసుకోవాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇన్‌ఛార్జ్ మంత్రులు సమర్థంగా పనిచేయాలి. ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు వెళ్తోంది. అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్‌కు శంకుస్థాపన చేశాం. రెండేళ్లలో ఇక్కడి నుంచి క్వాంటం కంప్యూటర్లు తయారవుతాయి. మనమే ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లు అందిస్తాం. ఏఐ, క్వాంటం కంప్యూటర్లు,

మిగతా 2లో..

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక



# క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు

కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని తేల్చిచెప్పారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ.11,328 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ.25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10వేల కోట్ల పనులు ప్రారంభ మయ్యాయని పవన్ తెలిపారు. ఉన్న తక్కువ వనరులను ఉపయోగించుకొని ఎక్కువ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాని సహాయ సహకారాలు, ముఖ్యమంత్రి అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందని వెల్లడించారు. ప్రతి రూపాయి క్షేత్రస్థాయిలో కనిపించాలని... ప్రాజెక్టులు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఉదాసీనత ఉంటుందన్నారు డిప్యూటీ సీఎం. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్‌లు రీచ్ కావలంటే చాలా వరకూ ఎక్స్యూజెస్ కనిపిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి, తాను అకౌంటబిలిటీ ఫిక్స్ చేసుకుంటున్నామని.. అందుకే క్షేత్ర స్థాయిలో ఫలితాలు రావాలని కోరుతున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధన కోసం పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖల పురోగతిపై సమీక్షించారు. 2026-27లో కేంద్ర ప్రాయోజిత పథకాల కార్యాచరణపై దిశానిర్దేశర చేసారు.

# పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పడెలా చేస్తారు

తెలుసుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. పంచాయితీల్లో మద్దుత తెలిపనట్లే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రాజమద్దతు తమకు ఉందన్నారు. చివరి రోజు ఆయన సుగిగాలి పర్యటనలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరేనని చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్నబియ్యం పండించే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు కూడా చెల్లిస్తున్నామన్నారు. 'ప్రస్తుతం ఉన్నది దొరల పాలన కాదు.. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమ ప్రభుత్వం' అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా ఇవ్వకుండా కమిషన్ల కోసం రూ. లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టారని విమర్శించారు. మొదట విడతగా రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఏప్రిల్‌లో రెండో విడతతో పాటు మరో మూడు విడతల్లో ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. గత సర్కార్ మూతపడ్డ కోళ్లఫామ్స్, రైస్‌మిల్లుల్లో హాస్టళ్లు ఏర్పాటు చేస్తే.. తమ ప్రభుత్వం మాత్రం రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తోందన్నారు.

# మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం

మాట్లాడుతూ.. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. అందుకే ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఈ కేసులో జైలుకు వెళ్లకుండా ఉండేందుకే సాక్ష్యాలను మాయం చేశారంటూ తెలంగాణ సీఎంపై ఆయన మండిపడ్డారు. ఈ ఫోరెన్సిక్ ల్యాబొరేటరిలో జరిగిన ఈ ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగింది కాదన్నారు. ఇది సీఎం రేవంత్ డైరెక్షన్‌లో జరిగిందంటూ ఆయన బల్లగుద్ది చెప్పారు. ఈ ప్రమాదం వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ అంటూ రేవంత్‌ని వ్యాఖ్యానించారు. జైలుకు పోయే సమయం ఆసన్నమైందని.. అందుకే సాక్ష్యాలు మాయం చేసేందుకు హైద్రాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారంటూ రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. పోలీసుల సహకారంతోనే సీఎం ఈ కుట్రపన్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ డైరెక్షన్‌లోనే పోలీసులు చేసిన దహనఖాండ ఇది అని అభివర్ణించారు. రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది గుండు సున్నా అని రేవంత్ పాలనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే

బంగారం ఇస్తానని అబద్ధాలు చెప్పిందని అన్నారు. కానీ ఇప్పుడు మొఖం బాగోలేక అద్దం పగులగొట్టినట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉన్నప్పుడు డిసెంబర్‌లోనే రైతుబంధు పడేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఫిబ్రవరి వచ్చినా రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ తెలిపారు. నువ్వు పెట్టినవా తీసేయడానికి.. రెండేళ్లలో ఈ పొట్టోడు ఏం పీకిండని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే నీ వీపు చింతపండు చేస్తారని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాను తెచ్చింది అభివృద్ధి చేసింది కేసీఆర్ అని తెలిపారు. సింగరేణి కాంట్రాక్టులను రేవంత్ రెడ్డి తన బామ్మర్దికి కట్టబెట్టిండని పేర్కొన్నారు. బొగ్గు కుంభకోణం బయటపెట్టామని ఫేక్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో ఆధారాలు ఉండకూడదని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో నిప్పు పెట్టి తగులబెట్టారని మండిపడ్డారు. తెలంగాణను ఆగం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలని గల్లా పట్టుకుని అడగండని ఓటర్లకు పిలుపునిచ్చారు. తులం బంగారం ఎప్పుడిస్తావని అడగాలన్నారు. రేవంత్ రెడ్డికి ఓటుతోనే కర్రుకాల్చి వాత పెట్టాలన్నారు. బూతుల ముఖ్యమంత్రికి పోలింగ్ బూత్‌లోనే బుద్ధి చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అన్ని వార్డుల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఇదిలావుంటే అసలు కాంగ్రెస్ వాళ్లు మసకబడితే నకిలీ తెలుగుదేశపోడు ముఖ్యమంత్రి అయ్యిండని రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లిలో కేటీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అసలైన కార్యకర్తలు, నాయకులకు విలువ లేదన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ వాళ్ల మీద పెత్తనం చేసుకో అంతే కానీ కేసీఆర్‌ను ఒక్క మాటంటే బిడ్డా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు.

# కాకాణిపై మరో కేసు నమోదు

నెల్లూరు,ఫిబ్రవరి9 : కూటమి ప్రభుత్వం వైఎస్సార్సీపీ నేతలపై కక్ష సాధింపు చర్యలు కొనసాగిస్తుంది. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై మరో కేసు నమెదు చేసింది. ఇటీవల కోవూరు, గుమ్మళ్లదిబ్బలో ఒక మైనర్ బాలిక మృతి చెందింది. ఈ ఘటనపై వైఎస్సార్సీపీ శ్రేణులతో పాటు మాజీ మంత్రి వెంటనే స్పందించారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచి ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించారు. దీంతో మంత్రిపై పోలీసులు అక్రమ కేసు నమోదు చేశారు. ఇటీవల వైఎస్సార్సీపీ నేతలపై పోలీసులు అక్రమ కేసుల నమోదు చేసి తీవ్ర వేదింపులకు గురిచేస్తున్నారు.

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళ్తున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు.పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు.

ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షాణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇకపోతే తెలంగాణ కోరిన మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ వంటి పథకాలపై ఎలాంటి కదలిక లేదన్నారు. అయితే తెలంగాణ అభివృద్ధికి తాము రెండేళ్లలో అనేక పనులు చేపట్టామని అన్నారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది. వీరితో పాటు మరో 640 మంది ఇతర ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,195 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేశారు. పోలింగ్ పక్రియను పర్యవేక్షించేందుకు 1,379 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు (ఖీక్ష), 1,547 మంది సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. క్షేత్రస్థాయిలో 9,560 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఖక్ష), 31,428 మంది ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరచడానికి 137 స్టాం÷-రగ్ రూమ్‌లు, ఫలితాల లెక్కింపు కోసం 136 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం భారీ భద్రతను ఏర్పాటు చేసింది. సుమారు 25,000 మంది పోలీసు సిబ్బందితో రాష్ట్రవ్యాప్తంగా నిఘా పెంచారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించారు. ఎన్నికల పక్రియలో పూర్తి పారదర్శకతను పాటించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ సదుపాయాన్ని కల్పించారు.

దీని ద్వారా ఎన్నికల సంఘం అధికారులు నేరుగా పోలింగ్ సరళిని పర్యవేక్షించవచ్చు. మొత్తం 12,993 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో చూడాలి. ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన తర్వాత, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఆ తర్వాత ఫిబ్రవరి 14న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్లతో పాటు మున్సిపల్ చైర్మన్ , డిప్యూటీ చైర్మన్ల ఎన్నిక పక్రియ జరుగుతుంది. చివరగా ఫిబ్రవరి 16న కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, ప్రత్యేక సమావేశంతో ఈ ఎన్నికల పక్రియ పూర్తి కానుంది.

# మున్సిపల్ ప్రచారంలో చెమటోడ్చిన నేతలు

బిజీగా గడిపారు. సోమవారం సాయంత్రం ప్రచారం ముగియనుండడంతో ప్రరచారాన్ని ఉరుకులు పెట్టించారు. ఆయాచోట్ల కాంగ్రెస్ , బిజెపి, బిఆర్ఎస్ నేతలు తమ నియోజకవర్గాల పరిధిలోని మున్సపల్ కేంద్రాల్లో ప్రతిష్ఠాత్మక ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అభ్యర్థులు పట్టణ ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు తమదైన శైలిలో ప్రచారం చేపట్టారు. మరోవైపు అమలుకాని కాంగ్రెస్ హామీలను ఎండగడుతూ బిఆర్ఎస్ నేతలు ముందుకు సాగారు. అన్ని పార్టీల వాళ్లు ర్యాలీలతో హోరెత్తించారు..గడపగడపకూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ముఖ్యంగా మహిళలకు బొట్టుపెట్టి తమ పార్టీ విధానాలను వివరిస్తూ ఓట్లు అడగడం విశేషం. బిఆర్ఎస్ అగ్రనేతలైన కేటీఆర్, హరీశ్‌రావు ప్రచారపర్వాన్ని తమ భుజాన వేసుకున్నారు. కారుకు ఓటేసి మోసపూరిత కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిస్తూ ముందుకుసాగారు. సిఎం రేవంత్ సహా మంత్రులు పలు చోట్ల ప్రచారంలో కనిపించారు. బిజెపిలో ఇద్దరు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిష్ రెడ్డి, అధ్యక్షుడు రాంచంద్రరావు సహా ఎంపిలు, ఎమ్మెల్యేలు ప్రచారం చేపట్టారు. గతంలో ఎప్పుడూ లేనంతగా బిజెపి కూడా ప్రచారంలో దూకుడు ప్రదర్శించింది. బల్దియాల్లో జరిగిన ప్రచార సభల్లో పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి ఓటర్లతో మమేకమయ్యారు. మహిళలు, యువతతో ముచ్చటించి సమస్యలను తెలుసుకున్నారు. ప్రచార ర్యాలీల్లో పాల్గొని క్యాడర్‌లో జోష్ నింపారు. అన్ని పార్టీలు మున్సిపాలిటీల వారీగా ఇచ్‌ార్జిలను నియమించి పక్కా ప్రణాళికతో క్యాంపెయిన్‌ను హోరెత్తించారు. ఃాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సభలకు జనం నుంచి మంచి స్పందన కనిపించింది. ఇప్పటికే అన్ని ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ సహా బీజేపీ, కాంగ్రెస్ అగ్రనేతలు తమ అభ్యర్థుల తరపున జోరుగా ప్రచారం చేపట్టారు. సోమవారం పలు జిల్లాల్లోని బల్దియాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పలు జిల్లాల్లోని మున్సిపాలిటీలను చుట్టేశారు. అలాగే మెజార్టీ మంత్రులు తమ నియోజకవర్గాల పరిధిలోని బల్దియాల్లోనే మకాంవేసి ఓట్లు అభ్యర్థించారు. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సైతం పలు మున్సిపాలిటీల్లో ప్రచారం సాగించారు. మున్సిపల్ ప్రచారపర్వంలో బీజేపీ కూడా ముందంజలో ఉంది.ఆ పార్టీ అభ్యర్థుల తరపున కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. ఆ పార్టీ ఎంపీలు అర్వింద్, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ తమ నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీలను చుట్టేశారు. సంకల్ప యాత్రల పేరిట ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పార్టీ మహామహులు ప్రచారం సాగించారు.

# స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు సాధించాలి

డేటా సెంటర్లతో పెనుమార్పులు వస్తాయని సీఎం అన్నారు. వివిధ శాఖల వారీగా పురోగతిని అధికారులు సీఎంకు వివరించారు. సమావేశంలో స్త్రీ శక్తి పథకం విజయవంతమైన అమలుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ పనితీరుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ఈ ప్రశంసలపై సంతోషం వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి.. తమకు బాధ్యత మరింత పెరిగిందన్నారు.స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు ప్రయాణ సేవలను ఏపీఎస్ఆర్టీసీ విజయవంతంగా అందించిందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకాన్ని కేవలం బరువుగా కాకుండా బాధ్యతగా స్వీకరించి సేవలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలను మహిళలకు అందిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ ఇంటి దగ్గర ఉన్న హెలిప్యాడ్ భూమిపై ఆరా తీశారు. జగన్ ఇంటి పక్కన ఉన్న హెలిప్యాడ్ కోసం భూమిని బలవంతంగా లాక్కున్నారు.. ప్రైవేట్ వ్యక్తికి దగ్గర కొనుక్కున్న భూమిని హెలిప్యాడ్ కోసం ఇవ్వనంటే.. బెదిరించారు.. అయినా ఇవ్వకపోతే.. 22-ఎలో పెట్టారు.. ప్రైవేట్ ల్యాండ్ ను దుర్మార్గంగా లాక్కున్నారు.. చట్టాలు చేయాల్సిన ముఖ్యమంత్రి, చట్టాలను అమలు చేయాల్సిన వ్యక్తి ప్రైవేట్ వ్యక్తి భూమిని ఇల్లీగల్ గా 22-ఎలో పెట్టాడు.. ఇది పరాకాష్ట కాదా? అని ప్రశ్నించారు. ఐదేళ్లు అవుతున్న అతనికి విముక్తి కలగలేదని తెలిపారు. మొన్న కలిసి అన్ని వివరాలు ఇచ్చారు.. భూములపై అప్పటి పాలకులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారు అనే దానిపై అందరూ ఆలోచించాలని చంద్రబాబు పేర్కొన్నారు.ఇక, రెవెన్యూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా ఇస్తున్నాం.. భూ వివాదాలు లేకుండా.. పకడ్బందీగా సర్వే ప్రక్రియ చేపడుతున్నాం.. క్యూఆర్ కోడ్ సహా ఇతర భద్రతా ఫీచర్లతో పాస్ పుస్తకాలను అందజేస్తున్నాం.. సాగునీటి కోసం ఇప్పటి వరకూ రూ. 24 వేల కోట్లు ఖర్చు చేశాం.. అని చంద్రబాబు వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో కీలక సమీక్షా సమావేశం సోమవారం ప్రారంభమైంది. సీఎస్ కె.విజయానంద్ స్వాగతోపన్యాసం చేశారు.

## ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి

- ప్రతి ఒక్కరూ ఓటేసేలా చూసుకోవాలి
- పార్టీ నేతలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం



హైదరాబాద్,ఫిబ్రవరి9 : మున్సిపల్ ఎన్నికల్లో నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులపై సీఎం రేవంత్ ఆరా తీశారు. బలహీనంగా ఉన్న మున్సిపాలిటీల్లో పోలింగ్ వ్యూహంపై చర్చించారు. స్థానిక నేతల నేతృత్వంలో పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చూడాలని మంత్రులకు సూచించారు. ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఇవాళ, రేపు ఓటర్లకు నేతలు అందుబాటులో ఉండాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. ప్రతి ఓటరు బూత్ దగ్గరకు చేరుకునేలా చూడాలన్నారు. ఏమరుపాటు పనికిరాదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటేసేల చూడాలన్నారు.

## పార్కింగ్ స్థలాన్ని కాపాడిన హైడ్రా

- కబ్జాకు గురైన 1600 గజాలు స్వాధీనం

హైదరాబాద్,ఫిబ్రవరి9: హైదరాబాద్ శివార్లలోని నార్సింగి ప్రాంతంలో ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై హైడ్రా అధికారులు మరోసారి ఉక్కుపాదం మోపారు. ఒక ప్రజాప్రతినిధి అండతో కబ్జాకు గురైన అత్యంత విలువైన పార్క్ స్థలాన్ని అధికారులు విజయవంతంగా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ప్రజల సౌకర్యార్థం కేటాయించిన స్థలాలను అక్రమంగా ఆక్రమిస్తే ఊరుకునేది లేదని ఈ చర్య ద్వారా అధికారులు స్పష్టమైన హెచ్చరికలు పంపారు. నార్సింగిలోని అరుణోదయ హౌసింగ్ సొసైటీలో సుమారు 1,600 గజాల విస్తీర్ణం కలిగిన పార్క్ స్థలాన్ని ఒక ప్రజాప్రతినిధి అక్రమంగా తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ స్థలం విలువ బహిరంగ మార్కెట్‌లో కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ఆక్రమణదారులు ఆ స్థలం చుట్టూ భారీ ప్రహరీ గోడను నిర్మించి, దానిని తమ వ్యక్తిగత ఆస్తిగా మార్చుకునే ప్రయత్నం చేశారు.ఈ కబ్జాపై స్థానిక నివాసితులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా అధికారులు తక్షణమే స్పందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు, అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను జెసిబిలతో కూల్చివేసి ఆక్రమణలను తొలగించారు. అనంతరం ఆ 1,600 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, దానిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు కూడా అధికారులు సిద్ధమవుతున్నారు. కోట్ల రూపాయల విలువైన పార్క్ స్థలం కబ్జాకు గురవుతున్నా, స్థానిక మున్సిపల్ అధికారులు నోరు మెదపకపోవడంపై అరుణోదయ హౌసింగ్ సొసైటీ సభ్యులు , స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారుల అండదండలు లేనిదే ఇంత పెద్ద మొత్తంలో స్థలం కబ్జాకు గురికాదని వారు ఆరోపించారు. ఏది ఏమైనప్పటికీ, హైడ్రా జోక్యంతో తమ పార్క్ స్థలం తిరిగి తమకు దక్కడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సంపాదకీయం

## తిరుమలలో సొంత డెయిరీపై ఆలోచించాలి !

తిరుమల పవిత్రతను కాపాడేందుకు తీసుకునే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుంది. ఎందుకంటే దాదపు ఏడాదిన్నరగా తిరుమల లడ్డూ కల్తీ చుట్టూనే రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ విషయంలో సిట్ దర్యాప్తు సాగుతోంది. ప్రత్యేక విచారణలు చేపట్టారు. మరో ఏకసభ్య కమిటీ వేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇక తిరుమల పవిత్రత దెబ్బతినకుండా, రాజకీయాలకు తావు లేకుండా కఠిన చర్యలకు అసవరమైన నిర్ణయాలు తీసుకోవడంలో దృష్టి పెడితే మంచిది. తిరుమలలో తీసుకునే నిర్ణయాలను ఇప్పుడు ఎవ్వరూ ప్రశ్నించరు. భక్తులకు వసతి పెంచడం, సౌకర్యాలు పెంచడం, శీఘ్రగతిన దర్శనాలు కల్పించడంలో ప్రధాన నిర్ణయాలు జరగాలి. తిరుమలలో సామాన్యులకు సత్వర దర్శనం అన్నది కలగా మారింది. విఐపిల తాకిడి పెరుగుతోంది. స్వామిని దర్శించుకున్న వారే ఇంకా దర్శించుకుంటున్నారు. అలాగే తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం జరగాల్సి ఉంది. లడ్డూలను తాటాకు బుట్టల్లో సరఫరా చేస్తామని గతంలో ప్రకటించినా అమల్లోకి రాలేదు. మంచినీటి సమస్యలు రాకుండా చూడాలి. తిరుమలలో సొంత డెయిరీ ఏర్పాటుపై ఆలోచన చేయడం లేదు. ఇకపోతే తెలంగాణ నేతల సిఫార్సులపై విక్ష ఇంకా కొనసాగుతోంది. ఈ విక్ష తొలగిపోవాలి. తెలంగాణ నేతలను చిన్నచూపు చూడడం ద్వారా ప్రభుత్వం ఈ ప్రాంతా ప్రజలను అవమానపరుస్తోంది. తిరుమల కొండల్లో పచ్చదనం పెంచాల్సి ఉంది. అడువుల్లో సామాజిక వనాలు పెరగాలి. ఇవన్నీ వదిలేసి ఇంకా కల్తీ నెయ్యి వ్యవహారంతో టిడిపి కూటమి ఒకవైపు, వైకాపా నేతలు మరో వైపు అన్నట్లుగా విమర్శలు, ప్రతివిమర్శలు చేయడం సరికాదు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో సాగుతున్న రాజకీయ ఘటనలు దిగజారుతున్న రాజకీయ విలువలకు పరాకాష్టగా మారాయి. తిరుపతి లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు జోక్యంతో సిబిఐ ఏర్పాటు చేసిన సిట్ నివేదిక బహిరంగ పరచకుండానే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తమ స్వంత వ్యాఖ్యానాలతో రాజకీయంగా లబ్ది పొందే చర్యలకు దిగారు. లడ్డూ ప్రసాదంలో కొవ్వు అంటూ అధికార కూటమి చేసిన ప్రచారానికి ప్రాయశ్చితంగా యజ్ఞాలు, యాగాలు, పూజలకు వైసిపి నాయకులు తెరతీసారు. దీనికి పోటీగా లడ్డు కల్తీ చేసిన వైసిపి నేతలంటూ అనేక జిల్లాల్లో పేరు, ఊరు లేని బ్యానర్లు వెలిశాయి. పరస్పర విమర్శలతో మొదలై, హద్దులు దాటిన వ్యక్తిగత విమర్శలకు చేరి, దాడులకు, గృహ దహనాల వరకు ఆ వివాదం విస్తరించింది. తిరుపతి లడ్డు కోట్ల మంది ప్రజల విశ్వాసంతో ముడిపడిన సున్నితమైన అంశం. తమ విశ్వాసానికి తగ్గట్టుగా ప్రసాదం పవిత్రంగా వుండాలని కోరుకుంటారు. అలాంటి లడ్డూలో ఆవు కొవ్వు, ఇతర జంతువుల కొవ్వుల లాంటివి కలిశాయని ముఖ్యమంత్రి చెప్పడంతో తక్షణం నిజానిజాలు తేల్చి దోషులకు శిక్ష వేసివుంటే ఇంత రచ్చ జరిగి ఉండేది కాదు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందూ మతానికి అపచారం జరిగిందంటూ కనకదుర్గమ్మ గుడి మెట్లు కడిగారు. ఇలా కాకుండా నిజాలు నిగ్గుతేల్చి దోషులను కోర్టు ముందు నిలబెట్టి ఉంటే బాగుండేది. అన్నింటికి మించి తిరుమల శ్రీవారు కోట్లకు పడగలెత్తారు. ఆయనకు వందలాది గోవులు కూడా ఉన్నాయి. నిజానికి చిత్తశుద్ది ఉంటే గోశాలలను విస్తరించి, సొంత డెయిరీ ఏర్పాటు చేసివుంటే పేచీ వచ్చేది కాదు. గోశాలలను పెంచి, డెయిరీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్యా కొంత తీరుతుంది. నెయ్యి కల్తీ సమస్య ఉత్పన్నం కాదు. కల్తీ తీవ్రమైన ఆరోపణ కాబట్టి సంబంధిత అధికార సంస్థల ద్వారా నేరాన్ని నిరూపించి నిందితులకు శిక్షపడేలా చేయడం ప్రభుత్వ బాధ్యత. అందుకోసం నియమించిన సిట్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలి. నివేదికలో ఏముందో ప్రకటించకుండానే మరో కమిటీ వేయడంలో అర్థం లేదు. నిజానికి కల్తీ నెయ్యి వ్యవహారం తిరుమల ప్రతిష్టను దెబ్బ తీసేందుకు జరిగిన కుట్ర అనడంలో సందేహం లేదు. హిందూ మతంపై దాడి అని అనడంలోనూ సందేహం లేదు. గతంలో జరిగిన రామతీర్థం, అంతర్వేది, దుర్గ గుడి విగ్రహాల విధ్వంసం, రథాలు కాలిపోవడం లాంటి విషయాలను ప్రస్తావించి ఇదంతా హిందూ మతాన్ని దెబ్బతీసి నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్ర అని పవన్ కళ్యాణ్ ఇప్పటికే ఆరోపించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల చర్యలు అంతిమంగా తమ రాజకీయ పబ్బం గడుపుకునేలా తయారయ్యాయి. ఈ సమస్యలనే ఇక ఇంతటితో ముగించాలి. తిరుమల శ్రీవారికి అవసరమైన ఆవునెయ్యిని పొందేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. తిరుమలలో డెయిరీ ఏర్పాటు చేస్తే మరీమంచిది. శాశ్వతంగా సమస్యకు పరిష్కారం దక్కగలదు. వేలకోట్లు వృధా చేసే బదులు శ్రీవారికి అవసరమైన నెయ్యి, పాలు, వెన్న, మీగడలను పొందేందుకు ఇదే సరైన సమయం. డబ్బులకు కొదవ లేదు. గోవులకు కొదవ లేదు. చంద్రబాబు హెరిటేజ్ నడిపిన అనుభవంతో తిరులమ శ్రీవారి కోసం ఓ మంచి డెయిరీ ఏర్పాటు చేస్తే మంచిది. సుగంధ ద్రవ్యాలను కూడా కొండపై పండించే అవకాశలను పరిశీలించాలి. పూదోటలను విస్తరించాలి. ఆ దిశగా కూటమి నేతలు ఆలోచనలు చేయాలి. సమర్థులైన అధికారులు, బోర్డు ఛైర్మన్, సభ్యులు, ఉన్నప్పుడే ఇది సాధ్యం అవుతుంది. రాజకీయ తాబేదార్లకు బోర్డును అప్పగించినంతకాలం ఇది ఇది సాధ్యం కాదు. ఇకపోతే తిరుమల కల్తీ వ్యవహారాన్ని కోర్టుల తుది తీర్పుకు వదిలేయాలి. అప్పటి వరకు రాజకీయ విమర్శలకు దిగకపోవడం మంచిది.

# చేసిన తప్పులు వెలికి తీస్తారని పాత వారికే టికెట్లు ఇచ్చిన కాంగ్రెస్

### గ్రామ పంచాయతీ స్థాయి నుండి మునిసిపాలిటీకి తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ దే.

### ములుగులో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించండి.

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు



ములుగు ఫిబ్రవరి 09విజన్ ఆంధ్ర ప్రతినిధి.సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కాకుల మర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూములుగు మున్సిపాలిటీలో గతంలో జరిగిన అవినీతి ని కొత్తవారైతే వెలికి తీస్తారని పాత వారికే టికెట్ ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఈ ప్రాంత శీ లో ఎన్కౌంటర్లు, వరద ప్రభావంతో మునగడాలు జరిగితే మాత్రమే ములుగు పేరు వినాల్సి వచ్చేది కానీ నేడు కేసీఆర్ ములుగును మున్సిపాలిటీగా చేసి అభివృద్ధిలో ముందు ఉంచారన్నారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మురుగు కాలువల పరిస్థితి దారుణమని, పేదవారికి ఇండ్లు మంజూరు చేయలేదని, జిల్లాలో 50వేల ఇండ్లకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసిఆర్ ది అన్నారు.పేద మధ్యతరగతి ప్రజల పరిస్థితి దుర్భరమని కనీసం చిరు వ్యాపారులకు సైతం ఇల్లు కట్టించలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి అభివృద్ధి చేసిందో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రైతు భీమా వంటి పథకాలు అమలు చేసి రైతులను ఆదుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ శీ పెండింగ్లో పెట్టిన పథకాలైన మహిళలకు పెన్షన్ల వంటి బాకీ కార్డు ప్రజల్లోకి తీసుకెళ్లా మన్నారు. ములుగులో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మెడికల్ కాలేజీ తెచ్చామని , ఏటూరు నాగారం గ్రామపంచాయతీ ఎలక్షన్లో దొరలు పోటీలో ఉన్నారని ప్రచారం చేసిన మంత్రి సీతక్క ములుగులో కూడా అదే రీతిలో మున్సిపల్ కౌన్సిలర్ల ను ప్రస్తుత ప్రభుత్వం నియమించారని, దొరలు దొరసానులని మంత్రి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. ములుగు అభివృద్ధికి కృషి చేసింది బిఆర్ఎస్ అన్నారు. ములుగు మున్సిపాలిటీ పోరు కాంగ్రెస్ నాయకులకు వర్సెస్ ములుగు ప్రజలకు అన్నట్లుగా ఉందన్నారు. ములుగు జిల్లాను రద్దు చేసే ఉద్దేశంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఉందని జిల్లా అలాగే కొనసాగాలంటే మున్సిపాలిటీ లో కారు గుర్తుకు ఓటు వేసి గులాబీ జెండా ఎగరేయాలి అన్నారు. ములుగు ప్రజలు అధిక సంఖ్యలో బిఆర్ఎస్ కు మున్సిపల్ కౌన్సిలర్ల సీట్లు ఇచ్చి ఆదరించాలని ములుగు ప్రజలను వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, మాజీ జెడ్పిటిసి లు సకినాల భవాని, గై రుద్రమదేవి, సీనియర్ నాయకులు గోవింద నాయక్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, కోకిల మహేష్ , నాయకులు శీలం మధు , బై కానీ ఓదెలు (బుల్లెట్) తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా సాగిన హెచ్ ఆర్ పి ఎస్ ప్రతిభా,సేవారత్న అవార్డుల ప్రధానం



హైదరాబాద్ ఫిబ్రవరి 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : ప్రముఖ మానవ హక్కులుప్రజా రక్షణ సేవా సంస్థ హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ ( హెచ్ ఆర్ పి ఎస్ ) ప్రెసిడెంట్ కొంపల్లి సత్యనారాయణ గుప్తా బృందం నేతృత్వంలో వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభను కనబరుస్తూ మహోన్నతమైన సేవలు అందిస్తున్న సేవా మూర్థులకు అవార్డుల ప్రదానం కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.రవీంద్రభారతి సమావేశ మందిరం, మొదటి అంతస్తు, హైదరాబాద్ వేదికగా ఆదివారంనాడు నేత్రపర్వంగా నిర్వహించిన ఈ ప్రతిభారత్న టాలెంట్ అవార్డుల కార్యక్రమంలో సేవా రత్న, ఉత్తమ జర్నలిస్ట్,విద్యా రత్న, వైద్య రత్న,ఉత్తమ గాయకుడు,కార్మిక సేవా రత్న,సేవా మిత్ర, న్యాయ రత్న,ప్రజా బంధు, ఉత్తమ జర్నలిస్ట్, మహిళా రత్న, ఉత్తమ నృత్యకారుడు,సేవా మిత్ర, ఉత్తమ ఉపాధ్యాయుడు అలాగే ఉత్తమ నాయకుడు విభాగాలలో విశేష సేవలు అందిస్తున్న వారిని ఎంపిక చేసి వారికి అతిథుల చేతుల మీదగా ప్రతిభారత్న టాలెంట్ అవార్డుల ప్రధానం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇతర అవార్డు గ్రహీతలతో పాటుగా అతిథుల చేతులమీదుగా విశేష సేవా రత్న పురస్కారాలు అందుకున్న మాడంటి. వెంకటేశ్వరరావు, ఎం. రాజశేకర్, పి. లక్ష్మి అన్నపూర్ణ, అర్చన బక్వాడ్, అలాగే జ్యోతిష్య రత్న అవార్డు అందుకున్న దేవులపల్లి. సాయికిరణ్ శర్మ ఉన్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ, ఈ అవార్డులు సమాజం పట్ల తమ సేవా భావాన్ని, బాధ్యతను మరింత పెంచాయని, అవార్డులు అందుకునందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అక్కర్షించాయి.

# పట్టణాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి,విజన్ ఆంధ్ర ప్రతినిధి :తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో చివరి రోజు సందర్భంగా ఆయన సోమవారం వనపర్తి పట్టణంలోని 10,11,28,29,30,31 వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎన్నికల ప్రచారానికి ఆయా వార్డుల్లోకి వెళ్లిన ఎమ్మెల్యేకి కౌన్సిలర్ గా పోటీలో ఉన్న అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో, మంగళహారతులతో, కుంకుమ తిలకం దిద్ది, పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం మూడు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని, రానున్న మరో 5 సంవత్సరాలు కలుపుకొని మొత్తం 8 సంవత్సరాల కాలం కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని అధికార పార్టీకి ఓటేస్తేనే వాడ వాడన అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటేసి పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. వనపర్తి లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి నేనున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ఉన్నారని మన ఎంపీగా డా: మల్లురవి ఉన్నారని కౌన్సిలర్లుగా కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఉంటేనే పట్టణాల్లో వేగవంతంగా అభివృద్ధి సాధ్యమవుతుందని ఇతర పార్టీల అభ్యర్థులకు ఓటేసిన ఎలాంటి ఉపయోగం ఉండదని ప్రజలు దీనిని గమనించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. పది సంవత్సరాల బిఆర్ ఎస్ పాలనలో వార్డులలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, కేవలం కమిషన్ను దండుకోవడం కోసం చెరువు కట్టల మరమ్మత్తు చేపట్టి ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కేవలం రెండు సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. 33 వార్డులల్లో కేవలం మౌలిక సదుపాయాల కోసం దాదాపు 100 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, కాలనీలలో విద్యుద్దీకరణ, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులందరూ విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందుకు సహకరించగలరని ఆయన సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పార్టీ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ములుగు మున్సిపాలిటీ పరిధిలో 144 సెక్షన్ అమలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు ఫిబ్రవరి 09విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగు మున్సిపాలిటీలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు--2026 నేపథ్యంలో, శాంతిభద్రతల పరిరక్షణ కోసం సెక్షన్ 144 (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్) / భారతీయ నాగరిక భద్రతా సంహిత--2023 లోని సెక్షన్ 163ను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ దివాకర టి.ఎస్., ఒక ప్రకటనలో తెలిపారుతెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు, ములుగు మున్సిపాలిటీలో ఎన్నికలు ఫిబ్రవరి 11, 2026న నిర్వహించనున్నట్లు ఎర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో కీలకమైన చివరి 48 గంటలు (పోలింగ్‌కు ముందు) మరియు 24 గంటలు (పోలింగ్ అనంతరం) అత్యంత సున్నితమైనవిగా పరిగణించబడతాయని, ఈ నేపథ్యంలో ప్రజా శాంతి భద్రతల దృష్ట్యా ఈ ఆదేశాలు జారీ చేసినట్లు స్పష్టం చేశారు.మున్సిపాలిటీ పరిధిలో ఫిబ్రవరి 9వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటల నుంచి ఫిబ్రవరి 12వ తేదీ గురువారం సాయంత్రం 5.00 గంటల వరకు మొత్తం 72 గంటలు పాటు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఈ సందర్భంగా ములుగు మున్సిపాలిటీ పరిధిలో ఎవరు కూడా గుంపులుగా ఉండటం, ర్యాలీలు, ఊరేగింపులు, ప్రజా సమావేశాలు నిర్వహించకూడదని ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు.ప్రజలందరూ ఎన్నికల సమయంలో చట్ట నిబంధనలను పాటించి, ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు.

# ఈ నెల 11న ములుగు మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో సెలవు

### ములుగు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు ఫిబ్రవరి 09;విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగు మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుటకు గాను ఈనెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున స్థానిక సెలవు గా ప్రకటిస్తూ ములుగు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచన ప్రకారం కలెక్టర్ కు కల్పించబడిన అధికారాల మేరకు ములుగు మునిసిపాలిటిలో పోలింగ్ జరిగే ఈ నెల 11వ తేదీన ప్రభుత్వ, సంస్థల ఉద్యోగులకు, సాధారణ సెలవు, ఎన్నికల ప్రాంతంలో ఉన్న షాపులు సంస్థలు ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే ప్రభుత్వ భవనాలు విద్యాసంస్థల భవనాలకు ఈనెల 10వ తేదీన (మంగళవారం) పోలింగ్ కు ముందు రోజు, 11వ తేదీన (బుధవారం) పోలింగ్ రోజు, 13వ తేదీ (శుక్రవారం ) ఓట్ల లెక్కింపు తేదీల్లోసెలవును ప్రకటించినట్లు పేర్కొన్నారు. అందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

కావున ఓటర్లు తప్పకుండా తమ విలువైన ఓటును పోలింగ్ రోజున వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.


# నేత్రపర్వంగా సాగిన హెచ్ ఆర్ పి ఎస్ ప్రతిభా,సేవారత్న అవార్డుల ప్రధానం



హైదరాబాద్ ఫిబ్రవరి 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : ప్రముఖ మానవ హక్కులుప్రజా రక్షణ సేవా సంస్థ హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ (హెచ్ ఆర్ పి ఎస్) ప్రెసిడెంట్ కొంపల్లి సత్యనారాయణ గుప్తా బృందం నేతృత్వంలో వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభను కనబరుస్తూ మహోన్నతమైన సేవలు అందిస్తున్న సేవా మూర్థులకు అవార్డుల ప్రదానం కార్యక్రమం కన్నుల పండుగగా జరిగిందిరవీంద్రభారతి సమావేశ మందిరం, మొదటి అంతస్తు, హైదరాబాద్ వేదికగా ఆదివారంనాడు నేత్రపర్వంగా నిర్వహించిన ఈ ప్రతిభారత్న టాలెంట్ అవార్డుల కార్యక్రమంలో సేవా రత్న, ఉత్తమ జర్నలిస్ట్,విద్యా రత్న, వైద్య రత్న,ఉత్తమ గాయకుడు,కార్మిక సేవా రత్న,సేవా మిత్ర, న్యాయ రత్న,ప్రజా బంధు, ఉత్తమ జర్నలిస్ట్, మహిళా రత్న, ఉత్తమ నృత్యకారుడు,సేవా మిత్ర, ఉత్తమ ఉపాధ్యాయుడు అలాగే ఉత్తమ నాయకుడు విభాగాలలో విశేష సేవలు అందిస్తున్న వారిని ఎంపిక చేసి వారికి అతిథుల చేతుల మీదగా ప్రతిభారత్న టాలెంట్ అవార్డుల ప్రధానం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇతర అవార్డు గ్రహీతలతో పాటుగా అతిథుల చేతులమీదుగా విశేష సేవా రత్న పురస్కారాలు అందుకున్న మాడంటి. వెంకటేశ్వరరావు, ఎం. రాజశేకర్, పి. లక్ష్మి అన్నపూర్ణ, అర్చన బక్వాడ్, అలాగే జ్యోతిష్య రత్న అవార్డు అందుకున్న దేవులపల్లి. సాయికిరణ్ శర్మ ఉన్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ, ఈ అవార్డులు సమాజం పట్ల తమ సేవా భావాన్ని, బాధ్యతను మరింత పెంచాయని, అవార్డులు అందుకునందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అక్కర్షించాయి.


# నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు

### జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ఫిబ్రవరి 11వ తేదీన వనపర్తి జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ జరగనున్న నేపథ్యంలో జిల్లాలో 48 గంటల సైలెన్స్ పీరియడ్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి బుధవారం సాయంత్రం 5 గంటల వరకు సైలెన్స్ పీరియడ్ అమల్లో ఉంటుందని తెలిపారు. వివిధ పార్టీలు, అభ్యర్థుల తరఫున ప్రచారానికి వచ్చిన ఇతర ప్రాంత వాసులు వెంటనే ఆయా పురపాలికలను వదిలి వెళ్లిపోవాలని సూచించారు. మోడల్ కోడ్ అనేది ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుందని ఏ ఒక్కరు ఇంటింటి ప్రచారం లేదా మీడియా లో ప్రచారం చేయడానికి వీలు లేదని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే తెలంగాణ మున్సిపల్ యాక్ట్ 2019 సెక్షన్ 209(2) ప్రకారం అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా మొబైల్ ఫోన్లలో ప్రచారం నిర్వహిస్తే సెక్షన్ 209(1) (బి) ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బహిరంగ సభలు నిర్వహించడం, ప్రసంగాలు చేయడం, హోటళ్ళు, హాల్లో కలవడం, సంగీత కచేరీలు ఏర్పాటు చేయడం,హాహాఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ఉద్దేశ్యంతో కూడిన కార్యకలాపాలపై ఈ సైలెన్స్ పీరియడ్ లో నిషేధం ఉంటుందని తెలిపారు. పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్ నుండి 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, గుమికూడటం నిషేధమన్నారు.హాపోలింగ్ రోజున ఓటరు ఓటు వేయడానికి ఓటర్ స్లిప్ తో పాటుగా ఎన్నికల కమిషన్ గుర్తించిన 17 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక కార్డు వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు. హోటళ్లు, దుకాణాలు, రెస్టారెంట్లు మొదలైన ప్రదేశాలలో, పబ్లిక్ లేదా ప్రైవేట్ , పోలింగ్ ప్రాంతంలో మద్యం అమ్మకం లేదా పంపిణీ చేయడం నిషేధించబడిందని తెలిపారు. సోమవారం సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికలు ముగిసే బుధవారం సాయంత్రం 5 గంటల వరకు అన్ని మద్యం షాపులు, కల్లు దుకాణాలు బంద్ చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ రోజు అయినహాఫిబ్రవరి 13వ తేదీన సైతం మద్యం దుకాణాలు బంద్ చేయాలని ఆదేశించారు. ఈ సమయంలో, ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి బహిరంగ సభ లేదా ఊరేగింపులో ఎవరినీ సమావేశ పరచడానికి లేదా పాల్గొనడానికి లేదా ప్రసంగించడానికి అనుమతి ఉండదని చెప్పారు. అభ్యర్థులు లేదా రాజకీయ పార్టీలు మీడియా సమావేశాలు లేదా ఇంటర్వ్యూల ద్వారా ఎన్నికల సంబంధిత విషయాలపై మీడియాతో మాట్లాడటానికి అనుమతి లేదని తెలిపారు. ఎగ్జిట్ పోల్ లేదా మరేదైనా పోల్ సర్వే ఫలితాలతో సహా ఎటువంటి ఎన్నికల విషయాలను నిశ్శబ్ద సమయంలో ఏ ఎలక్ట్రానిక్ మీడియా/ ఇతర మధ్యమాల్లోప్రచురించడానికి లేదా ప్రసారం చేయడానికి వీలు లేదని తెలియజేశారు.

# పిల్లల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య చాలా కీలకం

## జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్



నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర): పిల్లల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య చాలా కీలకమని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు.సోమవారం మర్రిగూడ మండలం, సరంపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడి స్కూలును సందర్శించి పిల్లలతో మాట్లాడి చదువు పౌష్టికాహారం వివరాలు అడిగి తెలుసుకొని, అక్షరాలు--సంఖ్యలు చెప్పిస్తూ ప్రోత్సహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, పోషకాహార వివరాలు, హాజరు పరిస్థితి తదితర అంశాలపై అక్కడ ఉన్న అంగన్వాడి ఆయాలతో వివరాలు తెలుసుకున్నారు. పిల్లల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య ఎంతో కీలకమని , వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఎప్పటికప్పుడు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఏం తిన్నారు? ఏం పెట్టారు? అని అడిగారు. దానికి పిల్లలు సమాధానం చెప్తూ పప్పు పెట్టారు అని చెప్పారు.ఏ ఫర్ ఆపిల్, బి ఫర్ బాల్, సి ఫర్ క్యాట్ ,డి ఫర్ డాగ్అని . 1 నుండి 20 వరకు అంకెలు అడిగారు.తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మున్సయ్య , సిపిడిఓ సక్కుబాయి ,మునుగోడు సిడిపిఓ కలెక్టర్ వెంట ఉన్నారు.

# రూ. 4.76 కోట్ల గంజాయి కాల్చివేత



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర)ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలోని ఆరు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నమోదైన 47 కేసుల్లోని 953 కేజీల గంజాయిని కాల్చివేశారు ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు స్టేషన్లలో కేసుల వారీగా గంజాయిని ఒక దగ్గరకు చేర్చి మొత్తంగా 953 కేజీల గంజాయిని ప్రభుత్వ ఆమోదిత ఏడబ్ల్యుఎం కన్సలింగ్ లిమిటెడ్ కాల్చివేత పరిశ్రమలో సోమవారం కాల్చివేశారు. ఈ కంపెనీతల్లేడ మండలం గోపాల్‌పేట్‌లో ఉంది. కాల్చివేసిన గంజాయి విలువ రూ. 4.76 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు.ఖమ్మం జిల్లాలోని ఖమ్మం 1 ఎక్సైజ్ స్టేషన్‌లో 9 కేసుల్లో 42 కేజీలు, ఖమ్మం -2 స్టేషన్‌లో 5 కేసుల్లో 57 కేజీలు, మధిర స్టేషన్‌లోని 7 కేసుల్లో 193 కేజీలు, కొత్తగూడం జిల్లాలోని పాల్వంచ స్టేషన్‌లో 2 కేసుల్లో 114 కేజీలు, మణుగూరు స్టేషన్‌లో ఒక కేసులో 21 కేజీలు, భద్రాచలం స్టేషన్‌లో 23 కేసుల్లో 625 కేజీల గంజాయిని కాల్చి వేసినట్లు డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి తెలిపారు.

### కల్లూరు మునిసిపాలిటీ లో సన్నహక సమావేశం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కామెంట్స్..



కల్లూరు, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర)సత్తుపల్లి నియోజక వర్గానికి ఉన్న కీర్తి ప్రతిష్ట కాపాడుకుంటూ పాలన చేస్తున్నారు ఎమ్మెల్యే రాగమయిఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావటమే గౌరవంసత్తుపల్లి ఎమ్మెల్యే అంటే రెండు రాష్ట్రాల్లో చెతులెత్తి దండం పెడతారు..1983 కంటే ముందు కల్లూరు 1983 తరువాత కల్లూరు ను చూడాల్సిన అవసరం ఉందిఎన్ టి ఆర్ ఇచ్చిన అవకాశాన్ని మీ ద్వారా సాగునీరు త్రాగునీరు రహదారులు నా హయంలోనే జరిగాయిలక్ష్మీపురం కరువు ప్రాంతం గా ఉండి లిఫ్ట్ ఇరిగేషన్ ఇచ్చి ప్రతి ఎకరానికి నీళ్ళు అందించాంప్రతి పల్లెకు తారు రోడ్డు వేశాం ప్రతి ఇంటికి మంచినీళ్ళు అందించాం..పట్టుబట్టి కల్లూరు రెవిన్యూ డివిజన్ గా చేశాంకల్లూరు కు ఉన్న ప్రాముఖ్యతతోనే 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నం...అభివృద్ధి గురించి బెంగ పడాల్సిన అవసరం లేదుఎమ్మెల్యే గౌరవం కాపాడేలా 20 వార్డులను గెలిపించాల్సి చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వమేఇందిరమ్మ ఇల్లు ఇచ్చాం రెండో దఫా లో 3500ఇ ఇళ్లు ఇస్తాం అని మన పొంగులేటి చేప్పారు..ఎలక్షన్ అయిన వెంటనే వార్డు కు కోటి రూపాయలు ఇస్తాం ముఖ్యమంత్రిని ఒప్పించి తీసుకువస్తాం మహిళలకే ఎక్కువ స్థానాలు ఉన్నాయి వారి చేతిలోనే తాళాలు ఉన్నాయి..విద్యా ఆరోగ్య, సంక్షేమం పరంగం రేవంత్ పాలనలో దూసుకెళ్తుందిమళ్ళీ మన కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందిఎమ్మెల్యే అడిగితే మేము కాదనం అభివృద్ధి చేస్తాం.ఒక్క వార్డు ఓడిన ఎమ్మెల్యే గౌరవం పోతుంది..అన్ని వార్డులు గెలిచేలా కష్టపడండి. అప్పుల్లో ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ ముందుకు పోతున్నంతెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెడతాంకల్లూరు అభివృద్ధి భవిష్యత్తు మీ చేతిలోనే ఉంది..అధికార పార్టీ కి మునిసిపాలిటీ వస్తే అభివృద్ధి జరుగుతుంది..ఇంకా 48 గంటలు సమయం మాత్రమే ఉంది ఇంటింటికి తిరిగి కష్టపడండి20 కి 20 గెలిస్తేనే మీకు మీ ఎమ్మెల్యే కు గౌరవం..

# ఎనికల పవరన నియమావళిని కచితగా పాటిచాలి

### ఈ నెల 11న జరుగు మునిపల్ ఎనికల కోస డిసిబూషన్ సెటరు ఏరాటు చేయాలి

### జిలా కలెకర్ తేజస్ నద్ లాల్ పవార్




సూరాపేట ఫిబవరి 09:(విజన్ ఆధ)జిలాలో ఈ నెల 11న జరుగు మునిపల్ ఎనికల సదరగా పతి మునిపాలిటీ కేదలో డిసిబూషన్ సెటర్ ఏరాటు చేయాలని జిలా కలెకర్ తేజస్ నద్ లాల్ పవార్ అనారు.సోమవార సమీకత కలెకరేట్ సముదాయలోని వి.సి. హాల్ నదు జిలా ఎసీ, ఆర్‌వోలు, మునిపల్ కమిషనరతో వెబ్ ఎక్ దారా వీడియో కానిరెన్ కానరెన్ నిరహిచారు. ఈ సదరగా జిలా కలెకర్ మాటాడుతూ మునిపల్ ఎనికల సదభిగా పతి మునిపల్ కేదలో జోనల్ ఆఫీసర్, ఆర్వో ల వారిగా డి.ఆర్.సి.కేదాలు ఏరాటు చేయాలని, ఇటి కేదాలలో పోలిగ్ సిబదికి మౌలిక సదుపాయాలు మచినీటి సౌకర, భోజన ఏరాటు చేయాలని అలాగే పోలిగ్ రోజు కూడ సిబదికి భోజనాలు ఏరాటు చేయాలని మునిపల్ కమిషనరను కలెకర్ ఆదేశిచారు.డిసిబూషన్ సెటర్ నుడి బాలెట్ బాక్ లు, బాలెట్ పేపర్, సిబది పోలిగ్ కేదానికి ఎసార్ వాహనతో మాతమే వెళాలని, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి టీ సభులు చురుకుగా ఉడి డబు, మద పపిణీ జరిగితే చరలు తీసుకోవాలని, ఈరోజు సాయత 5 గటల నుడి పచార బద్ చేయాలని అలాగే మునిపల్ ఏరియాలో సాయత 5 గటల నుడి 11 తారీకు పోలిగ్ ముగిసే వరకు మద షాపులు బద్ చేయిచాలని ఎక్సైజ్ అధికారులను కలెకర్ ఆదేశిచారు. పోలిగ్ ముగిసిన తరాత బాలెట్ బాక్ లను డి జి టి వాహనలో ముదు, వెనుక ఎసార్ వాహానాలతో మాతమే సాగ్ రూములకు తరలిచాలని, మిగిలిన బాలెట్ పేపరను జాగతగా కవర్ లో పెటి సీల్ వేయాలని, పోసల్ బాలెట్ పేపరను వారుల వారిగా విభజిచి కౌటిగ్ కేదాలకు తరలిచాలని జోనల్ ఆఫీసరు, ఆర్‌లు, ఎనికల సిబది పతి ఒకరూ ఎనికల కమిషన్ నిబధనలకు లోబడి పని చేయాలని, నిబధనలు అతికమిచే సిబదిపై ఎనికల సఘ నిబధన పకార చరలు తీసుకొబడతాయి కావున ఎనికల సిబది అదరూ బాధతగా పనిచేసి జిలాలో మునిపల్ ఎనికలను దిగిజయగా, విజయవతగా పూరి చేయాలని కలెకర్ అనారు. ఈ వెబ్ ఎక్ కానరెన్ లో అదనపు కలెకర్ కె సీతా రామా రావు, డిపుటీ సీఈవో శిరీష, డిపిఒ నారాయణరెడి, ఎసీ సక్షేమ అధికారి దయానద రాణి, బీసీ సక్షేమ అధికారి నరసిహ, సి సెక్షన్ సూపరెట్ సతోష్ కిరణ్ తదితరులు పాలొనారు.

# అసిస్టెంట్ ప్రొఫెసర్ దుంపేటి నవీన్ కుమార్ కు డాక్టరేట్

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర)వరంగల్లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్--డబ్ల్యు) లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న దుంపేటి నవీన్ కుమార్ కు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా డాక్టరేట్ (పీహెచ్ డి) డిగ్రీ ప్రదానం చేసినట్లు కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు.బుధవారం విడుదల చేసిన ప్రెస్ నోట్ లో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి మాట్లాడుతూ, దుంపేటి నవీన్ కుమార్ తన పీహెచ్ డి థీసిస్ ను ప్రైవేట్ బ్లాక్‌చైన్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఎడ్యుకేషనల్ సర్టిఫికేట్ మేనేజ్‌మెంట్ అండ్ ఫ్రాడ్ ప్రివెన్షన్ "ల అనే శీర్షికతో సమర్పించినట్లు తెలిపారుఇయన తన పరిశోధనను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న సిబిఐటి లోని ఏఐ ఒ డీఎస్ విభాగం హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ కె. రాధిక పర్యవేక్షణలో విజయవంతం గా పూర్తి చేశారు. ఆయన చేసిన డాక్టరల్ పరిశోధనలో భాగంగా, హైపర్‌లెడ్జర్ ఫాబ్రిక్ (హైపరలెడ్జర్ ఫాబ్రిక్) ఆధారంగా హైబ్రిడ్ పర్మిషన్ బ్లాక్చైన్ ఫ్రేమ్‌వర్క్ రూపకల్పన చేసి అభివృద్ధి చేశారు. ఈ వ్యవస్థ ద్వారా దీని ద్వారా నకిలీ సర్టిఫికెట్ నివారణ, డేటా సమగ్రత పరిరక్షణ, అలాగే ఉద్యోగదాతలు మరియు సంస్థలు తక్షణమే సర్టిఫికెట్లను ధృవీకరించే అవకాశం కలుగుతుంది. ఈ ప్రతిపాదిత వ్యవస్థలో బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఐటీఎస్ ఆధారిత బయోమెట్రిక్ ప్రమాణీకరణ, క్యూ ఆర్ కోడ్ ఆధారిత ధృవీకరణ, డిజిటల్ సంతకాలు మరియు కదిలించే వంటి ఆధునిక సాంకేతికతలను సమన్వయం చేశారు. అభివృద్ధి చేసిన ఈ ఫ్రేమ్‌వర్క్ సంప్రదాయ కేంద్రీకృత సర్టిఫికెట్ నిర్వహణ వ్యవస్థల్లో ఉన్న డేటా మార్పిడి, సింగిల్ పాయింట్ ఆఫ్ ఫెయిల్యూర్, ధృవీకరణలో ఆలస్యం, పారదర్శకత లోపం వంటి ప్రధాన సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తుంది. అపాచీ జెమీటర్ ద్వారా నిర్వహించిన పనితీరు పరీక్షల్లో, ఈ వ్యవస్థ అధిక త్రూపుట్, తక్కువ ఎర్రర్ రేటు, తక్కువ మెమరీ వినియోగం సాధించి, ప్రస్తుతం ఉన్న సర్టిఫికెట్ ధృవీకరణ మోడళ్లకంటే మెరుగైన ఫలితాలను చూపినట్లు తెలిపారు.తన పరిశోధన కాలంలో దుంపేటి నవీన్ కుమార్ జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి ప్రముఖ జర్నల్స్ మరియు సదస్సుల్లో పరిశోధనా పత్రాలను ప్రచురించి, బ్లాక్ చైన్ టెక్నాలజీ మరియు సైబర్ సెక్యూరిటీ రంగాలకు విశేషంగా దోహదపడ్డారు.ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి మరియు హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే ఒ కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి. సతీష్ కుమార్ ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు అల్లూరి సత్యనారాయణ రాజు , అలాగే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి బ్లాక్ చైన్ టెక్నాలజీ రంగంలో సమాజానికి ఉపయోగపడే, అన్వయించదగిన పరిశోధన నిర్వహించినందుకు దుంపేటి నవీన్ కుమార్ను అభినందించారు.అదేవిధంగా డీన్ (అకడమిక్ అఫైర్స్) ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, సిఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. నిరంజన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, కళాశాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ ఒ పీఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి ఒ స్మానియా విశ్వవిద్యాలయం ద్వారా పీహెచ్డీ డిగ్రీ పొందిన సందర్భంగా దుంపేటి నవీన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.



# పార్టీ ఫిరాయింపుల పై న్యాయం ఎక్కడ.. దొగ్గలి శ్రీధర్

### కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో రవీందర్



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాత్రి రాత్రికే పార్టీలు మారిన వారికి టికెట్లు కేటాయిస్తూ గతంలో ఉన్న పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేయకుండానే రాజకీయ పార్టీలు టికెట్లు కేటాయిస్తున్నారు , పార్టీలో సభ్యత్వం లేని వారికి వారి భార్యలకు కూడా టికెట్ కేటాయిస్తున్నారు. కనీస విలువలు పాటించకుండానే టికెట్లు కేటాయిస్తున్నారు ఎమ్మెల్యేలు పార్టీలు మారిన వారిని పార్టీ ఫిరాయింపుల పేరిట విచారణ ఎదుర్కొంటున్నారు కానీ కార్పొరేషన్ ఎన్నికలలో సభ్యత్వం పొందకుండానే రాజకీయ పార్టీలు తమ పబ్బం కడుక్కోవడానికి అడ్డ అడ్డదారులు తొక్కుతున్నారు వీటన్నింటిని ఎలక్షన్ కమిషన్ గమనించాలి ఇలాంటి వారికి తగిన రీతిలో ఎలక్షన్ కమిషన్ బుద్ధి చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ప్రజలను కోరుతున్నాం జెండాలు మోసే వారికి టికెట్లు ఇవ్వకుండా పార్టీలు మారిన వారికి టికెట్ ఇస్తూ జెండాలు మోసే వారిని అన్యాయం చేస్తున్నారు ఇలాంటి రాజకీయ పార్టీలకు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరుతున్నాం

# కళ్యాణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మహిళలకు

### హెచ్.పి.వి వ్యాక్సిన్ కార్యక్రమం



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర) క్యాన్సర్ ( గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) మహిళల గర్భాశయ దిగువ భాగంలో వచ్చే వ్యాధి. దీనిపై అవగాహన ఎంతో అవసరమని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని వైద్య నిపుణులు ,సీనియర్ గైనకాలజిస్ట్ అంజని దేవి అన్నారు.ఈ రోజు హనుమకొం డలోని కళ్యాణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్ అంజని దేవి ఆధ్వర్యంలో 15 మంది మహిళలకు ఉచిత హెచ్.పి.వి వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు.మహిళలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యల్లో ఈ క్యాన్సర్ ఒకటి అని, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ మహమ్మారిని మొదటి దశలోనే గుర్తించి నివారించవచ్చు అని అన్నారు. సర్వైకల్ క్యాన్సర్ పై అవగాహన లేకపోవడం వల్ల ప్రతి ఏటా దేశవ్యాప్తంగా చాలామంది మహిళలు క్యాన్సర్ బారిన పడుతున్నారని పేర్కొన్నారు. హెచ్ పి వి వ్యాక్సినేషన్ 9 నుండి 14 ఏళ్లలోపు బాలికలకు టీకా వేయించడం వల్ల 90 శాతం రక్షణ లభిస్తుందని అన్నారు. ముఖ్యంగా 30 ఏళ్ల పైబడిన మహిళలు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

### రేవంత్ రెడ్డిని నమ్మి ప్రజలు నష్టపోయారు

### ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి 6 గ్యారంటీలా బాండ్ పేపర్ అడ్రస్ లేదు.

### పరకాలను అభివృద్ధి చేసింది చల్లా ధర్మారెడ్డి

### బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్న కేటీఆర్



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర)కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని, ఎన్నికల ముందు రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు నెరవేర్చకుండా ప్రజలు నష్టపోయేలా రేవంత్ రెడ్డి చేశారని, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారెంటీ ల బాండ్ పేపరు రాసిచ్చి వాటిని అమలు చేయలేక విఫలమయ్యారని, మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకుల చొక్కా పట్టుకొని అడగాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.సోమవారం రోజు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో బస్టాండు కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్ షోలో కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తెల్లారి లేస్తే కేసీఆర్ ను తిట్టడమే తప్ప చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కొరవడిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీ నెరవేర్చలేకపోయిందని, రేవంత్ రెడ్డిని నమ్మిన ప్రజలను నట్టేట ముంచారని అన్నారు. అన్న వస్త్రం కోసం వస్తే ఉన్న వస్త్రం పోయిన చందంగా మార్పు మార్పు అన్న ప్రజలారా ఈరోజు ఆగమయ్యారా అని కేటీఆర్ ప్రజలను అడిగారు. ఏ హామీని నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ఎందుకు వేయాలని రేవూరి ప్రకాష్ రెడ్డిని ఆడబిడ్డలు నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెల్లని 2000 నోట్లు ఇస్తారు జాగ్రత్త అన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఇచ్చే డబ్బులు తీసుకొని బిఆర్ఎస్ మున్సిపల్ అభ్యర్థులకు ఓట్లు వేయాలని కేటీఆర్ ప్రజలను కోరారు. పరకాలను ఏం అభివృద్ధి చేశావని రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రజలను ఓట్లు అడగడానికి వెళు తున్నావు అని, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కెసిఆర్ ఆశీస్సులతో నిధులు తీసుకువచ్చి పరకాలలోని ప్రభుత్వ పలు నూతన భవనాల నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమం చేశారని కేటీఆర్ అన్నారు. పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాలలో ఏం అభివృద్ధి చేశావని ఓట్లు అడగడానికి వెళుతున్నావుమున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఓట్లు అడగడానికి పరకాలలో ఏం అభివృద్ధి చేశావని ప్రజల వద్దకు వెళ్తున్నావని బిఆర్ఎస్ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచార రోడ్ షో కార్యక్రమాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరైనారు. గతంలో ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి ఆదాపాతాలలోనికి తొక్కేశావ్, నర్సంపేట నియోజకవర్గంలో ఎన్ని తండాలు ఉన్నాయో నీకు తెలియదు, ఏం అభివృద్ధి చేశావో అక్కడి ప్రజలు చెబుతారని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఇప్పుడు పరకాల అభివృద్ధి చేస్తానని, ఎంతో చరిత్ర గల పరకాలను నిర్వీర్యం చేయదానికి పూనుకున్నావని విమర్శించారు. మెగా టెక్స్టైల్ పార్క్ పరకాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, కూరగాయల మార్కెట్, వంద పడకల ఆసుపత్రి, ఆయుష్ ఆసుపత్రి, పాలిటెక్నిక్ కళాశాల, బస్టాండుకు నూతన భవన నిర్మాణాలకు మాజీ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో నిధులు తీసుకొచ్చి నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. పట్టణంలోని సెంట్రల్ లైటింగ్, అంబేద్కర్ సెంటర్ ప్రధాన రోడ్డు కల్వర్టు, హౌసింగ్ బోర్డు నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు నూతన బైపాస్ రోడ్డు, పట్టణంలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినవే అని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ నూతన భవనాలకు రంగులు వేసి, శిలాఫలకాలు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని పులిని చూసి నక్కలు వాత పెట్టుకున్న చందంగా రేవూరి ప్రకాష్ రెడ్డి తీరు సిగ్గుచేటని విమర్శించారు. అమాయకులైన తెలంగాణ ప్రజలను ఆరు గ్యారెంటీ ల పేరుతో రేవంత్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి మోసం చేసి గద్దెనెక్కారని, అదే తెలంగాణ ప్రజలు మళ్ళీనా ఈ మున్సిపల్ ఎన్నికలతో పాటు రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మీ భరతం పట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతారని మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డుల్లోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, గండ్ర రమణారెడ్డి,నన్నపనేని నరేందర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం- 118 అర్జీలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ ప్రజల నుండి 118 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలను సంబంధిత అధికారులు త్వరగా పరిష్కారం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు పాల్గొన్నారు.

# కలమడుగు గ్రామవాసికి పిహెచ్ డి పట్టా, గోల్డ్ మెడల్



జన్నారం, ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర) : కలమడుగు గ్రామవాసి బొంతల మధుకర్ పిహెచ్ డి పట్టాతో పాటు గోల్డ్ మెడల్ అందుకున్నారు. టాటా కార్నెల్ ఇన్స్టిట్యూట్ ఫర్ అగ్రికల్చర్ యుఎస్ ఏ కార్నెల్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రభు ఎల్. పింగలి, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యల చేతుల మీదుగా జన్నారం మండలంలోని కలమడుగు గ్రామ సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్ దంపతుల కుమారుడు బొంతల మధుకర్ పీహెచ్ డీ పట్టా తోపాటు గోల్డ్ మెడల్ అందుకున్నాడు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



మధిర, ఫిబ్రవరి 9 ( విజన్ ఆంధ్ర)ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆలోచన చేసే ప్రభుత్వం మాదిఅభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చాం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఎన్ని వేల కోట్లయినా ఇస్తాంరాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ఒడి ఒడిగా ముందుకు సాగడానికి, సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు చేరడానికి ఎన్నికలు జరుగుతున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మధిర పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్, విద్యా రెండు శాఖలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నాయి వారు ఈ రెండు శాఖలపై ప్రత్యేకంగా దృష్టి సారించి ముందుకు తీసుకు వెళ్తున్నారని తెలిపారు. మురుగు నీటిని శుద్ధి చేసేందుకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎస్టీపీలు మంజూరు చేశారని, పట్టణాల్లో ఆసుపత్రులు, విద్యావ్యవస్థ, ఎలక్ట్రిసిటీ ఈ రంగాల్లో ప్రపంచంలో వస్తున్న పరిణామాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.గత ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ప్రతినెలా 15వ తారీకు తర్వాతే వచ్చేవి కానీ మేము అధికారంలోకి రాగానే ప్రతి నెల మొదటి తారీకునే టెన్షనుగా ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జీతాలు జమ చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం కృషి చేస్తుంది, ఉద్యోగుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా కార్యక్రమాన్ని అమలు చేయబోతున్నాం ఇవన్నీ నిరంతరం కొనసాగాలి, ఉద్యోగులు ప్రభుత్వంతో కలిసి నడవాలి ఉద్యోగ వర్గాలు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని డిప్యూటీ సీఎం కోరారు. 2047 విజన్ డాక్యుమెంట్ ను ఇటీవల గ్లోబల్ సమ్మెట్లో విడుదల చేశాం. మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాం ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ రాష్ట్రం చేరుకుందని తెలిపారు. రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించిన వారు పట్టణాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు అన్ని రంగాలను గాలికి వదిలేసారని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచాలన్న ఆలోచనలను గత ప్రభుత్వం చేయలేదని అన్నారు. అటువంటి వారికి ఓట్లు వేస్తే సన్న బియ్యం పోయి తిరిగి మొద్దు బియ్యం వస్తాయి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉండదు, ఉద్యోగుల జీతాలు ప్రతినెలా 15వ తారీకు తర్వాతే పడతాయి అన్నారు. గతంలో అధికారంలో ఉన్నవారు పట్టణాల్లో వాళ్లను ఇబ్బందులకు గురి చేశారు శాంతి భద్రతలు లేకుండా పోయాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు జవాబుదారీగా ఉండాలని శాంతియుత వాతావరణం లో పట్టణాలు అభివృద్ధి చెందాలని అధికారులను ఆదేశించాము, అంతటా ప్రశాంత వాతావరణం నెలకు ఉందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ నగరాలు పట్టణాలన్నిటిలో సాధ్యమైనంత మేరకు మౌలిక సదుపాయాలను, మెరుగైనవసతులు కల్పిస్తూ ముందుకు పోతుందని తెలిపారు. అర్హత కలిగిన పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చామని, బహిరంగ మార్కెట్లో 55 రూపాయలు కిలో పలికే మేలు రకం బియ్యాన్ని ప్రతి కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున లెక్కగట్టి పంపిణీ చేస్తున్నామని తెలిపారు.డబ్బులు ఆదా అయితే కుటుంబంలో సభ్యుల అవసరాలు తీరుతాయన్న ఆలోచనతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం లబ్ధిదారుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు ప్రతినెల ఆ విధులు చెల్లిస్తుందని వివరించారు. వడ్డీ లేని రుణాల కింద రాష్ట్రంలోని మహిళలకు 27 వేల కోట్ల విలువైన చెక్కులను ఇప్పటికే పంపిణీ చేశామన్నారు. ఎన్ని సంఘాలు ఏర్పాటు చేసుకున్న, ఎన్ని వేల కోట్లయినా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వారితో సోలార్ విద్యుత్ ఉత్పత్తి, పెట్రోల్ బంకుల నిర్వహణ, కుటీర పరిశ్రమలు పెట్టించడం, బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ రుణాలు ఇప్పించడం వంటి పనులు చేపట్టామన్నారు. నగరంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పించాము మహిళల పక్షాన ప్రతి నెల ఆర్టీసీకి ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. ఉత్పత్తి రంగానికి కావలసింది నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తు ఇందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని ముందుకు పోతుందని ఫలితంగా రాష్ట్రంలో కుటుంబ జీవన పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు. మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలంటే స్కిల్స్ ఉన్న కోర్సులు నేర్పించాలి అందుకే రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నామని, ఇవన్నీ కార్పొరేషన్స్, మున్సిపల్ కేంద్రాల్లోనే ఉన్నాయని తెలిపారు. రాబోయే 50 సంవత్సరాలకు మధిర పట్టణ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి రాజకీయాలు వద్దు.. అభివృద్ధి మాత్రమే ప్రధానం అన్నారు. వరద నీరు మధిర పట్టణంలోకి రాకుండా భారీ రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని, వైరా నదినీ టూరిజం ప్రాజెక్టుగా అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ పార్క్, ఫుడ్ కోర్ట్ వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక స్మశాన వాటిక, మురుగునీరు కనబడకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, భారీ వర్షాలు వరదలు వచ్చిన విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా అండర్ గ్రౌండ్ కేబుల్ ద్వారా విద్యుత్ సరఫరా ఒంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మున్నేరు, వరద నీరు కలిసి పారకుండా శుద్ధి చేసి బయటకి వదిలేందుకు ఎస్టిపి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. మధిర పట్టణానికి ప్రవేశించే మార్గాల్లో ఆహ్లాదకర వాతావరణం ఉండేందుకు పార్కులు నిర్మిస్తున్నామని తెలిపారు. మై మధిర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

# 28వ వార్డులో దూసుకుపోతున్న బిజెపి ప్రచారం

**కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**కేంద్ర సంక్షేమ పథకాలు అర్హులకు చేరుస్తాం**

**వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి**

**28వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి తాలింకానా లావణ్య సురేందర్ బాబు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర) : వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని 28వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి తాలింకానా లావణ్య సురేందర్ బాబు అన్నారు. వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోగల 28వ వార్డుకు చెందిన గాంధీ కాలంలో గడపగడపకు తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు చేరుస్తానని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. వార్డు ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను విజ్ఞప్తి చేశారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం పూర్తి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో 28వ వార్డును సంపూర్ణంగా అభివృద్ధి చేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వా అనునిత్యం ప్రజలతో సత్సంబంధం కొనసాగిస్తూ సమస్యల పరిష్కారానికి నా సహాయ శక్తుల కృషి చేస్తానని ఆమె తెలిపారు. నేను ఆశతో ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ఆశయంతో పోటీ చేస్తున్నానని ఆమె చెప్పారు. అధికారం కోసం రావడంలేదని అభివృద్ధి కొరకు వస్తున్నానని ఆమె అన్నారు.

# పరకాల పురపాలక ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజెషన్ పూర్తి

**జిల్లా ఎన్నికల పరిశీలకులు శివ కుమార్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమక్షంలో మూడో ర్యాండమైజేషన్**



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 ( విజన్ ఆంధ్ర ) : హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల పురపాలక ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ను సోమవారం పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు కె. శివ కుమార్ నాయుడు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ సమక్షంలో ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. పరకాల పురపాలక సంఘంలో 22వార్డులకు ఈ నెల 11న ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఎన్నికల విధులను నిర్వర్తించే పోలింగ్, అదనపు పోలింగ్ అధికారులు, ఓపీవోల ఆయా వార్డులకు ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. 22 వార్డులకు 44 పోలింగ్ కేంద్రాలు ఉండగా 44మంది పోలింగ్ అధికారులు, అదనంగా తొమ్మిది మంది (ఇరవై శాతం) మొత్తంగా 53మంది, అదనపు పోలింగ్ అధికారులు 44 మంది (ఇరవై శాతం) అదనంగా కలిపి 53మంది, ఓపీవోలు 132 మంది, అదనంగా ఇరవై శాతం కలిపి 158మంది, అదేవిధంగా రిజర్వు సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు చేశారు. ఈ సందర్భంగా పరకాల పురపాలక కమిషనర్ అంజయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి సుష్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ బాగు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకు సాగుతున్న షాద్ నగర్**

**తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట మండలం మాజీ జెడ్పిటిసి**

**కాంగ్రెస్ అభ్యర్థి నజీయా బేగం సర్వర్ పాషాకు మద్దతుగా 17వ వార్డులో జోరుగా ఎన్నికల ప్రచారం**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి08(విజన్ ఆంధ్ర):మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా షాద్నగర్ లోని 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాజియా బేగం సర్వర్ పాషా ను గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన మాజీ జెడ్పిటిసి విశాల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సుప్రజ, అలియా సుల్తానా మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు. ఈ సందర్భంగా వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు.వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామని పేర్కొన్నారు...

# ఎంఐఎం అభ్యర్థులను గెలిపించండి

**పతంగి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి**

**కాంగ్రెస్ రూలింగ్ ఉన్నదని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడుపుతుంది**

**ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఒవైసీ**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ రూలింగులో ఉన్నదని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడుపుతుందని ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఒవైసీ ఘాటుగా స్పందించారు. ఎంఐఎం పార్టీకి రాజకీయ చదరంగం బాగా తెలుసు, గేమ్ ఆడడం కూడా బాగా తెలుసని ఆయన హెచ్చరించారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 23వ వార్డులో ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ నేతృత్వంలో వార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమావేశంలో బహదూర్ పురా ఎమ్మెల్యే ముబీన్ ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది పాతకాలం కాదని ఆయన గుర్తు చేశారు. రాజకీయాలలో అబద్ధాలు చెబుతూ నేతలు రాజకీయాలు చేయడం పరిపాటి అయ్యిందన్నారు. దేశంలో రెడ్డిలు వెల్లలు పద్మశాలి యాదవులు గౌడ్లు బ్రాహ్మణులు రాజకీయాలు చేస్తే ముస్లింలు చేయవద్దా అని ఆయన ప్రశ్నించారు. ముస్లింలు రాజకీయాలలో వచ్చి గెలిస్తే కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ కు ఈర్ష ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో గల్లి గల్లి తిరుగుతానని అన్నారు.దేశంలో రాజకీయాలు చేయడం మాకు బాగా తెలుసని చెప్పారు. మున్సిపల్ ఎన్నికలలో భయపడకుండా పోటీ చేయండని ఆయన పిలుపునిచ్చారు. మజిలీస్ పార్టీ దేశ చరిత్రలో బలమైన రాజకీయ శక్తిగా ఎదుగుతుందన్నారు. 2004 లో నన్ను ఎంపీ చేసిన వికారాబాద్ జిల్లా ప్రాంత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ముస్లింలు లీడర్ గా ఎదగాలని సూచించారు. కాంగ్రెస్ ను విమర్శిస్తూ దేశంలో నేను బీ అటువంటి 25 మంది లీడర్లను జైలులో పెట్టుకుని దేశం మొత్తం తిరుగుతానని చెప్పారు. వికారాబాద్ మున్సిపల్ లోని ఐదు వార్డులలో కూడా ఎంఐఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు విజయం తథ్యం అని అన్నారు. ఈ సమావేశంలో తాండూరు హాఫీ, మహమ్మద్ అలీమ్, సయ్యద్ షబ్బీర్ హుస్సేన్, మహమ్మద్ యూసుఫ్, స్వప్న శివప్రసాద్, మహమ్మద్ హారూన్ తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయ విజేతగా సుధీర్

**'బ్యాట్' గుర్తుతో స్వతంత్ర అభ్యర్థిగా కౌన్సిలర్ బరిలోకి**

**వార్డు అభివృద్ధే ధ్యేయంగా అడుగులు**

**ప్రజల ఆశీస్సులతో ప్రచారంలో దూసుకుపోతున్న యువనేత**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి09(విజన్ ఆంధ్ర):వార్డు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, పిలిస్తే పలికే నాయకుడిగా గుర్తింపు పొందిన సుధీర్, ఈసారి కౌన్సిలర్ ఎన్నికల బరిలో నిలిచారు. గత ఐదేళ్లుగా తన తల్లి కౌన్సిలర్‌గా సేవలందించిన సమయంలో, సుధీర్ ఒక యువనేతగా వార్డులోని ప్రతి గల్లీలో పర్యటించి, ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారు. తనదైన సేవా దృక్పథంతో వార్డు ప్రజల చేత 'శభాష్' అనిపించుకున్న సుధీర్, ఇప్పుడు నేరుగా కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలోకి దిగడం ప్రాధాన్యత సంతరించుకుంది. తల్లికి తగ్గ తనయుడిగా గుర్తింపుప్రజా సేవలో తన తల్లి వారసత్వాన్ని అందిపుచ్చుకున్న సుధీర్, నిరంతరం వార్డు అభివృద్ధి కోసం తపించే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. రాజకీయాల్లో విలువలకు కట్టుబడి పనిచేస్తున్న ఆయనను, ఈసారి తాను నమ్ముకున్న పార్టీ అన్యాయం చేసినప్పటికీ, నిరుత్సాహపడకుండా వార్డు అభివృద్ధే లక్ష్యంగా 'ఇండిపెండెంట్' అభ్యర్థిగా పోటీలో నిలిచారు.ప్రచారంలో మార్క్ రాజకీయ చతురతతనకు కేటాయించిన 'బ్యాట్' గుర్తుతో సుధీర్ ఎన్నికల ప్రచారంలో వినూత్నంగా దూసుకుపోతున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు భారీ హంగూ ఆర్భాటాలతో వస్తున్నా, సుధీర్ మాత్రం ఇంటింటికీ వెళ్లి ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి మద్దతు కూడగడుతున్నారు. చతురతతో కూడిన ఆయన రాజకీయ వ్యూహాలు ప్రత్యర్థులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి.అభివృద్ధికి మరో అవకాశంగత ఐదేళ్లుగా నేను చేసిన సేవలే నా గెలుపుకు పునాదులు. పార్టీల కంటే వార్డు అభివృద్ధే నాకు ముఖ్యం. మరోసారి అవకాశం కల్పిస్తే వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాను" అని సుధీర్ తన ప్రచారంలో పేర్కొంటున్నారు. ప్రస్తుతం వార్డులో నెలకొన్న పరిస్థితులను బట్టి చూస్తే, ప్రధాన పార్టీల అభ్యర్థులకు దీటుగా సుధీర్ ముందంజలో ఉన్నట్లు స్పష్టమవుతోంది. స్వతంత్ర అభ్యర్థిగా ఆయనకు వస్తున్న ప్రజాదరణ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# పోలింగ్ తేదీలలో సెలవు ప్రకటన

**జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర ) : మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల 2వ సాధారణ ఎన్నికలు--2026 -- పోలింగ్ దినం, సంబంధిత తేదీలకు సెలవులు ప్రకటన చేయనైనదని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, వికారాబాద్ జిల్లాలోని (04) మున్సిపాలిటీలకు 2వ సాధారణ ఎన్నికల పోలింగ్ 11.02.2026 (బుధవారం) న జరగనుందని నేపథ్యంలో, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఎన్నికల ప్రాంతాల్లోని ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్రింది విధంగా సెలవులు ప్రకటించబడుతున్నాయి:పోలింగ్ దినం (11.02.2026):ఎన్నికల ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు ప్రజా సెలవు ప్రకటించబడిందిచెల్లింపు సెలవు. ఎన్నికల ప్రాంతాల్లోని ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలు, సంస్థానాలు, ఫర్మలకు చెల్లింపు సెలవు ప్రకటించబడింది, తద్వారా ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోగలరు. పోలింగ్‌కు ముందురోజు (10.02.2026): ఎన్నికల ప్రాంతాల్లోని మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయాల్లో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలకు స్థానిక సెలవు ప్రకటించబడింది.కౌంటింగ్ దినం (13.02.2026):కౌంటింగ్‌కు ఉపయోగించే భవనాలకు నెగోషియేబుల్ ఇన్స్ట్రుమెంట్ చట్టం 1881 ప్రకారం స్థానిక సెలవు ప్రకటించబడింది. పై సెలవులు యుఎల్ బి ఎన్నికలు--2026కు సంబంధించిన ఎన్నికల ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తాయి.సంబంధిత అధికారులు పై ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఉ జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ ఆదేశించారు.

# సీనియర్ నాయకులు ఎం.డి. ఇబ్రహీం

**12వ వార్డు అభ్యర్థి దిలీప్ కుమార్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి08(విజన్ ఆంధ్ర):షాద్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తోనే సాధ్యమని సీనియర్ నాయకులు ఎం.డి. ఇబ్రహీం ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దిలీప్ కుమార్ కు మద్దతుగా ఆయన వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి, దిలీప్ కుమార్ కు అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.?అనంతరం ఇబ్రహీం మాట్లాడుతూ.. గడిచిన రెండేళ్ల స్వల్ప కాలంలోనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనుల కోసం సుమారు 1350 కోట్ల రూపాయల భారీ నిధులను మంజూరు చేయించారని గుర్తు చేశారు. వార్డుల్లో కనిపిస్తున్న సిసి రోడ్లు, అత్యాధునిక అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్లు వంటి మౌలిక సదుపాయాలే ఇందుకు నిదర్శనమని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో వార్డును మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, ఎమ్మెల్యే ఆశీస్సులతో దిలీప్ కుమార్ ను గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ 13 వార్డు అభ్యర్థి జరీనా బేగం

**అత్యధిక మెజార్టీతో గెలిపించండి**

**సుత్తి కొడవలి చుక్క.. పేదల జీవితాలను మారుస్తుంది పక్కా**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి08(విజన్ ఆంధ్ర):జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో పేద ప్రజల ఆదరిస్తే అభివృద్ధి చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు ఆదివారం నాడు ఫరూక్నగర్ ప్రజలకు ఎన్నికల ప్రచారంలో భాగంగా వీధి, వీధి తిరుగుతూ ప్రజలను కలుస్తూ సమస్యలు తెలుసుకుంటూ ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ, 13 వ వార్డులో ఇప్పటికి పేద ప్రజలకు సొంత నివాస గృహాలు లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. చిన్న పూరి గుడిసెలలో నివసిస్తూ కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని రెండు మూడు రోజులకు ఒకసారి నీళ్ల రావడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఈ కాలనీలో ఎక్కువగా పాత ఇనుప సామాన్లు కొనుగోలు అమ్మకాల పై ఆధారపడి జీవించే కుటుంబాలు ఎక్కువగా ఉండటం వల్ల రోజు నిత్యం ప్రజలు అనేక సమస్యలతో సతమత అవుతున్నారు కనీసం రోడ్డు సౌకర్యం కూడా సరిగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కాలనీలో ఎక్కువగా పేదరికంలో ఉండి కనీసం పిల్లలకు చదువు కొనే అవకాశం లేకుండా ఉందని రోజువారి కూలి చేస్తేనే ఇల్లు గడిచే పరిస్థితి ఉన్న అనేక రకాల కార్మికులు ఈ కాలనీలో నివాసం ఉంటున్నారని అన్నారు. మార్కెట్లో పనిచేసే చోట కూలీలు, మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులు లోడింగ్ అన్ లోడింగ్ చేసే కార్మికులు ఎక్కువగా ఉన్నారని లారీ డ్రైవర్లు డీసీఎం డ్రైవర్లు సొంతంగా ఆటో నడుపుకునే కార్మికులు ఇన్ని రకాల కార్మికులు ఉన్న ఈ కాలనీలో కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని అన్నారు. వార్డు అభ్యర్థి జరీనా బేగం అలీముద్దీన్ మాట్లాడుతూ ఈ వార్డు ప్రజలు తనను, ఆదరించి ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని ఆయన సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు నాయకులు శ్రీను నాయక్ ముకిత్. మహిముద్దీన్ బసి రుద్దీన్ ఈశ్వర్ బి సా సాయిబాబు శ్రీకాంత్ నరసింహ బేరి శ్రీనివాస్ మహమ్మద్ బాబు రాజు వెంకటేష్ బాలరాజు శివ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

## సరూర్‌నగర్ స్టేడియంలో 5 అంతర్జాతీయ స్థాయి కుంపు--కరాటే--టైక్వాండో పోటీలు

**అహ్మద్ ఖాన్ మాస్టర్ శిక్షణలో మెరిసిన శిష్యులు**

**న్యూ పవర్ కుంపు కరాటే అకాడమీకి 19 బంగారు పతకాలు**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర):సరూర్‌నగర్ స్టేడియం వేదికగా ఎన్ డి ఎఫ్ ఎం ఏ ఏ ఫౌండేషన్ ప్రెసిడెంట్ పీవీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన 5 వ ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కరాటే ఒ కుంపు--టైక్వాండో ఛాంపియన్‌షిప్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ అంతర్జాతీయ స్థాయి పోటీలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చిన సుమారు 2,000 మంది విద్యార్థులు పాల్గొని కరాటే, కుంపు, టైక్వాండో విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. శారీరక దృఢత్వం, మానసిక క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ పోటీలు క్రీడాభిమానులను ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో షాద్‌నగర్ న్యూ పవర్ అకాడమీకి చెందిన విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్లీ) శిక్షణలో తయారైన 19 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని, అందరూ ప్రథమ స్థానంలో నిలిచి అత్యుత్తమ బంగారు పతకాలు సాధించారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో న్యూ పవర్ అకాడమీ విద్యార్థులు సాధించిన విజయం షాద్‌నగర్‌కు గర్వకారణంగా నిలిచింది. శిష్యుల విజయం వెనుక గురువుల కఠిన శిక్షణ, క్రమశిక్షణతో కూడిన సాధన, నిరంతర ప్రోత్సాహమే ప్రధాన కారణమని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ... మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో కేవలం శక్తినే కాదు, ఆత్మవిశ్వాసం, స్వీయ నియంత్రణ, జీవన విలువలను పెంపొందిస్తాయి. నా విద్యార్థులు సాధించిన ఈ విజయం అందరికీ ప్రేరణగా నిలుస్తుందన్నారు. న్యూ పవర్ అకాడమీ విద్యార్థుల ఈ ఘన విజయంతో షాద్‌నగర్ పేరు అంతర్జాతీయ స్థాయిలో అందుకోవడంతో ప్రముకులు అభినందించి శాలువాతో పూల మాలలతో ఘనంగా సత్కరించారు. కుంఫు విభాగంలో ఉత్తమ ప్రతిభ చాటిన వారు హర్షిత్, ప్రేమ్ కుమార్, నిత్విక్, చెర్రీ, లక్కీ, అజ్మ, జన్యన , ఈషిక, గణేష్, కమల్ దత్తు, జితేందర్, విగ్నేష్, గౌతమ్ వీరందరూ మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు అందుకున్నారు.

## అత్యవసర వైద్య సేవల్లో మెడికవర్ హాస్పిటల్ ముందంజ

**24ఐ7 ఎమర్జెన్సీ, ఐసీయూ రేడియాలజీతో వేగవంతమైన చికిత్స**

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి, 9 ( విజన్ ఆంధ్ర ) అత్యవసర వైద్య పరిస్థితుల్లో వెంటనే నిర్ధారణ మరియు సమయానికి చికిత్స ఎంతో కీలకం. ఈ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రారంభం నుంచే మెడికవర్ హాస్పిటల్స్ 24 గంటల పాటు నిరంతరంగా పనిచేసే ఎమర్జెన్సీ రూమ్ ( ఈ ఆర్ ), ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ( ఐసీయూ ) మరియు రేడియాలజీ సేవలను సమర్ధవంతంగా అందిస్తూ, అత్యవసర రోగులకు ఆలస్యం లేకుండా వేగవంతమైన చికిత్సను అందిస్తోంది. హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగం రౌండ్-ది-క్లాక్ సేవలతో అనుభవజ్ఞులైన ఎమర్జెన్సీ వైద్యులు మరియు నర్సింగ్ సిబ్బందితో పనిచేస్తోంది. ట్రామా, గుండెపోటు, స్ట్రోక్, శ్వాసకోశ సమస్యలు వంటి అత్యవసర కేసులను సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రియాజ్ విధానాలను అమలు చేస్తున్నారు. ఐసీయూ విభాగం ఆధునిక వెంటిలేటర్లు, నిరంతర మానిటరింగ్ వ్యవస్థలు, ప్రాణాధార పరికరాలతో సన్నద్ధంగా ఉండి, అనుభవజ్ఞులైన ఇంటెన్సివిస్టులు మరియు క్రిటికల్ కేర్ సిబ్బంది ఆధ్వర్యంలో అత్యుత్తమ సేవలు అందిస్తోంది. అదనంగా, రేడియాలజీ విభాగం కూడా 24 గంటల పాటు సీటీ ఎంఆర్ఐ స్కాన్లు, డిజిటల్ ఎక్స్-రేలు, అల్ట్రాసౌండ్ వంటి వేగవంతమైన నిర్ధారణ సేవలను అందిస్తూ, వైద్యులు త్వరితగతిన నిర్ణయాలు తీసుకునేలా సహకరిస్తోందిఎమర్జెన్సీ, ఐసీయూ మరియు రేడియాలజీ విభాగాల మధ్య సమన్వయం మెడికవర్ హాస్పిటల్స్ ప్రధాన బలంగా నిలుస్తుందని, దీని ద్వారా సమాజానికి నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందించడంతో పాటు రోగుల ఆరోగ్య ఫలితాలు మెరుగుపడుతున్నాయని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో డా. లక్ష్మీ దీపక్ -- కన్సల్టెంట్ క్రిటికల్ కేర్‌డా. శాలిని -- కన్సల్టెంట్ క్రిటికల్ కేర్‌డా. దినేష్ -- కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్‌డా. శుష్మ ప్రియాంక -- కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్‌డా. శుషాంత్ -- కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టా. అనిత -- మెడికల్ హెడ్, నమ్రత -- సెంటర్ హెడ్ పాల్గొన్నారు

## కొత్త కీటక నాశిని 'టకాయ్'ని విడుదల చేసిన గోద్రేజ్ ఆగ్రోవెట్




హైదరాబాద్, ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర) : భారతీయ రైతులు ఎదుర్కొంటున్న పర్యావరణ, మార్కెట్ సవాళ్లను పరిష్కరించే పంట రక్షణ మార్గాలను అందించడం కోసం ప్రముఖ వైవిధ్యభరితమైన అగ్రి బిజినెస్ సంస్థలలో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్(గోద్రేజ్ ఆగ్రోవెట్), వరి పంట కోసం అభివృద్ధి చేసిన సరికొత్త కీటక నాశిని టకాయ్ ని విడుదల చేసినట్లు గోద్రేజ్ ఆగ్రోవెట్ ఎండీ, సీఈఓ సునీల్ కటారియా సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోద్రేజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్.కె.రాజవేలు తోకలసి ఆయన మాట్లాడుతూ జపాన్‌కు చెందిన ఐఎస్‌కే సంస్థ అభివృద్ధి చేసిన సైక్లాప్రిన్ టెక్నాలజీతో రూపొందిన టకాయ్, వరిలోని ప్రధాన తెగుళ్లైన కాండం తొలిచే పురుగు, ఆకు ముడత పురుగులపై సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. దీనిని నాట్లు వేసిన 15-30 రోజుల తర్వాత ఒకసారి, మళ్లీ 40-60 రోజుల తర్వాత 160 మి.లీ మోతాదులో వాడితే, వరి పంటకు సుదీర్ఘ కాలం పాటు రక్షణ లభిస్తుందని అన్నారు. మొక్కజొన్న, మిరప, క్యాబేజీ, సోయాబీన్, శనగ మరియు చెరకు పంటలలో కూడా టకాయ్ వినియోగానికి సంబంధించి లేబుల్ అనుమతులు పొందే ప్రక్రియలో కంపెనీ ఉందని తెలిపారు.

**-అశోక్ కుమార్, సైబర్ క్రైం సర్కిల్ ఇన్స్పెక్టర్**



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర)కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్‌లో డీన్, స్టూడెంట్ అఫైర్స్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగం సంయుక్తంగా కేయూ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన "సైబర్ సురక్ష: మొబైల్ రక్షణపై అవగాహన శిబిరం" కేయూ సెనేట్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేయూ క్యాంపస్ లోని అన్ని కాలేజీల నుండి 254 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఈ శిబిరంలో జరిగిన రెండు సెషన్ లలో సైబర్ క్రైం పోలీసు శాఖ, టెలికం విభాగాల నుండి అధికారులు విద్యార్తులకు సైబర్ నేరాల మీద అవగాహన కల్పించారని ప్రొ మామిడాల ఇస్తారి, డీన్ స్టూడెంట్ అఫైర్స్, డా బీ. రమ, కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ చరణ్ మాట్లాడుతూ, సైబర్ నేరాల నివారణలో ప్రభుత్వ పోర్టల్‌ల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తున్న నేషనల్ సైబర్ క్రైం పోర్టల్ ద్వారా సైబర్ మోసాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్‌లు, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, మహిళలు మరియు పిల్లలపై జరిగే సైబర్ నేరాలు వంటి వాటిని సులభంగా ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. ఈ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయడమే కాకుండా, ఫిర్యాదు స్థితిని తెలుసుకోవడం, అవసరమైన ఆధారాలు అప్‌లోడ్ చేయడం, సంబంధిత అధికారుల ద్వారా త్వరిత చర్యలు తీసుకునే విధంగా వ్యవస్థ రూపొందించబడిందని తెలిపారు. అలాగే సహయోగ్ పోర్టల్ ద్వారా దేశ పౌరుల కోసం సురక్షితమైన సైబర్ వాతావరణాన్ని ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని, సైబర్ నేరాల నివారణ, గుర్తింపు, దర్యాప్తు మరియు నేరస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సమర్ధవంతమైన ఫ్రేమ్‌వర్క్ మరియు ఎకోసిస్టమ్‌ను ఈ పోర్టల్ అందిస్తుందని చెప్పారు. ఈ వ్యవస్థ ద్వారా వివిధ శాఖల మధ్య సమన్వయం పెరిగి, సైబర్ నేరాలపై వేగవంతమైన చర్యలు సాధ్యమవుతాయని వారు వివరించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ సంచార్ సాథి, పోర్టల్‌లో అందుబాటులో ఉన్న చక్షు మరియు ఇతర సౌకర్యాల గురించి మాట్లాడుతూ, అనుమానాస్పద మోసాలను నివేదించడం, అనవసర వాణిజ్య సందేశాలు మరియు కాల్స్‌పై ఫిర్యాదు చేయడం, అనుమానాస్పద వెబ్ లింక్‌లను నివేదించడం, కోల్పోయిన లేదా దొంగిలించబడిన మొబైల్ హ్యాండ్‌సెట్‌ను బ్లాక్ చేయడం, తన పేరుతో ఎన్ని మొబైల్ కనెక్షన్లు ఉన్నాయో తెలుసుకోవడం, ఉపయోగిస్తున్న మొబైల్ హ్యాండ్‌సెట్ అసలైనదేనా కాదా అన్నది తెలుసుకోవడం, భారతీయ నంబర్‌తో వచ్చే అంతర్జాతీయ కాల్స్‌ను నివేదించడం వంటి అనేక ఉపయోగకరమైన సేవలు ఈ పోర్టల్ ద్వారా పొందవచ్చని తెలిపారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకుంటే సైబర్ మోసాల నుంచి తక్షణ రక్షణ పొందవచ్చని, ప్రతి పౌరుడు ఈ పోర్టల్‌లపై అవగాహన కలిగి ఉండటం ద్వారా సురక్షితమైన డిజిటల్ సమాజాన్ని నిర్మించవచ్చని వారు సూచించారు. వరంగల్ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 నుంచి 2026 ఫిబ్రవరి 9 వరకు మొత్తం 223 సైబర్ కేసులు నమోదై, రూ.36.91 కోట్ల నష్టం జరిగినట్లు తెలిపారు. ఇందులో 139 కేసుల ద్వారా రూ.2.66 కోట్లను బాధితులకు తిరిగి అందించగలిగామని, 95 మంది నిందితులను గుర్తించి 45 కేసుల్లో చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ గణాంకాలు సైబర్ నేరాల తీవ్రతను స్పష్టం చేస్తున్నాయని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ౖబర్ మోసాల నివారణలో అవగాహనే ప్రధాన ఆయుధం...డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం కు చెందిన డైరెక్టర్ రాఘవ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ సంపత్ లు సంచార్ సాథి, సైబర్ అవగాహన: సురక్షితమైన డిజిటల్ భారత్ నిర్మాణం అనే అంశంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీరు ప్రస్తుత సమాజంలో వేగంగా విస్తరిస్తున్న సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ స్కామ్ పేరుతో పోలీస్ లేదా ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ భయపెట్టి డబ్బులు వసూలు చేసే మోసాలు, అధిక లాభాలు వస్తాయని నమ్మించి ఇన్వెస్ట్‌మెంట్ మరియు ట్రేడింగ్ స్కామ్‌ల ద్వారా ప్రజలను మోసం చేయడం, వాట్సాప్ ద్వారా పంపించే మాలిషస్ ఏపీకే ఫైళ్ల ద్వారా మొబైల్ ఫోన్లలోని వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. అలాగే వీడియో కాల్‌ల ద్వారా వ్యక్తులను బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేసే సెక్స్టార్షన్ స్కామ్‌లు, ఇంటి నుంచే పని అంటూ లేదా లాటరీ గెలిచారని చెప్పి మోసాలు చేసే ఆన్‌లైన్ జాబ్ మరియు లాటరీ స్కామ్‌లపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఇలాంటి సైబర్ మోసాల నుంచి రక్షణ పొందాలంటే అనుమానాస్పద లింకులు, యాప్‌లను డౌన్‌లోడ్ చేయకూడదని, తెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా అధికారిక హెల్ప్‌లైన్‌లకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో డిజిటల్ భద్రతపై జాగ్రత్తను పెంచిందని నిర్వాహకులు తెలిపారు. డిజిటల్ మోసాలపై అప్రమత్తతే రక్షణ కవచం.....– కేయూ రిజిస్ట్రార్ ప్రొ రామచంద్రంఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం సువర్ణోత్సవ వేడుకల సందర్భంగా సమాజానికి ఉపయోగకరమైన ఈ తరహా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన డీన్, స్టూడెంట్ అఫైర్స్ కార్యాలయానికి మరియు కంప్యూటర్ సైన్స్ విభాగానికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ మన జీవితంలో విడదీయరాని భాగంగా మారిందని, విద్య, బ్యాంకింగ్, ఆరోగ్యం, సమాచార వ్యవహారాలు అన్నీ మొబైల్ ద్వారానే సాగుతున్నాయని పేర్కొన్నారు. అయితే ఈ సౌకర్యాలతో పాటు సైబర్ మోసాలు, ఆన్‌లైన్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, చిన్న నిర్లక్ష్యం కూడా వ్యక్తిగత సమాచారం మరియు ఆర్థిక భద్రతకు పెద్ద ప్రమాదంగా మారుతుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు సైబర్ భద్రతపై సరైన అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని, నేటి వర్క్‌షాప్ ద్వారా సైబర్ మోసాలను గుర్తించడం, మొబైల్‌ను సురక్షితంగా వినియోగించడం వంటి విలువైన అంశాలను విద్యార్థులు తెలుసుకుంటారని తెలిపారు. అనంతరం శిబిరంలో మాట్లాడిన వక్తలకు రిజిస్ట్రార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ డా రాధిక, కంప్యూటర్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా రమేష్ కుమార్, డా సి.ఎచ్. నీలిమా, డా సాలోని ఫాతిమా, గణిత శాస్త్ర ఆచార్యులు డా రాజ్ కుమార్, డా భారవీ శర్మ, కెమిస్ట్రీ విభాగం ఆచార్యులు డా మమత, డా సవిత జ్యోత్స్న, పీ.ఆర్.వో పృథ్వీ, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లతో కార్మిక వర్గానికి తీవ్ర నష్టం

**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి,,,**

**12న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి,,**

**సామాజిక ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, పిలుపు**



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర) కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. ఈరోజు కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమ్మెకు మద్దతుగా సామాజిక ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం రాంనగర్ సుందరయ్య భవన్ లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతనలి నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంద సంపత్ మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తేవడం ద్వారా కోట్లాదిమంది అట్టడుగు వర్గాల కార్మికుల గొంతులపై నరేంద్ర మోడీ ప్రభుత్వం కత్తి పెట్టిందని, లేబర్ కోడులు రద్దయ్యేంతవరకు జరిగే పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాసంఘాలు , కార్మిక, రైతు, కూలి సంఘాలు భాగస్వాములు కావాలన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 2019 సంవత్సరం నుండి అట్టడుగు వర్గాల కార్మికులను అణగదొక్కడానికి పెట్టుబడిదారులకి లాభాలు దోచిపెట్టడానికి, వారి దోపిడీని యదేచ్ఛగా కొనసాగించడానికి బ్రిటిష్ కాలంనుండి నేటి వరకు భారత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులన్నింటిని రద్దు చేసిందన్నారు. నాలుగు లేబర్ కోడులు కార్మికులకు జీవన హక్కుగా ఉన్న పని గంటల హక్కు సమ్మె హక్కు, సంఘం పెట్టుకునే హక్కు, కనీస వేతనం పొందే హక్కు వంటి మొదలైన హక్కులను తొలగిస్తుందన్నారు . కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కూడా భవిష్యత్తులో కనుమరుగయ్యే పరిస్థితి దాపురిస్తుందన్నారు. ఫిక్స్ డ్ అగ్రిమెంట్ కార్మికులు మాత్రమే మిగలనున్నారని యజమానుల ఇష్టా ఇష్టాలు కనుగునుగుణంగా కార్మికుల జీవితాలు ముడిపడి ఉండే విధంగా ఈ లేబర్ కోడ్ లు ఉన్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్మిక వర్గం సంఘటితం కాకుండా మతం కేంద్రంగా చట్టాలను రూపొందిస్తూ మనిషి విలువలను దిగజార్చుతున్నారని , గ్రామీణ ఉపాధి హామీ చట్టం యూపీఏ ప్రభుత్వ హయాంలో కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా ఏర్పడిందన్నారు. ఈ చట్టాన్ని నీరుగార్చడానికి కేంద్ర ప్రభుత్వం క్రమేపి బడ్జెట్ తగ్గిస్తూ పని దినాలు కుధిస్తూ ఈ పథకాన్ని రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని, గ్రామీణ ఉపాధి హామీ చట్టం దళితులు గిరిజనులు, పేదలకు ఒక వరం లాంటిదని, కరువులు, కరోనా వచ్చినప్పుడు ఈ పథకం వేలాదిమంది పేదల పొట్ట నింపి కాపాడిందన్నారు. 33 కోట్ల మందికి ఉపాధి చూపుతున్న ఈ చట్టాన్ని కార్పొరేట్ల ప్రయోజనాల కోసం విబిజి రాంజీ పేరుగా పెట్టి ఇది ఒక స్కీమ్ గా బిల్లు తెచ్చారని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గతంలో 90 శాతం నిధులు ఇచ్చే దాని స్థానంలో 60 శాతానికి తగ్గించుకొని, 10 శాతం బడ్జెట్ ఇస్తున్న రాష్ట్రాలపై 30 శాతం భారం పెంచిందన్నారు. తద్వారా రాష్ట్రాలు ఈ పథకాన్ని కొనసాగించలేవని ఫలింగా అట్టడుగు పేదల ఉపాధి హరించబడుతుందన్నారు. దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ,,,,,2025 విత్తన బిల్లు తెచ్చిన మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా విత్తనాల ఉత్పత్తి రాష్ట్రాల పరిధిలోనే ఉండేదని, దానిని కార్పొరేట్ శక్తులకు అప్పగించడం ద్వారా విత్తన రైతుల పొట్టలు కొట్టిందన్నారు. ఒకే ఒక పార్లమెంటు సమావేశంలో రైతులు గ్రామీణ పట్టణ పేదలపై ముప్పేట దాడి చేసిందని, విద్యుత్ సంస్కరణ చట్టం తెచ్చి ,విద్యుత్ సంస్థను ప్రైవేటుకు అప్పగిస్తుందని. విద్యుత్ ప్రైవేట్ పరమైతే ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీలు ఒద్దయి, విద్యుత్ చార్జీలు పెరిగి ప్రజలపై భారాలు పడతాయని, ప్రైవేట్ విద్యుత్ సంస్థలు పార్సనాలిక ప్రాంతాలు, అధిక ఆదాయాలు వచ్చే పట్టణ ప్రాంతాల వరకు మాత్రమే నాణ్యమైన విద్యుత్ అందిస్తారని, తక్కువ ఆదాయం వచ్చేగ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ సరిగా అందించకపోవడం వలన గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోతారని అందుకే నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సామాజిక శక్తులు ఫిబ్రవరి 12 నాటి సార్వత్రిక సమ్మెలో భాగస్వాములు కావాలని దళిత బహుజన ఫ్రంట్ ఆ సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లిగోసంగి సంఘం జిల్లా అధ్యక్షులు మంద మల్లేశం , కెవిపిఎస్ వ్యవస్థాపక సభ్యులు కారు ఉపేందర్, జిల్లా సహాయ కార్యదర్శి గబ్బెట రామ్ కుమార్, కార్మిక సంఘం నాయకులు మామిడి భద్రయ్య , ఐద్వ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, కులాంతర వివాహాల వేదిక జిల్లా నాయకులు ఇస్లావత్ రవీందర్, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ జంపాల రమేష్,, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నరేష్ మాట్లాడారు, రిటైర్డ్ టీచర్ కొమురయ్య, మారపాక అనిల్ , కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, జిల్లా నాయకులు , హర్షం రామ్ కి, మారుతి, కూడెపాక సదానందం, చందర్, సురేష్, సుభద్ర, భారతి, హుస్సేన్ బి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కేంద్రం తీసుకున్న చర్యలేంటి

**వివరాలు కోరిన ఎంపీ రఘురాం రెడ్డి**



ఖమ్మం, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర)దేశంలో విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల గుర్తింపు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఆధిక్య ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం లోక్‌సభలో ఈ అంశాలను ప్రస్తావిస్తూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. దీనికి కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. బాలికల కోసం ఈబీబీ ద్వారా అభివృద్ధి చర్యలుజిల్లాల స్థాయిలో కాకుండా మహిళల గ్రామీణ అక్షరాస్యత జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్న ప్రాంతాలను ఎడ్యుకేషన్ బ్యాక్వర్డ్ బ్లాక్స్ (ఈబీబీ)లుగా గుర్తించి అక్కడ విద్యా అభివృద్ధి చర్యలు అమలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. బాలికల విద్యకు ప్రాధాన్యం ఇస్తూ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా( కేజీబీవీ )లుఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 5,269 కేజీబీవీలు పనిచేస్తుండగా, వాటిలో 7.58 లక్షల మంది బాలికలు చదువుకుంటున్నారని తెలిపారు. ఇందులో గణనీయ సంఖ్యలో ఎస్సీ, ఎస్టీ బాలికలు ఉన్నట్లు వెల్లడించారు. లిప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా ఇలాఅలాగే ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం, బ్లాక్ ల ద్వారా వెనుకబడిన ప్రాంతాల్లో విద్యతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి వివరించారు.

## స్వస్త్ మహిళ స్వస్థ్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి -09 ( విజన్ ఆంధ్ర)ప్రారంభ దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే చికిత్స విజయవంతంగా పూర్తి చేసుకొని మెరుగైన జీవనం పొందవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో యువికెన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వస్త్ మహిళ స్వస్థ్ భారత్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించడం చాలా కీలకమని, ప్రాథమిక దశ దాటితే ఆరోగ్య పరిస్థితి విషమం అవుతుందని అన్నారు. కలెక్టరేట్ లో 30 సంవత్సరాలకు పైగా వయస్సు ఉన్న ప్రభుత్వ మహిళ అధికారులు, ఉద్యోగులకు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేసేందుకు క్యాంప్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారికి కలెక్టర్ సూచించారు. క్యాన్సర్ లేటుగా గుర్తించి చికిత్స పొంది మనం బ్రతికినప్పటికీ మన లైఫ్ స్టైల్ లో చాలా ఇబ్బందులు ఎదురవుతాయని కలెక్టర్ తెలిపారు. బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ యంత్రాలను అందించిన యువికెన్ ఫౌండేషన్ కు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ యంత్రం ద్వారా ఆరోగ్య మహిళ శిబిరాలలో మహిళలను స్క్రీన్ చేసి అనుమానితులుగా ఉన్న వారికి అవసరమైన నిర్ధారణ పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ వ్యాధిని గుర్తించిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. యువికెన్ ఫౌండేషన్ రీజినల్ మేనేజర్ డాక్టర్ షహనాజ్ భాను మాట్లాడుతూలి స్వస్త్ మహిళ స్వస్థ్ భారత్ లో భాగంగా గత ఒకటిన్నర సంవత్సరాలుగా దేశంలోని వివిధ ప్రాంతాలలో యువికెన్ ఫౌండేషన్ తరపున కేన్సర్ పై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలోని 4 పి.హెచ్.సి. ల పరిధిలో 14 వేల మంది మహిళలకు స్క్రీన్ చేసి 200 మంది అనుమానితులకు నిర్ధారణ పరీక్షలు చేస్తే ఇద్దరికీ బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ జరిగిందని అన్నారు. బ్రెస్ట్ కేన్సర్ ను చెక్ చేసే యంత్రాన్ని నేడు జిల్లా యంత్రాంగానికి అప్పగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. రామారావు, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ. డా. చందునాయక్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 'బ్రిటైమ్ లండన్'ను ఆవిష్కరించిన రమేశ్ వాచ్ కంపెనీ




హైదరాబాద్, ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర) : 1948 నుండి హైదరాబాద్‌లో విశ్వసనీయతను సంపాదించుకున్న ప్రతిష్టాత్మక వాచ్ సంస్థ రమేశ్ వాచ్ కంపెనీ, తన లగ్జరీ వాచ్ పోర్ట్‌ఫోలియోను విస్తరించుకుంటూ నగరంలో లండన్‌కు చెందిన ఆటోమేటిక్ వాచ్ బ్రాండ్ 'బ్రిటైమ్ లండన్'ను ప్రారంభించినట్లు రమేశ్ వాచ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్ చుగాని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంస్కృతి టైమ్ గ్రూప్ వ్యవస్థాపకుడు హిరెన్ మోర్బియా, మిస్ ఆటి లతో కలసి ఆయన మాట్లాడుతూ ఈ ప్రారంభంతో బ్రిటైమ్ లండన్ తెలంగాణ మార్కెట్‌లో, ముఖ్యంగా హైదరాబాద్‌లో అధికారికంగా అడుగుపెట్టిందని తెలిపారు. 2026 నాటికి మెకానికల్ ఖచ్చితత్వం, ఆధునిక బ్రిటిష్ డిజైన్‌కు ప్రసిద్ధి చెందిన బ్రిటైమ్ లండన్, పురుషుల కోసం రూపొందించిన ఆటోమేటిక్ వాచ్‌లలో ప్రత్యేకతను కలిగి ఉందని తెలిపారు.

### విస్తృతంగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం...

హుజురాబాద్ రూరల్, ఫిబ్రవరి 9 : హుజురాబాద్ మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా చివరి రోజు కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల న్యాయం చేస్తుందని, వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళుతుందని అన్నారు. తెలంగాణ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని, ప్రతి ఇంటికి సన్నబియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్సు లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజాదరణ పొందుతుందని అన్నారు.

## కేబుల్ చానళ్లపై కక్షపూరిత చర్యలు మానాలి ముట్టడికి పిలుపు

### 10 ఫిబ్రవరి 2026న మాసబ్ ట్యాంక్‌లో భారీ ధర్నా



సిద్దిపేట, 9 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర):తెలంగాణ రాష్ట్రంలో కేబుల్ చానళ్లను లక్ష్యంగా చేసుకుని రేవంత్ సర్కార్ కక్ష్య పూరితంగా వ్యవహరిస్తోందని, మీడియా స్వేచ్ఛను అణిచివేసే ప్రయత్నాలు తక్షణమే నిలిపివేయాలని కేబుల్ చానల్ ఓనర్స్ ఎంప్లాయిస్ జేఏసీ (జీూజ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 10, 2026 ఉదయం 11 గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని సమాచార పౌర సంబంధాల శాఖ (×ద్రూ=) కార్యాలయం వద్ద భారీ ధర్నా, ముట్టడిని జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది.ఈ నిరసనకు సంబంధించి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి ఎల్లయ్య మాట్లాడుతూ "కేబుల్ చానళ్లను నిర్వీర్యం చేయడం ద్వారా ప్రజల గొంతును నొక్కే ప్రయత్నం జరుగుతోంది. అక్రిడేషన్ పేరిట జర్నలిస్టులను బెదిరించడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే చర్య. ఇది మీడియాపై దాడే" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు అడిగిన కేబుల్ చానళ్లపై కావాలనే ఒత్తిళ్లు, అనవసర నిబంధనలు, అక్రిడేషన్ నిరాకరణ వంటి చర్యలు కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు."కేబుల్ చానల్ యజమానులు మాత్రమే కాదు, అక్కడ పనిచేసే ప్రతి జర్నలిస్ట్, కెమెరామెన్, టెక్నీషియన్, ఉద్యోగి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ పోరాటం వ్యక్తులది కాదు… మీడియా స్వేచ్ఛ కోసం" అని దేవులపల్లి ఎల్లయ్య స్పష్టం చేశారు.ఈ ధర్నాలో కేబుల్ చానల్ యజమానులు, ఉద్యోగులు, కేబుల్ రంగంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్ట్, అక్రిడేషన్ కోరుకునే వారందరూ తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు."ఇది రాజకీయాలకు అతీతమైన ఉద్యమం. నేడు కేబుల్ చానళ్లపై దాడి… రేపు ఏ మీడియాపైనా జరుగుతుంది. అందుకే అందరం ఒక్కటిగా నిలబడాలి" అని ఆయన పిలుపునిచ్చారు.జేఏసీ నేతలు హెచ్చరిస్తూ ప్రభుత్వ వైఖరి మారకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే దీక్షలు, రోడ్ రోకోలు, రాష్ట్ర బంద్‌కూ వెనుకాడబోమని స్పష్టం చేశారు.మీడియా గొంతును నొక్కే ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఈ ధర్నా చరిత్రాత్మకంగా మారబోతోందని జేఏసీ నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.

## శ్రీశైల దేవస్థానం (8) నుండి (16) తేదీ వరకూ ఉచిత బస్సు సదుపాయం

శ్రీశైలం ( విజన్ ఆంధ్ర) మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు క్షేత్రానికి చేరుకుంటున్నారు.భక్తులు సౌకర్యార్థం వారు దిగినచోటు నుంచి ఆయా ప్రదేశాలు వెళ్ళేందుకు దేవస్థానం ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పించింది. ఈ బస్సులు కైలాసద్వారం నుండి శ్రీశైలం వరకు నడపబడుతున్నాయి. అదేవిధంగా నందిగుడి సర్కిల్ నుంచి ప్రారంభమై గణేశసదన్, సెంట్రల్ పార్కింగ్, విభూతిమఠం జంక్షన్,మల్లమ్మకన్నీరు,శివాజీస్ఫూర్తికేంద్రం,రుద్రాపార్కు,సిద్ధరామప్పకొలను, పాతాళగంగరోడ్డు, ప్రైవేటు సత్రాల మీదుగా మరల నందిగుడి సర్కిల్‌కు చేరుకుంటాయి. కాగా భక్తులరద్దీని (8) అఖ నాలుగు బస్సులు నడపబడుతున్నాయి. (9) వరకు కూడా నాలుగు బస్సులను నడపడం జరుగుతుంది అదేవిధంగా ఈ నెల 10 మరియు 11 తేదీలలో రోజుకు ఎనిమిది బస్సులు నడపబడుతాయి అలాగే 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు రోజుకు 10 బస్సులను నడపడం జరుగుతుంది.

## ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం మున్సిపల్ పరిధిలో ఓటరు కానీ వ్యక్తులు ఉండరాదు

### జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 8 (విజన్ ఆంధ్ర)మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం సంబంధిత మున్సిపల్ పరిధిలో ఓటర్లు కాని వ్యక్తులు ఎవరూ ఉండరాదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ఎన్నికల నిబంధనల ప్రకారం, ప్రచార గడువు ముగిసిన తర్వాత ఇతర ప్రాంతాలకు చెందిన రాజకీయ కార్యకర్తలు, మద్దతుదారులు, ప్రచారకులు మున్సిపల్ పరిధిని తక్షణమే విడిచి వెళ్లాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా కొనసాగితే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురి చేసే చర్యలు, డబ్బు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం వంటి అక్రమ కార్యకలాపాలపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ తరహా చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అలాగే, శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న రౌడీ షీటర్లు, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.ఎన్నికల నియమావళి ప్రకారం, ప్రచార గడువు ముగిసిన తర్వాత సామాజిక మాధ్యమాల ద్వారా ఎన్నికల ప్రచారం పూర్తిగా నిషేధించబడిందని, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లపై కూడా నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు.ప్రజలు స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికలు నిర్వహించడమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి, పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కుమ్మరులను ప్రజాప్రతినిధులుగా గెలిపించాలని

### కుమ్మర్ల సంఘం మాజీ గౌరవ అధ్యక్షుడు కోడూరు చంద్రయ్య



జన్నారం, ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర) : కుమ్మరు లను ప్రజాప్రతినిధులగా గెలిపించాలని కుమ్మర్ల సంఘం రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షుడు కోడూరు చంద్రయ్య అన్నారు. సోమవారం రోజున జన్నారంమండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లా డుతూ తెలంగాణలో కుమారులు 78 ఏళ్లుగా మన ఎమ్మెల్యేగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా ప్రత్యక్షంగా ఎన్నికలలో గెలిచిన సందర్భాలు లేవని కుమ్మరి కులస్తులో భారీగా డబ్బు సంపాదించి కోట్ల రూ పాయలు ఖర్చు పెట్టే స్థితిలో లేనందున అసెంబ్లీ పార్లమెంట్లలో అడుగుపెట్టలేకపోతున్నారని అన్నా రు.ఈ విధంగా కుమ్మర కులస్తులే కాకుండా అనేక కులాల వారు ప్రజాప్రతినిధులుగా గెలిచి అసెంబ్లీ పార్లమెంటులలో అడుగు పెట్టని కులాల వారిని అన్ని కులాల వారు ఆదరించి రాజకీయంగా అవ కాశం కల్పించాలని రేపు జరగబోతున్న మున్సిపల్ , కార్పొరేషన్ ఎన్నికలలో కౌన్సిలర్లుగా కార్పొరేట ర్లుగా గెలిపించాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్రం తరఫున కోరుతున్నా మని అన్నారు. సమ సమాజ నిర్మాణం జరగటాని కి ఇది ఒక అవకాశంగా తీసుకోని కులాల మధ్య ఐక్యత ఏర్పడాలి అప్పుడే మన సమాజం బాగుప డుతుంది లేకుంటే కొన్ని కులాల వారికి మనల్ని శాసించే అవకాశం ఇచ్చినట్లు అవుతుందని దయ చేసి కుమ్మరి కులస్తులను కార్పోరేటర్లుగా కౌన్సిల ర్లుగా గెలిపించాలని కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి -09:(విజన్ ఆంధ్ర)ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారుకలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారుకూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామ సర్పంచ్ భవిత, గ్రామంలో ప్రజల నివాసాలకు దగ్గరలో ప్రజలకు హాని కలిగించే విధంగా బాయిలర్ రైస్ మిల్లులను ఏర్పాటు చేస్తున్నారని, దీనిని నిలిపి వేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన వి. శంకర్ నకిలి, కల్తీ కలుపు మందు వల్ల పంట నష్టం వచ్చిందని, కల్తి కలుపు మందు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఖమ్మం అర్బన్ మండలం 14వ డివిజన్ కు చెందిన మహ్మద్ మహబూబ్ అలీ వెలుగు మట్ల రెవెన్యూ సర్వే నెంబర్ 95 లో అక్రమంగా ఆక్రమించిన భూమి, దానికి సంబంధించి పొందిన ఫేక్ పట్టా పాస్ పుస్తకంపై దర్యాప్తు చేసి రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం శ్రీరామ్ నగర్ కు చెందిన కే. చక్రపాణి తనకు 2016 నుంచి 2019 వరకు దివ్యాంగుల పెన్షన్ వచ్చిందని, తనకు ఆగిపోయిన దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షరైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు జరిగే అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్



హైదరాబాద్(9)విజన్ ఆంధ్రఎన్నికలు జరిగే మున్సిపల్ కార్పోరేషన్లలో అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని, మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, రెండున్నర సంవత్సరాల నుండి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న కొంతమంది కళ్ళు ఉంది చూడలేని కబోదులకు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో చేసిన అభివృద్ధి లిస్టు చేంతాడంత ఉందని, రెండు సంవత్సరాలలో 70 వేల ఉద్యోగాలు కల్పించడం, హాస్టల్ గురుకుల విద్యార్థుల మెస్ చార్జీలు 40% పెంచడం కాస్మోటిక్ చార్జీలలో 200% పెంచడం లాంటివి కాకుండా, 25వేల కోట్లతో 100 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మాణం కొనసాగుతుందని, వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు అల్పాహారం అందించాలని ముఖ్యమంత్రి సంకల్పంగా తీసుకున్నారని, 25.3 లక్షలమంది రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధి కోసం 17,442 కోట్లు ఖర్చు చేశామని భారత రాష్ట్ర సమితికి, భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లేనని అభివృద్ధి సంక్షేమం అందిస్తున్న కాంగ్రెస్ కు పట్టం కట్టాలని అభిప్రాయానికి ఓటర్లు వచ్చారని, ఆదిలాబాద్ నుండి గద్వాల, పరిగి నుంచి కోదాడ వరకు కాంగ్రెస్ ను గెలిచి తీరుతుందని స్పష్టత ఓటర్లలో ఉంది అన్నారు. ఒక పది సంవత్సరాలు కుటుంబ పాలనలో నలిగిన ప్రజలు ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజాపాలన నడుస్తుందన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రజలు ఉన్నారని, దేశంలోనే మొట్టమొదటిసారి కులగణన చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ముఖ్యంగా తాను ఇన్చార్జిగా ఉన్న హుజూర్ నగర్ ప్రాంతం మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని దక్కించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు, తమ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వమని గత ప్రభుత్వం చేసిన నిర్వాకంతోనే రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని, ప్రజాపాలన ప్రభుత్వంలో రైతాంగం పేద ప్రజలు నిరుద్యోగులు సంతోషంగా ఉంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని ఎవరు ఎన్ని విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీ అదరదు, బెదరదు, అన్నారు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిలో సహకరించక పోయిన తల తాకట్టు పెట్టి అయినా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్న ఘనత మా ముఖ్యమంత్రి కే దక్కుతుందని అందుకే ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి హస్తానికి సమస్త సహకారం అందించాలని నూతి శ్రీకాంత్ గౌడ్ కోరారు.

## బుచ్చిగూడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

### శిబిరంలో సేవలందించిన వివ హాస్పిటల్ డాక్టర్లు మరియు సిబ్బంది





రంగారెడ్డి బ్యూరో,ఫిబ్రవరి 08(విజన్ ఆంధ్ర):పౌల్ట్రీ రంగ ప్రముఖులు ఎంపీ శేషయ్య వర్ధంతి సందర్భంగా బుచ్చిగూడ గ్రామం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఈరోజు కమ్మ సమైక్య వేదిక ఆధ్వర్యంలో, సమైక్య వేదిక అధ్యక్షులు మన్నవ సాంబశివరావు సహకారంతో , స్థానిక వివ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ వి శ్రీనివాస్ , గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రేష్ట, డాక్టర్ శ్వేత మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొని సుమారు 150 మందికి పైగా గ్రామస్తులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. అంతకుముందు సమైక్య వేదిక అధ్యక్షులు మన్నవ సాంబశివరావు మరియు సమైక్య వేదిక సభ్యులు, పౌల్ట్రీ రైతులు ఎంపీ శేషయ్య నగర్ లోని కమ్యూనిటీ హాల్ వద్ద శేషయ్య గారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం బుచ్చిగూడ గ్రామంలోని ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మల్లేష్ గౌడ్ గారు, డిప్యూటీ సర్పంచ్ చీపిరి మహేష్ యాదవ్ ,కావలి శ్రీనివాస్ ,గణేష్ యాదవ్, బి నరసింహ,భాస్కర్ రెడ్డి, కృష్ణవేణి ,కమలమ్మ, లలిత, జి నరేందర్ రెడ్డి, కే కృష్ణ యాదవ్ మరియు సమైక్య వేదిక ఉపాధ్యక్షులు మదమంచి ఆనందరావు, కాపా రామారావు, వైకుంఠ సాంబశివరావు , ప్రధాన కార్యదర్శి మాకినేని వెంకటనారాయణ మరియు నువ్వుల శ్రీనివాసరావు, మన్నవ హనుమంతరావు, కాటూరి సీతారామారావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధి ప్రధాత పూదరి సునీత ప్రభాకర్

### 39 వ డివిజన్ లో కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి విజయం ఖాయం



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 09,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 39 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న పూదరి సునీత ప్రభాకర్ కు డివిజన్ లోని వివిధ వార్డుల్లో ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారు. గత వారం రోజులుగా చేపడుతున్న ప్రచారంలో అధికార కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారు. డివిజన్ లో రెండు పర్యాయలు వీరు కౌన్సిలర్ గా కొనసాగారు. వార్డుల్లో ఎలాంటి సమస్యలున్న పరిష్కరించేంతవరకు పట్టువిడవరు. అందుకే వీరిని అభివృద్ధి ప్రధాత అని వార్డు ప్రజలు పిలుస్తారు. కట్ట పోచమ్మ చెరువు వద్ద నాగదేవత ఆలయం,మైసమ్మ ఆలయం తోపాటు ప్రతి ఏడాది సంక్రాతి కి ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ ఆధ్యాత్మికం పెంపోందిస్తున్నారు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నెత్రుత్వంలో అనేక సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి అందిస్తున్నారు.ఎన్నో ఏళ్లుగా ఈ డివిజన్ సమస్యలతో కొట్టు మిట్టడుతుండేది,ఇప్పుడు ఎక్కడ చుసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనపడుతుంది. మరికొన్ని సమస్యలు ఉన్నప్పటికీ గెలిచిన తర్వాత పూర్తి చేస్తామని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. చేతి గుర్తుకు ఓటేయ్యండి అభివృద్ధి కి పట్టం కట్టండి అని కోరుతున్నారు.

## కార్పొరేట్ వైద్య వృత్తిలో తులసి మొక్క డాక్టర్ ఆలేటి

### వైద్య సహాయంతో మానవత్వం చాటుకుంటున్న డాక్టర్ శ్రీనివాస్



విజన్ ఆంధ్ర హైదరాబాద్(9)నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం అంబర్పేట గ్రామానికి చెందిన, తోట భాను ప్రకాష్ కొంతకాలం క్రితం దురదృష్టవ శాత్తు ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదానికి గురవడం జరిగింది, పరిస్థితి విషమంగా ఉండి హైదరాబాదులో ఒక కార్పొరేట్ హాస్పిటల్ లో చేరగా, ఆ హాస్పిటల్ వారు వైద్య సేవలు అందిస్తున్నట్టు నమ్మ బలుకుతూ వీరిని నిలువు దోపిడీ చేస్తూ కాలం వెళ్లదీశారు, ఎంతో ఖర్చు చేసుకున్న బాధితుల కుటుంబ సభ్యులు దిక్కుతోచని పరిస్థితుల్లో, నాగోల్ లో ఉన్నటువంటి పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ ను సంప్రదించగా, డాక్టర్ శ్రీనివాస్ వెంటనే స్పందించి తన ఆసుపత్రిలో చేర్చుకొని రెండు నెలలు అతనికి వైద్యం అందించి తిరిగి కోలుకునేలా సహాయం అందించారు, వీరి ఆర్థిక పరిస్థితిని గమనించిన డాక్టర్ శ్రీనివాస్ తన మానవత్వాన్ని చాటుకుంటూ వీరిపై ఆర్థిక భారం మోపకుండా, అతి తక్కువ ఖర్చుతో కోలుకునేలా చేసి ఇంటికి పంపించారు, ఈ సందర్భంగా బాధితుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ. డాక్టర్ ఆలేటి శ్రీను మంచి వ్యక్తిత్వం కలవారని. తనలాంటి ఎంతో మందికి వైద్య సహాయంతో ఆర్థిక భారం పడకుండా చేస్తున్నారని, డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ మానవత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

## "వడ్లమాని"కి ఎస్వీ యూనివర్సిటీ డాక్టరేట్




ఖమ్మం, పెద్దవయి (తొమ్మిది విజన్ ఆంధ్ర)ఖమ్మం నగర వాసి వడ్లమాని మారుతి సుబ్రహ్మణ్యంకు ఉత్తర ప్రదేశ్ లోని ఎస్వీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ఉత్తర ప్రదేశ్ గజ్రౌలలోని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం 11వ స్నాతకోత్సవం సందర్భంగా వడ్లమానికి ఈ పురస్కారాన్ని ప్రధానం చేశారు. యూనివర్సిటీ కులపతి సుధీర్ గిరి, నాసా శాస్త్రవేత్త డిఎస్ చౌహాన్ చేతుల మీదుగా వడ్లమాని ఈ డాక్టరేట్ ను అందుకున్నారు. "డిజైన్ అండ్ ఎనాలిసిస్ ఆఫ్ ఫాల్ట్ టాలరెన్స్ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్" విభాగంలో సుబ్రహ్మణ్యం పీహెచ్డీ పూర్తి చేశారు. ఖమ్మం శ్రీ కవిత కళాశాలలో ఎంటెక్ పూర్తి చేసిన ఆయన యూపీలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో 2017 నుంచి 2025 వరకు పీహెచ్డీ పూర్తి చేశారు. ప్రస్తుతం కోదాడ అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో సహాయ ఆచార్యుడిగా పని చేస్తున్నారు. వడ్లమాని సుబ్రహ్మణ్యం తండ్రి వడ్లమాని లక్ష్మి నారాయణ అవధానిగా ఖ్యాతి గడించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వేద పండితుడైన తండ్రి బాటలో నడిచిన మారుతి సుబ్రమణ్యం వేద విద్యతో పాటు సాంకేతిక విద్యలోనూ రాణించి గౌరవ డాక్టరేట్ పొందారు. యజ్ఞ యాగాదులు, వేద క్రతువులతో వేద విద్యలో కొనసాగుతున్న ఆయన అత్యున్నత సాంకేతిక విద్యలో డాక్టరేట్ పొందడం విశేషం. మూడు దశాబ్దాల కాలంగా వేద విద్యలో అనేక యజ్ఞ యాగాలు, క్రతువులు నిర్వహిస్తున్న మారుతి సుబ్రమణ్యం గడిచిన 20 సంవత్సరాలుగా సాంకేతిక విద్యలో రాణిస్తూ ఎస్వీ యూనివర్సిటీ కులపతితో పాటు నాసా శాస్త్రవేత్త చేతుల మీదుగా డాక్టరేట్ పొందడం ఖమ్మం జిల్లాలోని వేద పండితులు గర్వించదగిన విషయం. ప్రొఫెసర్ పీకే భారతి డాక్టర్ ఎం రుద్రకుమార్ దిశా నిర్దేశంతో తాను డాక్టరేట్ సాధించగలిగానని మారుతి సుబ్రహ్మణ్యం చెబుతున్నారు. భవిష్యత్తులో పోస్ట్ డాక్టరేట్ లక్ష్యంగా తన సాంకేతిక విద్యను ముందుకు సాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. వడ్లమానికి డాక్టరేట్ పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ కుమార్, వైస్ ఛైర్మెన్ జయపాల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భూపతి రావు, పాండురంగ ప్రసాద్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## 11న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సెలవు

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో గల అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, విద్యా సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు.హౌపోలింగ్ నిర్వహణ కోసం ఉపయోగించే అన్ని ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలు, ఇతర భవనాలకు ఈ నెల 10, 11 తేదీలలో స్థానిక సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేసిన సంస్థలకు ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు నోటిఫై చేయబడిన ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, ఆయా సంస్థలలో పని చేసే ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా స్థానిక సెలవు ప్రకటించడం తెలిపారు.

# కామారెడ్డి పట్టణ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అడ్వైజర్ మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 (విజన్ఆంధ్ర)కామారెడ్డి పట్టణ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అడ్వైజర్ మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆదివారం హౌసింగ్ బోర్డ్ కాలనీలో కార్నర్ మీటింగ్లో ఆయన ప్రసంగించారు. హౌసింగ్ బోర్డ్, జి వి ఆర్ కాలనీలో నీరు వచ్చి ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు రాని నాయకులు మున్సిపల్ ఎన్నికలు రాగానే రావడంపై ప్రతిపక్షాలను విమర్శించారు. 8వ వార్డు అభివృద్ధి కావాలంటే గంప ప్రసాద్ ను గెలిపించాలను, 8 వ వార్డు ప్రజల కోరిక మేరకు రేషన్ షాప్ ఏర్పాటు చేస్తానని సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గంప ప్రసాద్ తో కలిసి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కామారెడ్డి లో వరదలువచ్చిన సమయంలో రానీ నాయకులు ఎన్నికలు రాగానే రావడం ఏంటని ప్రతిపక్షాలను విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని గుర్తు చేశారు,వరద సమస్యల నివారణకు 8 కోట్ల రూపాయలు కేటాయించాను,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో కామారెడ్డి అభివృద్ధికి పాటుపడతానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 8 వ వార్డు లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ 8వ వార్డు అభివృద్ధి జరగాలంటే గంప ప్రసాద్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని



ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 8వ వార్డు అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మేనిఫెస్టోను అమలుపరిచే బాధ్యత నాదని గంప ప్రసాద్ ను గెలిపించే బాధ్యత 8వ వార్డు ప్రజల పైననే ఉందని అన్నారు. వరదల సమయంలో కాంగ్రెస్ పార్టీ ముందుండి సహాయ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందని,నాడు ఎక్కడ కనబడని బిజెపి,టీఆర్ఎస్ నాయకులు ఈ రోజు ఓటు వేయమని మీ దగ్గరకు వస్తున్నారని ఏం మొహం పెట్టుకొని ఓటు వేయమని అడుగుతున్నారని అలాంటి వారిని నిలదీయాలని అన్నారు. 94 మంది వరద బాధితులకు సహాయాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. వార్డు ప్రజల కోరిక మేరకు రేషన్ షాపు దూర ప్రాంతంలో ఉందని ఈ ప్రాంతంలోని రేషన్ షాపును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా వెంటనే సానుకూలంగా స్పందించి ఆ విషయాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది గంప ప్రసాద్ గెలిచిన వెంటనే షాపును జి ఆర్ కాలనీ,కౌండిన్య కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ మూడు ప్రాంతాల ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్చడం జరుగుతుందని అన్నారు. 8వ వార్డులో నిధులు కావాలన్నా,అభివృద్ధి జరగాలన్న అది కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,షబ్బీర్ ఆలీ,కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాలనీ ప్రజలు ఒక అడుగు అభివృద్ధికి ముందుకు వస్తే నాలుగు అడుగులు నడుస్తానని గంప ప్రసాద్ ను గెలిపించి వార్డు అభివృద్ధి పరుచుకోవాలని ప్రజలకు తెలియజేశారు. బిజెపి,టిఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యర్థులకు ఓటు వేసి వృధా చేసుకోవద్దని మూడు సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని నిధులు కావాలంటే కాంగ్రెన్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి అభివృద్ధి కోసం 200 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని అందులో నుండి 8 వ వార్డు అభివృద్ధి కోసం కావలసిన విధులను విడుదల చేస్తానని కులం పేరుతో,మతం పేరుతో రాజకీయాలు మానుకొని అభివృద్ధికే పట్టం కట్టాలని సూచించారు. యువకుడు సేవా తత్పరుడైన గంప ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి 8వ వార్డును కామారెడ్డి జిల్లా కేంద్రంలోనే అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెన్ పార్టీ నాయకులు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో 8వ వార్డు అభ్యర్థి గంప ప్రసాద్, సీనియర్ నాయకులు ఇలియాస్, రాజు, నిట్టు కృష్ణమోహన్, పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది అహంకారానికి ఆత్మీయతకి పోటీ

## ఎర్ర జెండానే పేదలకు అండ మేయర్ పీఠం మనదే కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9( విజన్ ఆంధ్ర)కొత్తగూడెం : ఇది అహంకారానికి ఆత్మీయతకి మధ్య జరుగుతున్న పోటీ అని ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకొని ఆత్మ గౌరవాన్ని నిలుపుకుందామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగాసోమవారం రామవరంలోని ఆరు డివిజన్లు బర్మా క్యాంపు ఫ్యూన్స్ బస్తి ఏ-పవర్ హౌస్ బస్తీ గంగా బిషన్ బస్తీలో రోడ్ షోలు కార్నర్ మీటింగులు నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఎర్రజెండాది ఏముందిలే అంటూ అవాకులు చవాకులు పేలుతున్న వాళ్లు సిపిఐకి అందుతున్న ఆదరణను చూసి ఎందుకు హైరానా పడుతున్నారని అన్నారు. పాల్వంచ మొదలుకొని కొత్తగూడెం. సుజాతనగర్ వరకు ఉన్న కార్పొరేషన్ 60 డివిజన్లు ఎరుపు పసుపు రంగుల జెండాలతో రెపరెపలాడుతున్నాయని చెప్పారు. కార్పొరేషన్ కాకుండా చాలామంది అడ్డుకునేందుకు కుట్రలు పన్నారని కానీ వారి ప్రయత్నాలను పటాపంచలు చేస్తూ ప్రభుత్వంతో కొట్లాడి కార్పొరేషన్ను ఏర్పాటు చేసుకున్నామని తద్వారా ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందనుందన్నారు. రాబోయే రోజుల్లో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో మార్పులు చోటు చేసుకుంటాయని, పారిశ్రామిక, విద్య, వైద్యరంగాలు మరింత అభివృద్ధి సాధిస్తాయని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి పెద్ద ఎత్తున నిధులను సమీకరించి నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి కొనసాగిస్తున్నామని, మారుమూల ప్రాంతాల్లో సైతం మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని, ఎర్త్ యూనివర్సిటీ తీసుకొచ్చామని, ఈ యూనివర్సిటీలో చదువుకునేందుకు దేశ విదేశాల నుండి విద్యార్థులు శాస్త్రవేత్తలు తరలి రాబోతున్నారని తెలిపారు. సింగరేణి సౌజన్యంతో బస్టాండ్ ఏరియాలో రోడ్ల వెడల్పుతో పాటు నూతన బస్టాండ్ నిర్మాణానికి నిధులు తీసుకొస్తున్నామని సింగరేణి కార్మిక సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసి కార్మికుల శ్రేయస్సుకు ఎర్ర జెండా పాటు పడుతుందని తెలిపారు. పేదలు బడుగు బలహీన వర్గాల కోసం కార్మికులు కర్షకులు చేతివృత్తిదారుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి స్వార్థం లేకుండా కేవలం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. పేదలకు అండగా ఉండేది ఎర్రజెండానే అని ఈ వందేళ్ళ కాలంలో అది నిరూపితమైందని తెలిపారు. ప్రజా ఆశీర్వాదమే మనకు బలమని. కంకి కొడవలి గుర్తుకు ఓటేసి సిపిఐ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా సుపరిపాలనను స్వాగతించినట్లు అవుతుందని అన్నారు. కార్పొరేషన్ వ్యాప్తంగా చక్కటి ఫలితాలు రానున్నాయని, మేయర్ పీఠం మనదే అని చెప్పారు.

# కౌంటింగ్ ప్రక్రియను సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర) కొత్తగూడెం: 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు గాను మైక్రో అబ్జర్వర్లు ఆర్వోలు ఏఆర్వోలు కౌంటింగ్ సూపర్వైజర్లు కౌంటింగ్ అసిస్టెంట్లకు ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ పాల్గొని కౌంటింగ్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ సమయంలో ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ చిన్న తప్పిదానికైనా అవకాశం లేకుండా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు అసిస్టెంట్ సూపర్వైజర్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి తమ బాధ్యతలను అత్యంత జాగ్రత్తగా సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో చట్టబద్ధంగా సమర్థవంతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత కౌంటింగ్ సిబ్బందిపై ఉందని తెలిపారు. అలాగే ఓట్ల లెక్కింపు సమయంలో పూర్తి నిష్పక్షపాతత్వం పారదర్శకతతో పాటు ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా పాటించడం అత్యంత అవసరమని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన




మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ తమ విధులను నిబద్ధతతో బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. శిక్షణ సందర్భంగా ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ పాల్గొని ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు విధి విధానాలు చెక్ లిస్టులు వివిధ ఫారాలు లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు లోపాలు తలెత్తకుండా పాటించాల్సిన అంశాలను సవివరంగా వివరించి కౌంటింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమయం వృథా చేయకుండా చదువు పై దృష్టి కేంద్రీకరించాలి

## --- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర పదో తరగతి లో మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళిక ప్రకారం సమయం వృధా చేయకుండా కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ఈ రోజు నుంచి పరీక్షలు ముగిసే వరకు ఒక్కో నిముషం విద్యార్థులకు ఎంతో విలువైందని ఆమె తెలిపారు. జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ/జిల్లా వెనకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లాలోని వసతి గృహాల పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షలపై ప్రేరణ అవగాహన తరగతులను ఏర్పాటు చేశారు. ఈ ప్రేరణ తరగతులకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షల గురించి ఒత్తిడికి గురైతే ఫలితాలపై ప్రభావం పడుతుందని, ఎలాంటి ట్రేస్ పెట్టుకోవద్దన్నారు. ఈ ప్రేరణా తరగతులలో సబ్జెక్టుల వారిగా నిష్ణాతులైన ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను శ్రద్ధగా విని, కార్యచరణ ప్రణాళిక ను రూపొందించుకుని పరీక్షలకు సిద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుంచి అన్ని సహాయ సహకారాలు ఉంటాయని ఆమె భరోసా ఇచ్చారు. గతేడాది కంటే పదిలో ఈ సారి ఉత్తీర్ణత శాతం పెరగాలని, అందుకోసం విద్యార్థులు ఇప్పటి నుంచే కష్టపడి చదివితే అనుకున్న ర్యాంకు వస్తుందన్నారు. పది లో మీరు మంచి ఫలితాలు సాధిస్తే.. తల్లిదండ్రులు, గురువులు, చదివిన పాఠశాల, పుట్టిన ఊరికి మంచి పేరు తెచ్చిన వారు అవుతారని అన్నారు. ఫలితాల తర్వాత ర్యాంకు సాధించిన విద్యార్థులకు మళ్ళీ ఇక్కడే అభినందన సభ నిర్వహించుకుందామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, షెడ్యూల్ కులాల అభివృద్ధి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లాలోని వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# 14వ వార్డులో హోరెత్తిన ఎన్నికల ప్రచారం

## బచ్చులి నరసింహకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు!



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర):మున్సిపల్ ఎన్నికల వేళ 14వ వార్డు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. వార్డు అభ్యర్థి బచ్చులి నరసింహ చేపట్టిన ఎన్నికల ప్రచారం ప్రజల నీరాజనాలతో హోరెత్తింది. "అణువణువు తెలుసు.. అభివృద్ధి చేసి చూపిస్తా" అనే నినాదంతో ఆయన వార్డులో దూసుకుపోతున్నారు. ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా 'జబర్దస్త్ కొమురక్క'?నరసింహకు మద్దతుగా ప్రముఖ హాస్య నటి జబర్దస్త్ కొమురక్క ప్రచారంలో పాల్గొనడంతో 14వ వార్డు వీధులు మారుమోగిపోయాయి. ఆమె తనదైన శైలిలో ప్రజలను పలకరిస్తూ, బచ్చులి నరసింహను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కొమురక్క రాకతో ప్రచార పర్వం పండుగ వాతావరణాన్ని తలపించింది. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దు : అంజయ్య యాదవ్ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే తప్పుడు హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలను హెచ్చరించారు. బచ్చులి నరసింహ వంటి ప్రజా సేవకుడిని గెలిపించుకుంటేనే వార్డు మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హ్యాట్రిక్ విజయం దిశగా నరసింహ ప్రచారం సందర్భంగా బచ్చులి నరసింహ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు:'నాకు తెలిసింది కేవలం ప్రజాసేవ మాత్రమే. వార్డు సమస్యలపై నాకు పూర్తి అవగాహన ఉంది. ?ప్రజల ఆశీస్సులతో ఈసారి హ్యాట్రిక్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ?ప్రత్యర్థి అభ్యర్థికి డిపాజిట్ కూడా దక్కని రీతిలో తన విజయం ఉండబోతుందని ఆయన జోస్యం చెప్పారు. ?వార్డులోని ప్రతి గల్లీలో నరసింహకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతుండటం చూస్తుంటే, ఆయన విజయం నల్లేరు మీద నడకేనని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# పోలింగ్ రోజున పబ్లిక్ హాలిడే

## పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలపై నిషేధం పోలింగ్, కౌంటింగ్, మద్యం దుకాణాలు మూసివేయాలి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ జిల్లా ప్రతినిధి 09 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న పరిధిలో సోమవారం (ఫిబ్రవరి 09వ తేదీ) సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్




ముగిసేంత వరకు మద్యం షాపులను మూసివేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈ నెల 13న కూడా మద్యం దుకాణాలు మూసివేయాలని, కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రై డే అమలు లో ఉంటుందని తెలిపారు. ఈ నెల 10, 11 తేదీల్లో ( పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు) సెలవు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాలుగా ఉన్న విద్యా సంస్థలు, కార్యాలయాలకు ఈ సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కార్పొరేషన్లు, సంస్థల ఉద్యోగులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున (ఈ నెల 11న) సెలవు వర్తిస్తుందని కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జయశంకర్ భూపాలపల్లి, 9 ఫిబ్రవరి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పొనగండ్ల గ్రామానికి చెందిన చిన్నారిపై జరిగిన అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురి చేసిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం ఉదయం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని మరియు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు.

# స్వామివారిని దర్శించుకున్న ఏసీపి

కమాన్ పూర్ ఫిబ్రవరి 9. : కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరహాస్వామిని మంచిర్యాల జిల్లా జైపూర్ ఏసిపి ఆరే వెంకటేశ్వర్లు సోమవారం సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆల య పూజారులు స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం చేయించి అర్చన చేయించా రు. స్వామి వారి వద్ద ఆయన ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతపండు మధు, మట్ట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖగోళ శాస్త్రం (ఆస్ట్రానమీ) విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందిస్తుంది

## -- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ --కేజీబీవీలకు టెలిస్కోపుల పంపిణీ --సైన్స్ ఉపాధ్యాయుల ఓరియంటేషన్

నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర సైన్స్ బోధన పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, పరిశీలన అలవాటు పెంచేలా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ప్రత్యక్ష అనుభవంతో నేర్చుకునే విద్యే విద్యార్థుల ఆలోచనా శక్తిని పెంచుతుందని ప్రేరణాత్మకంగా తెలిపారు. ప్రత్యేకంగా ఖగోళ శాస్త్రం (ఆస్ట్రానమీ) విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (ఖ+దీఎం) పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయుల కోసం సోమవారం జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. విద్యార్థులకు ప్రాయోగకంగా సైన్స్ నేర్పే దిశగా ఒక కీలక అడుగులో భాగంగా ఐసిఐసిఐ బ్యాంకు సౌజన్యంతో జిల్లా కలెక్టర్ నిధుల ద్వారా నారాయణపేట జిల్లాలోని 11 కేజీబీవీ పాఠశాలలకు టెలిస్కోపులను జిల్లా కలెక్టర్ స్వయంగా పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఈ టెలిస్కోపుల ద్వారా విద్యార్థులు చంద్రుడు, గ్రహాలు, నక్షత్రాలను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం పొందనున్నారనీ, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆసక్తి, పరిశీలన నైపుణ్యాలు పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని ఆమె తెలిపారు. అలాగే జిల్లాలోని ప్రతి కేజీబీవీ పాఠశాలలో ఆస్ట్రానమీ క్లబ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్లబ్ల ద్వారా విద్యార్థులకు ఖగోళ శాస్త్రంపై ప్రాథమిక అవగాహనతో పాటు పరిశీలన ఆధారిత అభ్యాసం కల్పించనున్నారన్నారు. క్లబ్ కార్యకలాపాలుగా ఆకాశ పరిశీలన (ానిఎ ాఎంవతీజుఖఅశీఅ), చంద్ర దశల అధ్యయనం, గ్రహాల గుర్తింపు, సౌరవ్యవస్థ మోడల్ తయారీ, శాస్త్రీయ ప్రయోగాలు, క్విజ్లు, పోస్టర్ ప్రదర్శనలు వంటి కార్యక్రమాలను నెలవారీ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నిర్వహించనున్నారని కలెక్టర్ తెలిపారు. అయితే ప్రతి కేజీబీవీలో ఒక ఇన్చార్జ్ సైన్స్ ఉపాధ్యాయుడిని క్లబ్ సమన్వయకర్తగా నియమించి, క్లబ్ కార్యకలాపాలను సమర్థవంతంగా అమలు చేయనున్నారు. జిల్లా స్థాయిలో ఈ మొత్తం కార్యక్రమాల పర్యవేక్షణ, మార్గనిర్దేశం మరియు సమన్వయ బాధ్యతలను జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాష్ నోడల్ అధికారిగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ గోవిందరాజు మాట్లాడుతూ.. ఆస్ట్రానమీ క్లబ్ల ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం, పరిశీలన నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని, భవిష్యత్తులో ఎస్ టి ఈఎం రంగాలపై ఆసక్తి మరింతగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమంతో నారాయణపేట జిల్లాలోని కేజీబీవీల్లో సైన్స్ బోధన మరింత నాణ్యంగా, అనుభవాత్మకంగా మారేందుకు బలమైన పునాది పడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ విద్యాసాగర్, డి ఎస్ ఓ భానుప్రకాష్, జీసీడీఓ సంగీత, ఎండీఎం కోఆర్డినేటర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర)కాంగ్రెస్ పార్టీ గెలుపు కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధికి మలుపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి కార్నర్ మీటింగులలో పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్ పాల్వంచలోని 2,3,4,5,6 డివిజన్ లలో పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ బలపరిచిన ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక నాయకులతో కలిసి డివిజనలలో విస్తృత ప్రచారం నిర్వహించిన పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి,టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలని కొత్తగూడెం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని వారి అంటూ హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ సిపిఎం శ్రేణులు పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# మహబూబ్‌నగర్‌లో పోలీస్ ఫ్లాగ్ మార్చ్

## -- ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
## -- జిల్లా ఎస్పీ డి. జానకి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ డి.జానకి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 5.00 గంటలతో పూర్తిగా ముగుస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రచార నిమిత్తం బయటి ప్రాంతాల నుండి వచ్చిన రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రచార సిబ్బంది తదితరులు తప్పనిసరిగా సాయంత్రం 5.00 గంటల లోపు తమ తమ ప్రాంతాలకు వెళ్లిపోవాలని స్పష్టం చేశారు.నిర్దేశిత సమయం అనంతరం జిల్లాల్లో రోడ్లపై ప్రచారం చేయడన్న సభలు, ర్యాలీలు, నినాదాలు నిర్వహించడన్న వాహనాల ద్వారా ప్రచారం చేయడన్న గుంపులుగా సంచరించడంవంటి చర్యలు చేపట్టినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి మరియు సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రచారం ముగిసిన తర్వాత కూడా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత వ్యక్తులు చట్టపరమైన శిక్షలకు లోనవ్వాల్సి ఉంటుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. శాంతియుత, న్యాయసమ్మత ఎన్నికల నిర్వహణకు ప్రజలు, రాజకీయ పార్టీలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.అలాగే, ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల రోజున జిల్లా పోలీసులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండి పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటర్ భయరహితంగా, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.ఈ ఫ్లాగ్ మార్చ్ గడియారం చివరస్తా నుండి ఎస్‌బీఐ రోడ్, వీరన్నపేట్, బండ్లగిరి రామ్ మందిర్ చౌరస్తా, గ్రంథాలయం మీదుగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించబడింఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ హజాజుద్దీన్, వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సీనయ్య మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలో కార్పొరేషన్ , మున్సిపల్ 163,144 అమలు

## కరీంనగర్ సిపి గౌస్ అలాం



కరీంనగర్ జిల్లా ప్రతినిధి 09 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ , సెక్షన్ (పాత 144 సెక్షన్) అమలు ఉందని కరీంనగర్ పోలీను కమీషనర్ గౌస్ ఆలం,కరీంనగర్ నగరంలో మరియు జిల్లాలోని పలు మున్సిపాలిటీలలో ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 163 సెక్షన్ (గతంలో 144 సెక్షన్) విధిస్తూ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం, ఐ.పి.ఎస్. ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పైన పేర్కొన్న ప్రాంతాల్లో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటంపై నిషేధం విధించడమైనది.? కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, హుజూరాబాద్ మరియు జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం 06:00 గంటల నుండి 12వ తేదీ ఉదయం 06:00 గంటల వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి.?అనుమతులు తప్పనిసరి: ఏదైనా చట్టబద్ధమైన సమావేశాలు లేదా కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తే, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా, శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.ప్రజా శాంతిని కాపాడటం మరియు స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే ఈ ఉత్తర్వుల ముఖ్య ఉద్దేశ్యం అని సీపీ గౌస్ అలాం పేర్కొన్నారు.

# 11న ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు

## -- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర నారాయణపేట మున్సిపల్ , మక్తల్ కోసిగీ, మద్దూరు ,మునిసిపాలిటీల ఎన్నికలకు నోటిఫై చేసిన ప్రాంతాలలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజున ఫిబ్రవరి 11న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సిక్త పట్నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ స్టేషన్ లు ఉన్నఅన్ని ప్రభుత్వ భవనాలు, విద్యాసంస్థల భవనాలు , పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఇతర భవనాలలో పోలింగ్ ముందు రోజున ఫిబ్రవరి 10 వ తేదీ న, పోలింగ్ రోజు అంటే ఫిబ్రవరి 11న స్థానిక సెలవు దినంగా పాటించాలని ఉత్తర్వులు జారీ చేశారునారాయణపేట మున్సిపల్ , మక్తల్ కోసిగీ,మరియు మద్దూరు మునిసిపాలిటీల ప్రాంతాలలో ఎన్నికలకు నోటిఫై చేయబడిన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/సంస్థలకు ఆ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగాస్థానిక సెలవుగా ప్రకటించారు. నారాయణపేట జిల్లా మున్సిపల్ , ఎన్నికల కోసం నోటిఫై చేయబడిన నారాయణపేట,మక్తల్ కోసిగీ,మద్దూరు, మునిసిపాలిటీ ప్రాంతాలలో, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం, 1988 ప్రకారం, పోలింగ్ రోజు అంటే పోలింగ్ రోజున ఫిబ్రవరి 11 న సెలవు దినంగా ప్రకటించారు.

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర) కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ముగియడంతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ డిఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ తేదీన జరగబోయే ఎన్నికలు సజావుగా జరిగేలా పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు కొత్తగూడెం పట్టణ పరిధిలోని 33 డివిజన్లలో 34,000/- ల రూపాయల విలువగల 40 లీటర్ల మద్యాన్ని, 2,70,000/- రూపాయల విలువ గల 5.5 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ను ఉల్లంఘించినందుకు గాను మూడు కేసులు నమోదు చేయడం జరిగిందని,110 కేసుల్లో 258 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగిందని వివరించారు.33 డివిజన్లలోని 41 పోలింగ్ స్థానాలలో 110 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఇందులో 65 పోలింగ్ కేంద్రాలు సున్నితమైనవిగా,45 సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు.ఓటర్లను ప్రలోభ్ పెట్టే విధంగా ఎవరైనా మద్యం నగదు ఇతరత్రా వస్తువులను సరఫరా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా శాంతిభద్రతలకు విగాథం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

# "ప్రాథమిక అభ్యాస అధ్యయనం" ఫ్ ల్ స్ , మోడల్ పరీక్షలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ జిల్లా ప్రతినిధి 09 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చదువును అంచనా వేసే అధ్యయనం "ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ"లో భాగంగా విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గోపాలపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు.3వ తరగతి విద్యార్థులతో గణితం, ఆంగ్ల పాఠాలు చదివించారు. ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ కి సంబంధించిన మోడల్ టెస్ట్ పేపర్లలోని పలు ప్రశ్నలను అడుగుతూ విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీలో భాగంగా జిల్లాలోని ఏ పాఠశాలలోనైనా విద్యార్థులకు ర్యాండమైజేషన్ విధానంలో పరీక్షలు జరుగుతాయని, అందువల్ల ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతో ఎఫ్.ఎల్.ఎస్ కి సిద్ధం చేయాలని అన్నారు. విద్యార్థులకు తరచూ మాక్ టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు ఎప్పటికప్పుడు ఈ అంశంపై సమీక్ష నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. బుధవారం బోధన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యా సంవత్సరం కొద్దికాలమే ఉన్నందున ప్రతి విద్యార్థి పై శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి వాసవి పాల్గొన్నారు.

# కుట్ర దారులను తరిమికొట్టండి

## -- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి సురేందర్ రెడ్డి



మహబూబ్ నగర్.. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు కుట్రలు పన్నుతున్న వారిని ఓటుతో తిప్పి కొట్టాలని 11వ వార్డు అభ్యర్థి మారేపల్లి సురేందర్ రెడ్డి ప్రజలను కోరారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి కార్నర్ మీటింగ్లో మాట్లాడారు.బండమీదిపల్లి లో పుట్టి విద్యాభ్యాసం పూర్తి చేసి ఇక్కడే పెళ్లి చేసుకుని ఇక్కడే ఉద్యోగం రావడం ,జీవితంలో స్థిరపడినందుకు కొద్దికాలం బండమీదిపల్లి దూరం కావడం దేవుడు మళ్లీ బండమీద పల్లి నుంచి రాజకీయ జీవితం కల్పించేందుకు అవకాశం ఇచ్చారని, సొంత ఊరు మర్చిపోవద్దని, నీ ఊరికి నీవు ఏదో చేసుకోవాలని, రుణం తీర్చుకోవాలని తిప్పితిప్పి దేవుడు ఇక్కడికే రప్పించారని అన్నారు. కొంతమంది చెబుతున్నారు తాను ఇక్కడ ఉండడు అక్కడ ఉంటాడు అంటున్నారు కానీ నేను బరాబర్ ఇక్కడే ఉంటా బండమీదిపల్లిలోనే నా తండ్రి అమ్మిన ఇల్లును కొంత పునర్నిర్మానం చేసి అందరికీ అందుబాటులో ఉండేలా ఆఫీసును ఏర్పాటు చేసి అందరి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. అందరికీ అందుబాటులో ఉంటా అందరి కష్టాల్లో పాలుపంచుకుంటా, కష్టసుఖాల్లో తోడుగా అండగా ఉంటా, ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే సహకారంతో తీసుకెళ్లి అన్నింటిని పరిష్కారం చేస్తానని అన్నారు. 60 డివిజన్లలో నెంబర్ వన్ డివిజన్ గా 11 వ డివిజన్ ను అభివృద్ధి చేసి గత పాలకులకు కనువిప్పు కలిగేలా పనులు చేసి చూపిస్తా ప్రజలందరి మన్ననలు పొందుతారని అన్నారు. కల్లబొల్లి నాలుగు మాటలు చెప్పి, నాలుగు జోళ్ళు చెప్పి మాట తప్పే రకం తనది కాదన్నారు. మన బాధలు కష్టాలు జీవితాలు మారాలని చెప్పారు. కూలిపోయిన వాళ్లకు ఇల్లు కావాలి రాజీవ్ గృహకల్ప నివాసదారులకు చాలా ఇబ్బందులు ఉన్నాయని ఆ బిల్డింగ్ కూలిపోయే దుస్థితికి వచ్చిందని ఆ బిల్డింగును తిరిగి నిర్మాణం చేయించేలా ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో పూర్తి చేస్తానన్నారు. రాజు గృహకల్ప గృహాలన్నీ శిథిలావస్థకు చేరిపోయాయని వాటిని చూస్తే దయనీయ స్థితికి చేరుకున్నాయన్నారు. పాత బిల్డింగుల స్థలంలో కొత్త బిల్డింగ్ నిర్మాణం చేసి తీరుతామని హామీ ఇచ్చారు. బుడగజంగా కాలనీ కూడా చాలా మంది ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కష్టపడే తత్వం ఉన్న వ్యక్తులు బుడుగ జంగం కాలనీవాసులు మాట తప్పనోళ్లు మడమ తిప్పనోళ్ళు, మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తులు దుడుగజంగా లు అన్నారు. ముదిరాజ్ బిడ్డలు,యాదవులు కమిటీ హాల్ కావాలని కోరుతున్నారు వాటిని కూడా నిర్మాణం చేసి అందిస్తానన్నారు. చాలామంది నిరుద్యోగులు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, గతంలో తాను కూడా ఈ ప్రాంతంలోని చదువుకున్నాను ఇక్కడినే చదువు ప్రాక్టీస్ చేశాను పోలీసు ఉద్యోగానికి కూడా ఇక్కడే ప్రిపేర్ అయ్యాను, ఇక్కడి యువత కష్టం నాకు తెలుసు చాలామంది యువకులకు హోంగార్డు ఉద్యోగాలు కూడా కల్పించిన సంగతి ఇక్కడి వాసులకు తెలుసు ఇక్కడ పనిచేస్తున్న వారు కూడా ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో అమర్ రాజా కంపెనీలో కొత్త హాస్పిటల్ లో ఎక్కడ ఉన్నా సరే ఉపాధిలో బండమీదిపల్లి వాసుల భాగం ఉండాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని కోరారు. గవర్నమెంట్ హాస్పిటల్ లో చూసిన కొత్త హాస్పిటల్ లో చూసిన ఎక్కడ చూసినా బండమీదిపల్లి వాసుల కు అవకాశం ఉండాలని కోరారు. వడ్డగేరి చాల కష్టాల్లో పడిఉంది. టెంపుల్ నిర్మాణం కోసం మాట ఇచ్చాం కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసి ఇస్తాం. కమిటీ హాల్ పైన అదనంగా భవనం నిర్మాణం చేపట్టి మహిళలకు స్కేల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. వడ్డగిరిలో ఇండ్లు చాలా దుస్థితిలో ఉంటాయి కూలిపోయే స్థితిలో ఉన్న ఇంట్లోనే జీవనం గడుపుతున్నారని అన్నారు వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వపరంగా ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడి సమస్యలు పరిష్కరించేందుకు దేవుడు అవకాశం ఇచ్చాడు కానీ మీరంతా ఓటు వేసి గెలిపిస్తే అది సాధ్యమవుతుందన్నారు. ఈ సమయంలో ఎక్కడ కూడా ఎవ్వరు కూడా మంది మాటలు విని పప్పులో కాలేస్తే మన జీవితాలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితులు వస్తాయని సూచించారు. ఈ సువర్ణ అవకాశాన్ని కోల్పోతాం మీరు ఆలోచించి ఓటు వేయాలని చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇన్ని రోజుల తర్వాత ఇక్కడికి వస్తే మేమేస్తం మేం చూసుకుంటాం అంటూ సొంత బిడ్డల నన్ను చూసుకొని మీరే సొంత అభ్యర్థులుగా మారి ప్రచారం చేస్తున్న తీరుకు జీవితాంతం రుణపడి ఉంటా అన్నారు. మీ రుణం తీసుకునే అవకాశం ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి ద్వారా ఆ దేవుడు అవకాశం కల్పించాలని అన్నారు . మీ కష్టాల్లో పాలు పంచుకుంటా మీ ఉద్యోగాల ఉపాధిలో భాగమవుతా మీ కూడు గూడు డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు కరెంటు లైన్లు అన్నింటినీ ఛాలెంజ్గా తీసుకొని ఈ ఏరియాను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. దరిద్రంపై కష్టాలపై యుద్ధం చేస్తా, బండమీదిపల్లి ఇంత అందంగా ఉంటదా ఈ ప్రాంతం పాలమూరులో ఇంత అభివృద్ధి చెందిందా అని అందరూ ఆలోచించేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానన్నారు. అభివృద్ధిలో 11వ వార్డు కార్పొరేషన్ లోని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతా అన్నారు. పదవ తేదీ ఇంటింటికి ఒక సైనికుడిగా పని చేసే విధంగా ఒక సురేందర్ రెడ్డి బయలుదేరి కాంగ్రెస్ పార్టీని గెలిపించేలా పనిచేయాలని కోరారు. బండమీదిపల్లి వాసులను ఓటర్లను మభ్యపెట్టే వారికి మరో విధమైన సహకారం అందిద్దామన్నారు. నేను ఈ ఎన్నికల్లో గెలిచిన తర్వాత నాకు వ్యతిరేకంగా పనిచేసిన వారికి కూడా సహాయం చేస్తే గుణం ఉందన్నారు. ఎవరో ఏదో చెప్పినా మనుషుల మాటలు పట్టించుకోలేదని కోరారు. పాలమూరు మొత్తం బండమీదిపల్లి వైపు చూస్తుంది సురేందర్ రెడ్డి వస్తే మాత్రం మాస్ లీడర్ అవుతాడని ఇక్కడి ప్రజలతో కలిసి పోతాడు ప్రజలతో కలిసి సమస్యలు పరిష్కరిస్తాడు, మళ్లీ మాకు నాయకత్వం దొరకదని కొంతమంది కుట్రలు పన్నుతున్నారన్నారు. ఆ కుట్రలన్నింటిని తిప్పి కొట్టాలని ఓటర్లను కాలనీవాసులను డివిజన్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, డివిజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, స్వేచ్ఛ కావాలంటే కాంగ్రెస్‌కే ఓటు వేయాలి

## -- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర మహబూబ్‌నగర్ లో అభివృద్ధి, ప్రజలకు స్వేచ్ఛ కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ప్రేమ్ నగర్ 42వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అలీ అహ్మద్ ఖాన్, న్యూ ప్రేమ్ నగర్ 43వ డివిజన్ అభ్యర్థి వాణి శ్రీ ప్రశాంత్ తరఫున ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్‌నగర్ నగరంలో ఎన్నాళ్లుగానో కలగా మిగిలిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో రూ.603 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు ముఖ్యమంత్రి గారే స్వయంగా శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. అలాగే పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని 2047 వరకు శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారం కోసం రూ.220 కోట్లతో నీటి సరఫరా ప్రాజెక్టుకు కూడా శంకుస్థాపన జరిగిందని తెలిపారు. మహబూబ్‌నగర్ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఐఐఐటీ కళాశాల, లా కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలను తీసుకువచ్చామని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విద్యా సంస్థలను కూడా ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో మహబూబ్‌నగర్‌కు తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, బుద్దారం సుధాకర్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టు అక్రిడేషన్ కొరకు అప్లై చేసుకోండి జిల్లా కలెక్టర్




సిద్దిపే జిల్లా ప్రతినిధి 8 ఫిబ్రవరి 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసంఆన్‌లైన్దరఖాస్తులనుఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కే. హైమావతి తెలి అర్హత కలిగినజర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఒరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఈనెల 9వ తేదీ నుండి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన జర్నలిస్టులుఈఅవకాశాన్నివినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ అనుదీప్

ఖమ్మం, ఫిబ్రవరి -09 (విజన్ ఆంధ్ర)మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మునిసిపల్ ఎన్నికలపై సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, సాధారణ ఎన్నికల పరిశీలకులు పవన్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఖమ్మం జిల్లా పరిధిలో 5 మున్సిపాలిటీల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల పరిశీలకుల సమక్షంలో మూడవ ర్యాండమైజేషన్ పూర్తిచేసి పోలింగ్ బృందాలను ఫైనల్ చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, అక్కడ పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ కూడా పూర్తయినట్లు, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ అందించామని, కౌంటింగ్ హాల్స్ నందు అవసరమైన ఏర్పాట్లు కల్పించామని కలెక్టర్ తెలిపారు.100 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విజయవంతంగా పూర్తి చేసామని, పోలింగ్ ముగిసిన వెంటనే సిబ్బందికి అవసరమైన టిఏ, డిఏ ల చెల్లింపులు జరిపేలా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి మున్సిపాలిటీకి ఒక ఇంచార్జి అధికారి ఎన్నికల నిర్వహణ కోసం కేటాయించా మన్నారు. పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రత ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పటిష్టంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించేటట్లు ఏర్పాట్లు చేసామని ప్రకటించని

### ఎన్నికల అధికారి రాణి కుమిదిని




సిద్దిపేట 09 ఫిబ్రవరి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ను ఎలాంటి అనంతరాలు జరగకుండా ప్రశాంతంగానిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి రాణి కుమిదిని జిల్లాఎన్నికలఅధికారులను ఆదేశించారు.సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ ఎన్నికలు జరగనున్న జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీనరాష్ట్రవ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికలను జిల్లా ఎన్నికల అధికారి నేతృత్వంలో అధికార యంత్రాంగంసమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా ప్రశాంతంగానిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యలపై సమీక్షించారుఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లాలో ఎన్నికలు జరగనున్4మున్సిపాలిటీలలో 1 లక్ష 1వెయ్యి 85 మంది ఓటర్లు ఓటర్లు తమ ఓటుహక్కునువినియోగించుకునేందుకు మునిసిపాలిటీల వారీగా అన్ని ఏర్పాట్లుపగడ్బందీగా చేశామని తెల జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ 4 మున్సిపాలిటీలలో మొత్తం 72 వార్డులకు ఎన్నికలు జరగనుండగా 176 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని, 1069 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని, మొత్తం 18 రూట్లను 22 మంది జోనల్ అధికారులను నియమించామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని 31 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి 31 మంది మైక్రో అబ్జర్వర్లను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేశామని, అన్ని పోలింగ్ కేంద్రాలలో 100% వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని మున్సిపాలిటీలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ మరియు రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు.పోలీస్ కమిషనరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో ప్రశాంతంగా ఓటుహలిల్లివినియోగించుకునేందుకు పోలీస్ శాఖ ద్వారా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారుఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్న

## విశ్వగురు ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్న లాస్య ఇన్ఫోటెక్ ఎండీ ఓరుగంటి వెంకటేశ్వర్లు




మల్కాజిగిరి ,ఫిబ్రవరి 9, (విజన్ ఆంధ్ర): విద్యా, ఉద్యోగ, సామాజిక రంగాలలో విశిష్ట సేవలందిస్తూ తనదైన ముద్ర వేస్తున్న ప్రముఖ విద్యా సంస్థ లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ ఓరుగంటి వెంకటేశ్వర్లుకి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు లభించింది. ఈ అవార్డును ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ న్యాయమూర్తి జస్టిస్ మాధవిదేవి చేతులు మీదుగా ఆయనకు ప్రదానం చేశారు. విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అధినేత, ప్రముఖ అంతర్జాతీయ చిత్రకళా కారుడు డాక్టర్ రాంబాబు అధ్యక్షతన ఆదివారం రాత్రి బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సమాజానికి విశేష సేవలు అందిస్తూ ప్రతిభను కనబరిచిన 26 మంది ప్రముఖులను సత్కరించి అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఓరుగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సేవా భావంతో పనిచేస్తూ ప్రతిభను ప్రదర్శిస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అధినేత డాక్టర్ రాంబాబుని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు, పాల్గొన్న అతిథులకు, మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అంధకారంలో మగ్గుతున్న పార్క్

### సఫిల్ గూడ పార్క్ లో కరువైన ఆహ్లాదం

మల్కాజిగిరి, ఫిబ్రవరి 9, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి సఫిల్ గూడలోని పార్క్కళావిహీనంగా మారింది.ఆహ్లాదాన్ని పంచాల్సిన ఈ పార్క్, ఆలనా పాలనా కరువై కళావిహీనంగా మారింది. ముఖ్యంగా ఈ పార్కు లో అంధకారం అలుముకుంది. సాయంత్రం కాగానే పిల్లలు పెద్దవారు వచ్చి కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి ఈ పార్కులోవీలు లేకుండా పోయింది. చిమ్మ చీకట్లో పార్కు ఉండడంతో పిల్లలు పెద్దలు వెనుదరిగి వెళ్ళిపోతున్నారు. ఈ పార్క్ కు రోజు వందలాదిమంది వస్తూపోతుంటారు. కానీ ఇక్కడ గత కొంత కాలంగా కారు చీకట్లు కమ్ముకుండటంతో పార్కు కు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను జిహెచ్ఎంసి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోవ ట్లేదని, ఇక నాయకులు, ప్రజా ప్రతినిధులు కేవలం ఫోటోలకు ఫోజులిచ్చే వారు మాత్రమే గాని సమస్యలను ఏ మాత్రం పట్టించుకోరని పార్కుకు వచ్చే పెద్దవారు, పిల్లలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీనికి తోడు ఇక్కడ దోమల బెడద ఎక్కువగా ఉందిపార్కులో చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన జారుడం బండ ప్రమాద కరంగా మారింది. చిన్నారుల ఆట పరికరాలతో పాటుఎల్ఈడీ లైటింగ్ సమస్యలను పరిష్కరించే వారు లేక పోవడంతో ఈ పార్క్ నిరుపయోగంగా మారింది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# రాష్ట్రంలోనే మహబూబ్ నగర్ కార్పొరేషన్ ను అగ్రగామిగా నిలబెడతా

### -- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర మహబూబ్ నగర్ కార్పొరేషన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెడతానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్ పట్టణంలోని తూర్పు కమాన్ నుంచి అంబెడ్కర్ చౌరస్తా, తెలంగాణ చౌరస్తా, సిఎంఆర్ మీదుగా గడియారం చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మెట్టు గడ్డ, ఆసుపత్రి ప్రాంతం, న్యూటౌన్ మీదుగా గడియారం చౌరస్తా చేరుకున్నారు. అనంతరం గడియారం చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకి అధికారం ఇస్తే ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని విమర్శించారు. లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి నీళ్ల పాలు చేశారని, కానీ లక్ష రూపాయలు ఖర్చు చేసి కూడా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు కూర్చోవడానికి బెంచీలు ఇవ్వలేదని, కనీసం ఆడపిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మించలేకపోయారని తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, మౌలిక వసతులు, పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి మహబూబ్ నగర్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడమే కాకుండా, మన మహబూబ్ నగర్ పిల్లలు ఇక్కడే ఉన్నత చదువులు చదువుకోవాలని ఐఐఐటీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల తో పాటుగా లా కళాశాలను గౌరవ ముఖ్యమంత్రి ఆశీస్సులతో తెచ్చామని ఇప్పటికే మొదటి సంవత్సరం తరగతులు కూడా ప్రారంభించుకున్నామని ఆయన చెప్పారు. ప్రతి కాలనీలో సిసి రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, మల్టీ పర్పస్ షెడ్లు నిర్మించామని , మన మహబూబ్ నగర్ ప్రజల ఆకాంక్ష అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ?603 కోట్లతో నిర్మించేందుకు స్వయంగా ముఖ్యమంత్రి గారే తన స్వహస్తాలతో శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాదు 2047 వరకు పెరుగుతున్న జనాభా దృష్టిలో ఉంచుకొని 220 కోట్లతో తాగునీటి శాశ్వత పరిష్కారం కోసం కూడా ముఖ్యమంత్రి గారే శంకుస్థాపన చేశారని చెప్పారు. అంతే కాదు సన్నబియ్యం, ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అభివృద్ధి పనులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని, ఆశీర్వదించి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించి, ముఖ్యమంత్రికి మహబూబ్ నగర్ కార్పోరేషన్ ను కానుకగా ఇద్దామని ఆయన చెప్పారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గమహబూబ్ నగర్ ను ఒకవైపు ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేస్తూనే, గత 75 సంవత్సరాలలో ఎన్నడూ లేనివిధంగా మహబూబ్‌నగర్ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, యెన్నం అన్న చదువుకున్న వారు కాబట్టి చదువుకున్న విలువ తెలుసి తన నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. గత పదేండ్ల పాలనలో దౌర్జన్యాలు , కేసులు , కబ్జాలు, బెదిరింపులు చూశామని, ఇప్పుడు అవన్నీ లేవని కేవలం ఇప్పుడు సంక్షేమం, అభివృద్ధి తో సంతోషంగా మహబూబ్ నగర్ ఉందన్నారు. మళ్లీ ఏమాత్రం ఆదమరిచి ఓటు వేసినా ఇంట్లో వచ్చి వాళ్ళు తిష్ట వేసుకుని కూర్చుంటారని హెచ్చరించారు. మీ ఓటు తో మహబూబ్ నగర్ ను అభివృద్ధి చేసుకుందామని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.హన్మంతరావు , రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబైదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ గోనెల శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

### -- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్‌నగర్ పట్టణ ఓటర్ల సహకారంతో మున్సిపల్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 36వ డివిజన్ (ఎస్. శేఖర్), 56వ డివిజన్ (రాధా కుమారి), 14వ డివిజన్ (దోమ పరమేశ్వర్) అభ్యర్థుల తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా మహబూబ్‌నగర్ నగరం ప్రశాంతంగా, భయభ్రాంతులు లేకుండా అభివృద్ధి దిశగా సాగుతోందన్నారు. ఎలాంటి బెదిరింపులు, దౌర్జన్యాలు లేకుండా ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ప్రశాంత వాతావరణం కొనసాగాలని ఆకాంక్షించారు.నగర అభివృద్ధి ఎక్కడా కుంటుపడకుండా ప్రజాభీష్టం మేరకు అన్ని రంగాల్లో శరవేగంగా సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మన పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో మహబూబ్‌నగర్‌కు ఐఐఐటీ వంటి జాతీయ స్థాయి విద్యాసంస్థను తీసుకువచ్చామని, అలాగే ఇంజినీరింగ్, లా కళాశాలలను ఏర్పాటు చేశామని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత విద్యా సంస్థలను కూడా తీసుకువస్తామని వెల్లడించారు.చివరిగా ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ గోనెల శ్రీనివాసులు, అమరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు తోనే మహబూబ్‌నగర్ భవిష్యత్తు

### -- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర కార్పొరేషన్ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లోనే ఉందని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి 21వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాజేందర్ రెడ్డికి, 22వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఈ. ప్రవీణా కుమారికి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా ఉద్యోగులు, వ్యాపారస్తులు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు, ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. అయితే గత రెండు సంవత్సరాలుగా ప్రజా ప్రభుత్వంలో ప్రతి వర్గం ప్రజలు స్వేచ్ఛగా, సంతోషంగా జీవిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఆలోచించకుండా మళ్లీ ఓటు వేస్తే పాత రోజులు తిరిగి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, స్వేచ్ఛతో అభివృద్ధి చెందుతున్న మహబూబ్‌నగర్ కావాలా? బాధలు, కష్టాలు, ఇబ్బందులతో నిర్మించే మహబూబ్‌నగర్ కావాలా? ఇది ప్రజలే నిర్ణయించుకోవాలి అని ఆయన అన్నారు. గత రెండు సంవత్సరాలలో ప్రజా ప్రభుత్వంలో మహబూబ్‌నగర్ నందు ?2000 కోట్లతో జరిగిన అభివృద్ధి, గత 75 సంవత్సరాలలో ఎన్నడూ జరగలేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎవరూ సాధ్యం కాదనుకున్న ట్రిబుల్ ఐటీ కళాశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మహబూబ్‌నగర్‌కు తీసుకువచ్చామని తెలిపారు. అలాగే మహబూబ్‌నగర్ విద్యార్థులు ఇక్కడే ఉన్నత విద్యలు అభ్యసించాలనే లక్ష్యంతో ఇంజనీరింగ్ మరియు లా కళాశాలలను కూడా సాధించామని గుర్తు చేశారు. ఇలాగే మహబూబ్‌నగర్ అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే ప్రజల ఆశీస్సులు అవసరమని, ఈ ఎన్నికలలో వేసే ప్రతి ఓటుతోనే మహబూబ్‌నగర్ భవిష్యత్తు నిర్ణయించబడుతుందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు గట్టు వెంకట్ రెడ్డి, రఘురామిరెడ్డి, రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే కుంఫు ప్రపంచ పోటీల్లో నాచారం విద్యార్థినుల సత్తా...!!

ఉప్పల్, ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర):సరూర్‌నగర్ ఇండోర్ క్రీడా మైదానంలో జరిగిన ప్రపంచ స్థాయి కరాటే--కుంఫు ద్వైకొండ పోటీల్లో నాచారం సాయి రామ్ లిటిల్ హార్ట్స్ పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు.పన్నెండు సంవత్సరాల లోపు విభాగంలో బాలికల కట పోటీల్లోలిఖిత, బాంధవ్య వెండి పతకాలు సాధించగా, వందన కాంస్య పతకంతో మెరిశారు.ఈ వివరాలను శిక్షకులు వెంకట్ తెలిపారు.విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు నిర్వాహకురాలు రాచర్ల అర్చన అభినందించారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 13వ తేదీన నిర్వహించబోయే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ, నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ల శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఫిబ్రవరి 11 వ తేదీన మహబూబ్ నగర్ కార్పొరేషన్, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలలో ఎన్నికల ఓటింగ్ పూర్తయిన అనంతరం, ఫిబ్రవరి 13 వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత కీలక దశ అని, అందుకు కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, ఓట్ల లెక్కింపు విధానాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండదాలని కలెక్టర్ సూచించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ల తో పాటు, రిటర్నింగ్ అధికారుల పాత్ర కూడా అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు . నామినేషన్ దశ నుంచి ఫలితాల ప్రకటన వరకు మొత్తం ఎన్నికల ప్రక్రియకు రిటర్నింగ్ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఓట్ల లెక్కింపును సజావుగా, న్యాయంగా, విశ్వసనీయంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ సిబ్బందికి సరైన మార్గదర్శకం చేయాలని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, రిటర్నింగ్ అధికారులు నిష్పక్షపాతంగా అత్యంత జాగ్రత్తతో ఎన్నికల విధివిధానాలను పాటిస్తూ, పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. ఒక వేళ రీకౌంటింగ్‌కు సంబంధించి ఏవైనా అభ్యర్థనలు వస్తే వాటిని రాతపూర్వకంగా స్వీకరించాలని తెలిపారు. రీకౌంటింగ్‌ను ఆమోదించాలా, తిరస్కరించాలా అనే తుది నిర్ణయం రిటర్నింగ్ అధికారి విచక్షణ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.లెక్కింపు కేంద్రాలలో రిటర్నింగ్ అధికారికి తప్ప ఇతరులకు మొబైల్ ఫోన్లు అనుమతించరాదని సూచించారు. కౌంటింగ్ ఏజెంట్లకు, అభ్యర్థులకు ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, శిస్పక్షపాతంగా చేస్తున్న విధాన్ని వారికి చూపించాలని అన్నారు. ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తవగానే కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని సూచించారు. లెక్కింపు అనంతరం అభ్యర్థుల ఎన్నికల ఫలితాలను, జిల్లా ఎన్నికల అధికారుల అనుమతితోనే ప్రకటించాలని సూచించారు. ఒక వేళ పోటీలో ఉన్న అభ్యర్థులకు సమాన ఓట్లు వస్తే వారికి డ్రా ద్వారా ఫలితాలను నిర్ణయించాలని సూచించారు. ఈ సందర్భంగా సాధారణఎన్నిక పరిశీలకురాలు శ్రీమతి కాత్యాయని దేవి, ఐ ఏ ఎస్‌లి మాట్లాడుతూ, ఒక వేళ రికౌంటింగ్ సంబంధించిన విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నియమావళిలో సూచించిన మార్గదర్శకాలను పాటించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఎటువంటి లోటుపాట్లకు తావు ఇవ్వకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.అంతకు ముందు, మాస్టర్ ట్రైనర్లు కౌంటింగ్ సూపర్వైజర్లలకు, కౌంటింగ్ అసిస్టెంట్లకు, వారి విధులు, బాధ్యతలపై వివరంగా అవగాహన కల్పించారు. లెక్కింపు సమయంలో చేయవలసిన పనులను మాక్ శిక్షణ ద్వారా కౌంటింగ్ సిబ్బందికి చూపించారు. లెక్కింపు సమయంలో మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించాలని, అనంతరం బ్యాలెట్ బాక్సులలోని ఓట్లను లెక్కించాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్, పి ఓ డైరీ, పేపర్ సీల్ అకౌంట్, విసిట్ షీట్ ను ఓట్ల లెక్కింపు సమయంలో తప్పని సరిగా పరిశీలించాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ఆర్.డి.ఓ నవీన్,స్పెషల్ డిప్యూట్ కలెక్టర్ రామిరెడ్డి,ఇంచార్జి జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ రెడ్డి, డి ఇ ఓ ప్రవీణ్ కుమార్, సి యం ఓ సుధాకర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, శ్రీకాంత్, నాగరాజ్, రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

### -- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 విజన్ ఆంధ్ర ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మాజీమంత్రి ఫాంహౌజులో ని క్యాంప్ ఆఫీసులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ ఉద్యోగులు తెలంగాణ రాష్టం కోసం ముందుండి పోరాటం చేసారు.కానీ ఇప్పుడు వారే ఇబ్బందులు పడుతున్నారు. చనిపోయిన విశ్రాంత ఉద్యోగులకు వారికీ రావాల్సిన ఆర్థికపరమైన సహాయం ప్రభుత్వం ఇవ్వడం లేదు.డీ ఏ లు కూడా ఇవ్వడం లేదు.. ఐదు డీ ఏ లు పెండింగ్ ఉన్న రాష్టం తెలంగాణ ఒక్కటే ,317 ప్రభుత్వ ఉత్తరువులపై సమీక్షించి భార్య భర్తలు ఒకే జిల్లాలో పనిచేసే విధంగా చేస్తామని మాట తప్పారు , బదిలీలలు క్యాలెండరు ఇస్తామని చెప్పారు...జర్నలిస్ట్..ఉద్యోగులకు అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని చెప్పి మాట తప్పారు...వెల్నెస్ కేంద్రాలలో కూడా మందులు అందుబాటులో ఉంచడం లేదు,జి పిఎఫ్ డబ్బులు కూడా ఇవ్వడం లేదు.. దాచుకున్న డబ్బులు రాక గుండెపోటుతో పలువురు మృతి చెందారు ...ఇవి ప్రభుత్వ హత్యలుగా పరిగణించాలి.ఎన్నికలప్పుడు గొప్పగా మాట్లాడిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయడం లేదు.ఉద్యోగులకు ఏ రాష్టంలో లేని విధంగా ఎక్కువ మొత్తంలో వేతనాలు ఇచ్చాము.కాంట్రాక్టు..అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు నెలల తరబడి ఇవ్వడం లేదు. సిపిఎస్ రద్దు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది.ఒకటవ తేదీ జీతం ఇచ్చామని చెబుతున్న నాయకులు ఇతర సమస్యల గురించి ఎందుకు మాట్లాడటం లేదుఉద్యోగి చనిపోతే దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వడం లేదు. జి పిఎఫ్ డబ్బులు ఇవ్వడానికి కూడా 20 శాతం డబ్బులు అడుగుతున్నారు, విశ్రాంత ఉద్యోగులు..ప్రభుత్వ ఉద్యోగులు అంటే అందరు నమ్మే వారు..వెంటనే లోన్లు ..చేతి బదులు ఇచ్చేవారు.ప్రభుత్వ తీరుతో ఇప్పుడు వారిని నమ్మడం లేదు.ఈ కాబూబిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్.. ట్రాక్టర్ డీ...!

### రోడ్డు ప్రమాదంలో చిన్నారులకు తీవ్ర గాయాలు..




వరంగల్ బ్యూరో ఛీఫ్ 9 ఫిబ్రవరి (విజన్‌ఆంధ్ర)వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం శ్రీనగర్ క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగిందిస్కూల్ పిల్లలను తీసుకెళ్తున్న బస్‌కు ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్‌లో ఉన్న పలువురు చిన్నారులు తీవ్రంగా గాయపడగా, ట్రాక్టర్‌లో ఉన్న వ్యక్తులకు కూడా సీరియస్ గాయాలు అయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు వెంటనే స్పందించి, 108 అంబులెన్స్‌ల ద్వారా గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మెదక్ పట్టణ అభివృద్ధికి తోడ్పడాలి కాంగ్రెస్ నాయకుల పిలుపు



అల్వాల్, ఫిబ్రవరి 9,(విజన్ ఆంధ్ర): హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మెదక్ పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని అల్వాల్ కాంగ్రెస్ నాయకులు కోరారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆదేశానుసారం మున్సిపల్ ఎన్నికలలో భాగంగా సోమవారం మెదక్ లో నిర్వహించిన భారీ ర్యాలీలో అల్వాల్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, బలవంత రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, నవీన్, రాజేందర్, బాల కుమార్, స్వామి, వెంకటేష్, రాజు యాదవ్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చివరి అంకానికి వచ్చిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం

**ప్రచారంలో నువ్వా నేనా అన్నట్లు పోటీపడ్డ కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ పార్టీ అభ్యర్థులు.**

**హోరా హోరి పోరులో మున్సిపల్ పీఠం దక్కేది ఎవరికో అందరి చూపు అందోల్ మంత్రి నియోజకవర్గంపైనే**

**అందోల్ – జోగిపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి అంకానికి చేరుకుంది.**




అందోల్ /సంగారెడ్డి ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర ): అందోల్ – జోగిపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి అంకానికి చేరుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మున్సిపాలిటీలో అన్ని తానై సుడిగాలి ప్రచారం నిర్వహిచారు. బీజేపీ పార్టీ తరపున మాజీ ఎంపీ బిబి పాటిల్ రోడ్ షో నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ అభ్యర్థులు ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించి వార్డు అభివృద్ధికి ముందుకు వస్తున్నట్లు హోరా హోరి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచార సమయం దగ్గర పడటంతో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి విశ్వప్రయత్నాలు చేసుకుంటున్నారు. మంత్రి తన పట్టు జారకుండా ప్రయత్నం చేస్తుంటే, ప్రతిపక్షం ప్రభుత్వనికి ఝలక్ ఇవ్వాలని చూస్తున్నట్లు ప్రచార సరళి చూస్తే తెలుస్తుందని ప్రజలు ముచ్చట్టిస్తున్నారు. అందరి చూపు అందోల్ మంత్రి నియోజకవర్గం వైపు చూస్తున్నారు, చూడాలి మరి ప్రజలు ఏ పార్టీకి "మున్సిపాలిటి పీఠం" అప్పాజెప్పుతారో అని నియోజకవర్గం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాలి

### ఐటిడిఎ పీఓ యువరాజ్ మార్మాట్



నిర్మల్, ఫిబ్రవరి 09,(విజన్ ఆంధ్రా); గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషకాహారం అందించాల్సిందిగా ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ అధికారులను ఆదేశించారు. మంగళవారం దస్తురాబాద్, కడెం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, కడెం (బాలూరు) గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, భోజన ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించి భోజన నాణ్యత, సమయపాలనపై ప్రశ్నించారు. వండిన ఆహారాన్ని పరిశీలించి కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేశారు. కడెం ఆశ్రమ పాఠశాలలో 170 మంది విద్యార్థుల్లో 115 మంది మాత్రమే హాజరై ఉండగా, హాజరు నమోదు తప్పుడు విధంగా చేయడంపై వార్డెన్‌ను హెచ్చరించారు. దస్తురాబాద్ పాఠశాలలో పల్స్ యాప్ అప్‌డేట్ చేయకపోవడం, నెట్‌వర్క్ కారణాలు చూపడం, తక్కువ మోతాదులో భోజనం అందించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పల్స్ యాప్ పనితీరుపై సమీక్షించి, సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. ప్రతి రోజు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నివారించేందుకు వసతి గృహాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని సూచించారు. తరగతి గదుల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పి, సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంథకారంలో మగ్గుతున్న పార్క్

### సఫిల్ గూడ పార్క్ లో కరువైన ఆహ్లాదం



మల్కాజిగిరి, ఫిబ్రవరి 9, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి సఫిల్ గూడలోని పార్క్‌కళావిహీనంగా మారింది. ఆహ్లాదాన్ని పంచాల్సిన ఈ పార్క్, ఆలనా పాలనా కరువై కళావిహీనంగా మారింది. ముఖ్యంగా ఈ పార్కు లో అంథకారం అలుముకుంది. సాయంత్రం కాగానే పిల్లలు పెద్దవారు వచ్చి కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి ఈ పార్కులోవీలు లేకుండా పోయింది. చిమ్మ చీకట్లో పార్కు ఉండడంతో పిల్లలు పెద్దలు వెనుదరిగి వెళ్ళిపోతున్నారు. ఈ పార్క్ కు రోజు వందలాదిమంది వస్తూపోతుంటారు. కానీ ఇక్కడ గత కొంత కాలంగా కారు చీకట్లు కమ్ముకుండటంతో పార్కు కు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను జిహెచ్ఎంసి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోవ ట్లేదని, ఇక నాయకులు, ప్రజా ప్రతినిధులు కేవలం ఫోటోలకు ఫోజులిచ్చే వారు మాత్రమే గాని సమస్యలను ఏ మాత్రం పట్టించుకోరని పార్కుకు వచ్చే పెద్దవారు, పిల్లలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఇక్కడ దోమల బెడద ఎక్కువగా ఉందిపార్కులో చిన్నారులకోసం ఏర్పాటు చేసిన జారుడం బండ ప్రమాద కరంగా మారింది. చిన్నారుల ఆట పరికరాలతో పాటుఎల్ఈడీ లైటింగ్ సమస్యలను పరిష్కరించే వారు లేక పోవడంతో ఈ పార్క్ నిరుపయోగంగా మారింది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## రూ.2.3 కోట్ల వ్యయంతో బాక్స్ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన

**–బాక్స్ డ్రెనేజీ నిర్మాణంతో**
**వరద, డ్రెనేజీ నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



అల్వాల్, ఫిబ్రవరి 9,(విజన్ ఆంధ్ర): బాక్స్ డ్రెయిన్ నిర్మాణంతో వివిధ కాలనీలలో నెలకొన్నవరద, డ్రెనేజీ నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నానని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం అల్వాల్ డివిజన్ పరిధిలోని వెస్ట్ వెంకటాపురం, దినకర్ నగర్, చిన్న రాయుడు చెరువు సమీపంలో రూ.2.3 కోట్ల వ్యయంతో నూతనంగా చేపడుతున్న బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులకు ఆయన, స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ.. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కాలనీలో తరచూ ఎదురయ్యే వరద, డ్రెనేజీ నీటి నిల్వ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో అవసరమైన ప్రాంతాల్లో బాక్స్ డ్రెయిన్ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ డ్రెయిన్ నిర్మాణం పూర్తయితే పరిసర కాలనీల్లో వరద నీటి ముంపు సమస్య పూర్తిగా తొలగి పోతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ పనులు పూర్తి అయితే ఆయా కాలనీల ప్రజలు ఎంత భారీ వర్షం వచ్చినా ఇక నిశ్చింతగా ఉండవచ్చునని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ప్రజల అవస రాలను గుర్తించి దశలవారీగా అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండబోదని, నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ డి.ఈ. ప్రశాంతి, ఎఈ. అరుణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు, స్థానిక నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి




నిజామాబాద్, ఫిబ్రవరి 09 :( విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ సీహెచ్.సత్యనారాయణ రెడ్డిల సమక్షంలో సోమవారం పూర్తి చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఎన్నికలు నిర్వహించవలసి ఉన్న నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులను మూడవ ర్యాండమైజేషన్ ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు ర్యాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



గద్వాల ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర)అలంపూర్ ఆలయాల్లో జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేందుకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలంపూర్ శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మహాశివరాత్రి మహోత్సవాలు ఈనెల 14 నుంచి 18 వరకు జరగనున్న నేపథ్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు తాగునీటి కొరత లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరాతో పాటు, లైటింగ్ ఏర్పాట్లు, హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. తుంగభద్ర నది తీరాన గజ ఈతగాళ్లను నియమించి, అనుకోని పరిస్థితుల్లో భక్తులను రక్షించడానికి సిద్ధంగా ఉండేలా చూడాలన్నారు. పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత శాఖ అధికారులకు తెలిపారు. ఆర్టీసీ తరపున అదనపు బస్సులు నడిపేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రథోత్సవం నిర్వహించే ప్రాంతంలో రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని, అగ్నిమాపక శాఖ వాహనాన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులకు అవసరమైన సేవలు అందించేందుకు వాలంటీర్లు, ఇతర సేవా సంస్థల సభ్యుల సహకారం తీసుకోవాలన్నారు. వీఐపీలు, ఇతర ప్రజాప్రతినిధులు దర్శనార్థం వచ్చే అవకాశం ఉన్నందున ప్రోటోకాల్ ప్రకారం వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అలంపూర్ ఆలయాల పరిసరాల్లో అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ తరపున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును నియమిస్తున్నట్లు తెలిపారు. మహిళా భక్తుల సౌకర్యార్థం అదనంగా మహిళా కానిస్టేబుల్స్ ను నియమించనున్నట్లు పేర్కొన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు తమ పోలీస్ సిబ్బంది ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేస్తారని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య, అలంపూర్ ఆలయాల కార్య నిర్వహణాధికారి దీప్తి, తహసిల్దార్ మంజుల, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




నిర్మల్, ఫిబ్రవరి 09,(విజన్ ఆంధ్రా); ప్రజలంతా మున్సిపల్ ఎన్నికలలో స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం ఉదయం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి, ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) ఆధ్వర్యంలో ఓటరు అవగాహన పెంపొందించుటకు ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఈ ర్యాలీని, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జెండా ఊపడం ద్వారా ప్రారంభించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత తెలిపేలా నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో పలు పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ ముగిసిన అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన గొప్ప వరమని తెలిపారు. ఓటరుకు ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని వివరించారు. ఏ ఎన్నికలు వచ్చిన సంబంధిత ఓటర్లు అందరూ ఓటింగ్ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఇటీవలి గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని స్ఫూర్తిని చాటారని వివరించారు. ఇదే విధంగా మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని, పట్టణాలలో ఓటింగ్ శాతాన్ని పెంచాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లందరూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాజాత బృందాల ద్వారా వార్డుల వారీగా ఓటు హక్కు పై విస్తృత అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలందరూ బ్యాంకింగ్ కేవైసీని ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ ఉండాలని తెలిపారు. కేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవడం వల్ల సైబర్ మోసాలకు గురికాకుండా సురక్షితంగా ఉండగలుగుతామని పేర్కొన్నారు. బ్యాంకింగ్ అధికారులు పెద్ద ఎత్తున కేవైసీ ప్రక్రియ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీఈవో భోజన్న, ఎక్సైజ్ అధికారి ఎంఎ రజాక్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్, గ్రామీణాభివృద్ధి శాఖ, బ్యాంకింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డెవలప్ మెంట్ పనులకు బడ్జెట్ శాంక్షన్ చేయాలి

### కార్పొరేటర్, క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, ఫిబ్రవరి 9,(విజన్ ఆంధ్ర): డెవలప్ మెంట్ పనులకు బడ్జెట్ శాంక్షన్ చేయాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. సోమవారం మల్కాజిగిరిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన జోనల్ కమీషనర్ సంచిత్ గంగ్వార్ ను ఆమె కలిసి వినాయకనగర్ డివిజన్ లో చేపట్టాల్సిన డెవలప్మెంట్ పనులకు ఎండార్స్మెంట్ చేయించిన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ...పైన పేరుకున్న పనులు చాలా అవసరమైనవని, వాటికి తగిన బడ్జెట్ శాంక్షన్ చేయాలని కోరారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్ బ్రహ్మరథం పడుతున్న జనం



అందోల్ /సంగారెడ్డి ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర ): అందోల్ – జోగిపేట మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 16 వ వార్డు అభ్యర్థి గాజుల రవికుమార్ ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్ ఇంటింటికి తిరిగి వార్డు ప్రజలను కోరుకుంటు జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. అందోల్ –జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ప్రతి కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ పంతులు, గణేష్, రమేష్, కళ్యాణ్, మహేష్, నవీన్ ,అక్షయ్, రేగోడ్ మండలం నుండి మాజీ మండల అధ్యక్షులు వినోద్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, మాజీ యూత్ అధ్యక్షులు డబ్బుల రాజ్ కమల్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్, యువ నాయకులు దిలీప్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లో ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించిన కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలన



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర):జిల్లాలోని ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు సోమవారం పరిశీలించారు. ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందర్శించారు. ఎంత మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ వార్డుకా వార్డుల వారీగా బ్యాలెట్ పేపర్లు ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ లో ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సోమవారం సాయంత్రం కల్లా ముగుస్తుందని తెలిపారు. కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్యన కౌంటింగ్ హాల్ కు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సండ్ర అభ్యర్థులను ఓడించండి: పిడమర్తి రవి



ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లోనసత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి మున్సిపాలిటీ కల్లూరు మున్సిపాలిటీ లో పోటీ చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని విజ్ఞప్తి చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి గారు ఈ సందర్భంగా పిడమర్తి రవిగారు మాట్లాడుతూ సమైక్యవాది వివిధ పార్టీలు మారుతూ బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన సండ్ర వెంకట వీరయ్య తరపు నిలబడ్డ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బొక్కల గడ్డ చంద్రశేఖర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు

# ఎన్నికలు జరిగే అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



చేవెళ్ల,ఫిబ్రవరి 09 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మహిళా మోర్చా చేవెళ్ల ఎన్నికల ఇంచార్జి వీణాసేవక్, మాజీ ఎంపీపీ విజయలక్ష్మీరమణారెడ్డి, బీజేపీ జిల్లా యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న బీజేపీ కార్యకర్తలు పట్టణమంతా బైకులతో తిరుగుతూ పార్టీ ఎన్నికల గుర్తు అయిన కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ర్యాలీ శాంతియుతంగా, క్రమశిక్షణతో, ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్, మండలాధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, మున్నూరు శ్రీకాంత్, నాయకులు గోటూరి జై శంకర్, జై సింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మధుకర్, రుషికేశ్, సందీప్ గౌడ్, ధనుష్ రెడ్డి, బీజేపీ యువమోర్చా నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారానికి ఉత్సాహాన్ని నింపారు.

## అల్లూరి సీతారామరాజు జాతీయ పురస్కారం కు ఎన్నికైన బి యస్ నారాయణ రెడ్డి



కడప, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర) కడప జిల్లా బద్వేలు నియోజకవర్గంలోని కాశినాయున మండలం మిద్దెల గ్రామానికి చెందిన బి యన్ నారాయణరెడ్డి అను వ్యక్తి కడప జిల్లా, మరియు ప్రకాశం జిల్లాలో స్వచ్ఛందంగా విరివిగా సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు కృష్ణా జిల్లా రెడ్డిగూడెం కు చెందిన మదర్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు మల్లాడి ప్రసాదరావు నారాయణరెడ్డి సేవలను గుర్తించి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు మీద 2026 జాతీయ సేవా పురస్కారం కు ఎన్నిక చేయడం జరిగిందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారికి ఈ పురస్కారాన్ని 11వ తేదీ విజయవాడలోని ఆడిటోరియం నందు సినీ ప్రముఖుల చేతుల మీదుగా అందజేస్తున్నట్లు తెలిపారు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు మీద చేస్తున్న కార్యక్రమాలకు గాను మరో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు మీద అవార్డ్ ఇవ్వాలని భావించి నన్ను 2026 కు ఎన్నిక చేసినందుకు మల్లాడి ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము స్వచ్ఛందంగా పలు రకాల సేవలు చేస్తున్నందున అల్లూరి సీతారామరాజు జాతీయ సేవా పురస్కారం అందిస్తున్నందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు స్నేహితులు, శ్రేయోభిలాషులు, పెద్దలు అభినందించారన్నారు ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ నాకు అల్లూరి సీతారామరాజు జాతీయ సేవా పురస్కారం అందజేస్తున్న ఎం ప్రసాద్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు

## ప్రచార ముగింపు సభలో మంత్రి పొంగులేటి 'స్ట్రాంగ్ వార్నింగ్'




ఖమ్మం ఆర్సి, ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర) రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా... ఫోన్లలో బెదిరింపులకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్నికలు ముగియనివ్వండి.. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దందాలు చేస్తే జాగ్రత్త! తింగరి వేషాలు వేస్తే ఊరుకోం.. చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు.?ప్రచార పర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కుపాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి.. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు.

రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్లు అధికారంలో ఉన్న ఆ 'దొర'లకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు.వచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని మంత్రి ప్రకటించారు. "ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే. ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. మున్నేరు వరద బాధితులకు అండగా ఉన్నామని, వచ్చే వర్షాకాలం నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.సభ అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి నాయుడు పేట సర్కిల్ వరకు వేలాది మందితో జరిగిన భారీ ర్యాలీలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్




హైదరాబాద్ ఫిబ్రవరి 9 ఎన్నికలు జరిగే మున్సిపల్ కార్పోరేషన్లలో అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని, ఎన్నికలు జరిగే అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుండి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న కొంతమంది కళ్ళు ఉంది చూడలేని కబోదులకు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హయాంలో చేసిన అభివృద్ధి లిస్టు చేంతాడంత ఉందని అన్నారు. రెండు సంవత్సరాలలో 70 వేల ఉద్యోగాలు కల్పించడం, హాస్టల్ గురుకుల విద్యార్థుల మెస్ చార్జీలు 40% పెంచడం కాస్మోటిక్ చార్జీలలో 200% పెంచడం లాంటివి కాకుండా 25వేల కోట్లతో 100 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మాణం కొనసాగుతుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు అల్పాహారం అందించాలని ముఖ్యమంత్రి సంకల్పంగా తీసుకున్నారని 25.3 లక్షలమంది రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తొమ్మిది రోజుల్లో 9000 కోట్లు రైతు భరోసా నిధులు ప్రభుత్వం ఇచ్చిందని వ్యవసాయ రంగానికి1.15 లక్షల కోట్లు ఖర్చు చేశారని వ్యవసాయాన్ని పండుగ చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తరువాత మహిళల చేతిలో 27 వేల కోట్లు నిధులు పెట్టిన ఘనత కూడా కాంగ్రెస్ దేనిని ప్రస్తుతం మహిళలకు పెట్రోల్ బంకులు నిర్వహించుకునే సదవకాశాన్ని కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ కే దక్కుతుందని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధి కోసం 17,442 కోట్లు ఖర్చు చేశామని భారత రాష్ట్ర సమితికి, భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లేనని అభివృద్ధి సంక్షేమం అందిస్తున్న కాంగ్రెస్ కు పట్టం కట్టాలని అభిప్రాయానికి ఓటర్లు వచ్చారని, ఆదిలాబాద్ నుండి గద్వాల, పరిగి నుంచి కోదాడ వరకు కాంగ్రెస్ ను గెలిచి తీరుతుందని స్పష్టత ఓటర్లలో ఉంది అన్నారు. ఒక పది సంవత్సరాలు కుటుంబ పాలనలో నలిగిన ప్రజలు ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజాపాలన నడుస్తుందన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రజలు ఉన్నారని గత ప్రభుత్వ హయాంలో అర్హులకు రేషన్ కార్డులు అందలేదని అర్హులైన కుటుంబ సభ్యులకు రేషన్ కార్డులో నమోదు చేసే అవకాశం కూడా ఉండేది కాదని గత ప్రభుత్వం ఏడాదికి 12,000 కోట్లు ఖర్చు చేసి 2.8 కోట్ల మందికి దొడ్డు బియ్యం ఇచ్చే వారని ఆ దొడ్డు బియ్యం తినలేక 90 శాతం మంది లబ్ధిదారులు కిలో ఐదు రూపాయల చొప్పున విక్రయించే వారని దీనితో దొడ్డు బియ్యం పక్కదోవ పట్టి రైస్ మిల్లులకు, బీర్ల కంపెనీలకు, పౌల్ట్రీ ఫాంలకు వెళ్లిపోయేవని తెలిపారు. గత ప్రభుత్వం ఇలాంటి అక్రమ వ్యాపారాలకు తెగబడిందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉచిత బియ్యం పక్కదోవ పట్టవద్దన్న ఉద్దేశంతో సన్నబియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని దేశంలో 29 రాష్ట్రాలలో ఎక్కడా సన్న బియ్యం ఇస్తున్న దాఖలాలు లేవని అన్నారు 13,600 కోట్లతో 3.15 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నట్లు పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందించామని పార్టీలతో ప్రమేయం లేకుండా ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందించే బాధ్యత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 100% శాతం తన భుజస్కందాలపై వేసుకుని విజయవంతం చేశారని అన్నారు. అంతేకాకుండా రైతులకు బోనస్ ఇవ్వడం, సన్నధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు ఎక్కడ కష్టం కలగకుండా ప్రజా పాలన సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అన్ని మున్సిపాలిటీలలో, గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి కే కానుకగా అందజేయాలని నూతి శ్రీకాంత్ గౌడ్ కోరారు. దేశంలో కులగణన చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దేశంలోనే మొట్టమొదటిసారి కులగణన చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం కూడా తలవంచి కుల గణన చేపట్టబోతుందని, ఎస్సీ బిడ్డల జీవితకాల కోరిక అయినా ఏ.బి.సి.డి ల వర్గీకరణ చేసి చూపించామని 13వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సన్న బియ్యం ఇస్తున్న ప్రభుత్వం ఏకైక తెలంగాణ ప్రభుత్వమేనని రాష్ట్రంలో ప్రజల సంతోషాన్ని ప్రతిపక్ష నాయకులు ఓర్వలేకపోతున్నారని అక్కసుతో, అసూయతో, అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్, ఉప ఎన్నికలలో పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పని అయిపోయింది అని ప్రచారం చేశారని కానీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారని ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా వారు "కారు" కూతలు కూస్తున్నారని మునిసిపల్ ఎన్నికల్లో 100కు 100% కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా తాను ఇన్చార్జిగా ఉన్న హుజూర్ నగర్ ప్రాంతం మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని దక్కించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వమని గత ప్రభుత్వం చేసిన నిర్వాకంతోనే 10 ఏళ్ల రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ప్రజాపాలన ప్రభుత్వంలో రైతాంగం పేద ప్రజలు నిరుద్యోగులు సంతోషంగా ఉంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని ఎవరు ఎన్ని విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీ అదరదు, బెదరదు, అన్నారు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిలో సహకరించక పోయిన తల తాకట్టు పెట్టి అయినా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్న ఘనత మా ముఖ్యమంత్రి కే దక్కుతుందని అందుకే ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి "హస్తాని"కి సమస్త సహకారం అందించాలని నూతి శ్రీకాంత్ గౌడ్ కోరారు.

## ఘనంగా ప్రేరణ జిల్లాస్థాయి పోటీలు నిర్వహణ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర):.ప్రేరణ--2026 జిల్లా స్థాయి పోటీలు ఘనంగా నిర్వహణపీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ భువనగిరి వేదికగా విద్యార్థుల ఉత్సాహం భారత ప్రభుత్వ విద్యాశాఖ, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ( కె.వి.ఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ్రేణ--2026 ( ప్రేరణ--2026) కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి పోటీలు పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ భువనగిరి నందు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. చంద్రమౌళి అధ్యక్షతన ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ జిల్లా స్థాయి పోటీలలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరియు సి.బి.ఎస్.ఇ అనుబంధ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కలిపి సుమారు 50 మంది వరకు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, జాతీయ భావన పెంపొందించడమే లక్ష్యంగా ఈ ప్రేరణ కార్యక్రమం రూపకల్పన చేయబడిందని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా నిర్వహించిన ప్రతిభా ప్రదర్శన (టాలెంట్ షో)లో పాల్గొనే విద్యార్థుల సౌలభ్యార్థం నిర్వాహకులు కొన్ని ముఖ్య అంశాలను ముందుగానే ప్రకటించారు. అవివికసిత భారత్ -- 2047,భారతదేశంపై నా దృష్టికోణం,నేను ప్రేరణ కార్యక్రమానికి ఎందుకు ఎంపిక కావాలి?ఈ అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను కవితలు, పాటలు, చిత్రలేఖనం, వ్యాస రచన వంటి వివిధ రూపాల్లో సృజనాత్మకంగా ప్రదర్శించి అందరి మన్ననలు పొందారుప్రిన్సిపాల్ శ్రీ ఎన్. చంద్రమౌళి గారు మాట్లాడుతూ, ప్రేరణ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, సేవాభావం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలు బలపడతాయని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను తదుపరి స్థాయి కార్యక్రమాలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ భువనగిరి సిబ్బంది సమిష్టి కృషి ప్రశంసనీయమని ఆయన అభినందించారు. అలాగే వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఎస్కార్ట్ టీచర్లు, నిర్వాహక కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు తమ పూర్తి సహకారాన్ని అందించారని పేర్కొన్నారు. పోటీల సందర్భంగా విద్యార్థులలో ఉత్సాహం, క్రమశిక్షణ స్పష్టంగా కనిపించగా, కార్యక్రమం చివర్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రేరణ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరమని అభిప్రాయపడ్డారు. ఈ జిల్లా స్థాయి ప్రేరణ--2026 పోటీలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడేలా విజయవంతంగా ముగిశాయి.

## అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు ఈ నెల 11వ తేదీన తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కు ముందు రోజు, పోలింగ్ రోజున జిల్లాలో ఎన్నికల పని నిమిత్తం పోలింగ్ సిబ్బంది రవాణా కోసం బస్సులను అందిస్తున్న సంస్థలకు, .పోలింగ్ రోజున జిల్లాలోని మున్సిపాలిటీలలో ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడిన, పోలింగ్ నిర్వహణ కోసం ఉపయోగించే అన్ని విద్యా సంస్థలు, ఇతర భవనాలకు సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థ భవనాలు, ఎన్నికల నిర్వహణ కోసం పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, లెక్కింపు కేంద్రాలుగా ఉపయోగించే ఇతర భవనాలకు సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలలో నమోదైన ఓటర్లుగా ఉన్న వారి సంబంధిత కార్యాలయ ఉద్యోగులకు వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవసరమైన సమయాన్ని అందించాలని తెలిపారు. ఎన్నికల జరుగుతున్న ప్రాంతాలలోని వ్యాపార, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, పరిశ్రమలు, ఇతర సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆయా యాజమాన్యాలు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని తెలిపారు.

## పార్లమెంట్ లో గళమెత్తిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



వరంగల్ బ్యూరో ఛీఫ్ 9 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర)ప్రధాన మంత్రి జనధన్ యోజన (పీఎంజేడీవై) కింద ప్రారంభించిన ఖాతాల్లో పెద్ద సంఖ్యలో నిష్క్రియ (డార్మెంట్) ఖాతాలు కొనసాగుతుండటంపై, అలాగే ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబివై), ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన కింద క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉండటంపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారుఈ అంశంపై లోక్‌సభలో ఎంపీ డా. కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, జనగాం తదితర జిల్లాల పరిధిలో జనధన్ ఖాతాలు 2023 మార్చిలో 10.80 లక్షల నుంచి 2025 మార్చికి 12.50 లక్షలకు పెరిగాయి. అయితే వీటిలో గణనీయమైన సంఖ్య ఇంకా వినియోగంలోకి రాకపోవడం గమనార్హం2026 జనవరి 21 నాటికి వరంగల్ జిల్లాలోనే సుమారు 2.99 లక్షల జనధన్ ఖాతాలు డార్మెంట్‌గా ఉన్నట్లు కేంద్రం అంగీకరించింది. వీటిలో అత్యధికంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద 1.46 లక్షల ఖాతాలు ఉండగా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ తదితర బ్యాంకులు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. అయితే బ్యాంకుల వారీగా డార్మెంట్ ఖాతాల వివరాలు కేంద్ర స్థాయిలో నిర్వహించడం లేదని ప్రభుత్వం చెప్పడంతో, పథకాల వాస్తవ ప్రయోజనం ప్రజలకు అందుతోందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇదే సమయంలో పీఎంజేజేబివై పీఎ స్బిఐ బీమా పథకాల కింద క్లెయిమ్‌లు ఉన్నప్పటికీ, వాటి పరిష్కారంలో ఆలస్యం జరుగుతోందని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. 2026 జనవరి 14 నాటికి పీఎంజేజేబివై కింద 35 క్లెయిమ్‌లు, పిఎంస్బి ఐ కింద 74 క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.గ్రామీణ, అర్ధనగర ప్రాంతాల ప్రజలు ఖాతాల యాక్టివేషన్, కేవైసీ నవీకరణ, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్, బీమా అవగాహన, క్లెయిమ్ పరిష్కారంలో ఇంకా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డా. కావ్య గ పేర్కొన్నారు. గత ఏడాది జూలై నుంచి అక్టోబర్ వరకు నిర్వహించిన గ్రామ పంచాయతీ సాచురేషన్ క్యాంపెయిన్‌లో నియోజకవర్గ పరిధిలో 1,054 శిబిరాలు నిర్వహించిన విషయాన్ని ఎంపీ స్వాగతించినప్పటికీ, ఇవి సరిపోవని, నిరంతర చర్యలు అవసరమని స్పష్టం చేశారు.డార్మెంట్ ఖాతాలు, పెండింగ్ క్లెయిమ్‌ల సమస్యలు కొనసాగితే ఆర్థిక సమావేశం లక్ష్యం నెరవేరదని పేర్కొన్న డా. కావ్య బలమైన పర్యవేక్షణ వ్యవస్థ, ఇంటింటా సేవలు, ఆర్బీఐ ఒంబుడ్స్‌మన్ ద్వారా వేగవంతమైన ఫిర్యాదు పరిష్కారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులెవ్వరూ ప్రయోజనాలకు దూరం కాకుండా తాను నిరంతరం పోరాడుతానని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు(జాతర)

### న్యూ కేటగిరీ వృషభరాజుల బండలాగుడు పోటీల విజేతలు



అలంపూర్ ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర)శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి 2026 సంవత్సరం బ్రహ్మోత్సవాలకు(జాతరకు) అలయ కమిటి అద్వర్యంలొ ఫిబ్రవరి 09 సోమవారం నిర్వహించిన న్యూ కేటగిరీ వృషభరాజుల బండలాగుడు పోటీల్లో విజేతలుగా మొదటి బహుమతి గురునాథంకు చెందిన ఎద్దులు కొత్తకోట గ్రామము కర్నూల్ జిల్లా అంద్రప్రదేశ్ రాష్ట్రము.మోదటి బహుమతి దాతలు రామన్ గౌడు(రూ 25016),అశ్వ మారెప్ప(రూ 15016),రెండవ బహుమతి దుబ్బన్న కు చెందిన ఎద్దులకు రూ 35016 కొత్తపల్లి గ్రామము కర్నూల్ జిల్లా అంద్రప్రదేశ్ రాష్ట్రము( బహుమతి దాతలు మౌర్య హాస్పిటల్ కర్నూల్ 25016,సన్ లైఫ్ పాలిక్లినిక్ అయిజ 10016),మూడవ బహుమతి మునేంద్ర కు చెందిన ఎద్దులకు పంచలిగాలడ కంచికామాక్షమ్మ కొల్లాపూర్ కు రూ 30016.(బహుమతి దాతలు డాక్టర్ రజని రామ్ కుమార్(శ్రీనివాస నర్సింగ్ హోమ్ 15016),డాక్టర్ రవి కుమార్(భువనేశ్వరి నర్సింగ్ హోమ్ 15016),నాల్గవ బహుమతి గోవర్ధన్ రెడ్డి కి చెందిన ఎద్దులు బిల్లలాపురం గ్రామము నంద్యాల జిల్లా అంద్రప్రదేశ్ రాష్ట్రము రూ15016.(బహుమతి దాతలు రవి సామిల్ డటింబర్ డిపో) ఐదవ బహుమతి రఫీ కి చెందిన ఎద్దులు నుతనపల్లె డసునీల్ రెడ్డి రాయచూర్ జిల్లా కర్ణటక రాష్ట్రము రూ 10016.బహుమతి దాతలు డాక్టర్ పుష్పలత (పుష్ప నర్సింగ్ హోమ్),ఇట్టి బహుమతులను దేవస్థానం కమీటి అద్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమీటి సభ్యులు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధి హామి పనులు పరిశీలించిన మాజీ జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు

ఆత్మకూర్(ఎం) ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలో గాంధీ విగ్రహం నుండి సాగుబావి మైసమ్మ దేవాలయం రోడ్ వెంట ఉపాధి హామి పథకం ద్వారా చెట్లకు రక్షణ పనులను మాజీ జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు పరిశీలించారు పనులు చేస్తున్న మహిళా సంఘం సభ్యులను కూలీలను అభినందించారు వారికి వారం వారం పేమెంట్ ఇవ్వాలని కోరారు ఆ చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు చుట్టుపక్కల రైతులపై ఉంటుందని తెలిపారు. ఇటీవల రైతులు ప్రజలు చెట్లను నరికిన వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రతీ రైతు వారి కమతాలలో కనీసం ఇరవై శాతం భూమిలో చెట్లు నాటే లా చట్టం తేవాలని ప్రభుత్వం నకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ వెల్మనేటి సత్తయ్య, చెరుకు శివరాములు బత్తిని స్వామి ముత్తయ్య మాదశోభ లక్ష్మీ లోడి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.